# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,107 | పేజీలు -12 | శుక్రవారం - 13 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


# ఫేజ్1 బీలో ఉస్మాన్‌సాగర్ గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి

## నిర్వాసితులకు టీడీఆర్ రూపంలో పరిహారం

- మూసీలో ముందడుగు.. నిర్వాసితులకు పరిహారం
- తొలిదశలో 21 కి.మీ. మేర సుందరీకరణ పనులు
- ఫేజ్1 ఏలో హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్




హైదరాబాద్: మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లూ మూసీ అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారిన భూ సమీకరణకు మార్గం సుగమమైంది. నది సుందరీకరణకు రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియను ప్రారంభించింది. హైదరాబాద్ జిల్లాలోని గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో సుమారు 55 ఎకరాల భూములను సేకరించనుంది. ఈమేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. భూ నిర్వాసితులకు భూ బదలాయింపు హక్కు (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్‌టీడీఆర్) రూపంలో పరిహారం మిగతా.. 2లో



### ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

- అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి లోకేశ్
- కేంద్ర ప్రభుత్వ 'సాస్కీ' పథకం ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నాలు
- నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి
- పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ

విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

అమరావతి: రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ మిగతా.. 2లో

### ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ



- వివిధ విమానాశ్రయాల అభివృద్ధి పనులకు సంబంధించి చర్చ
- మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడి
- రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ముఖ్యమంత్రి

### పవన్ కల్యాణ్‌ను కలిసిన నందమూరి బాలకృష్ణ, నాగబాబు!



- ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో పవన్ కల్యాణ్‌తో మర్యాదపూర్వక భేటీ
- పవన్ కల్యాణ్‌తో మొదట బాలకృష్ణ, ఆ తర్వాత నాగబాబు సమావేశం
- గిద్దలూరు నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వినతిపత్రం అందజేత

# హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం

## ఒక కప్పు టీ కంటే ఎక్కువ తీసుకున్నట్టు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం

- పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసనమండలిలో వాడీవేడి చర్చ
- విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూములిచ్చామన్న మంత్రి లోకేశ్
- విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని వైసీపీకి హితవు
- పారిశ్రామికవేత్తల నుంచి కప్ టీ, కేక్ తప్ప ఏమీ తీసుకోలేదని వెల్లడి



అమరావతి: "నాపై విమర్శలు చేయాలనుకుంటే ఒక్క విషయంలో చేయవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్‌ను కలిసినప్పుడు ఆయన బాంబే హౌస్‌లో ఒక కప్పు టీ ఇచ్చారు. దావోస్‌లో నా పుట్టినరోజున కాగ్నిజెంట్ వారు ఒక కేక్ ఇచ్చారు. అంతకుమించి మేం లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక కప్పు టీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకున్నట్లు నిరూపిస్తే ఏ చర్యకైనా సిద్ధం" అని మిగతా.. 2లో

### రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



- 'తెలంగాణకు బీఆర్ఎసే శ్రీరామరక్ష'
- తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయి, అన్నీ గమనిస్తున్నారు
- శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉంది
- 'ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు

వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు

హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు అన్నీ అర్థమవుతున్నాయని, అన్నీ గమనిస్తున్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మిగతా.. 2లో

### బంగ్లాదేశ్ ఎన్నికలు... ఢాకాలో ఓటు హక్కును వినియోగించుకున్న ముహమ్మద్ యూనస్



- మొత్తం 299 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు
- షేక్ హసీనా పార్టీ లేకుండా తొలిసారి జరుగుతున్న ఎలెక్షన్

### చంద్రుడిపై గల్లంతైన నాటి స్పేస్ క్రాఫ్ట్ మిస్టరీని తేల్చేసిన కృత్రిమ మేధ!

1966 లో చంద్రుడిపై దిగిన సోవియట్ యూనియన్ స్పేస్ క్రాఫ్ట్ 'లూనా 9'



ల్యాండైన మూడు రోజుల తర్వాత 'మిస్సింగ్'

దశాబ్దాలుగా ఆ చోటును గుర్తించేందుకు శాస్త్రవేత్తల ప్రయత్నం

# మండలిలో మాటల యుద్ధం..

## బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, మిగతా.. 2లో

# అదే ఊపుతో ముందుకెళ్లాలి

## పురపోరులో సత్తా చాటుతాం



- మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తామని వెల్లడి
- రాష్ట్ర రాజకీయాలపై నేతల చర్చ

న్యూఢిల్లీ: రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సత్తా చాటుతుందని, మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. దీంతో ఇదే ఊపుతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ముందుకెళ్లాలని ఖర్గే చెప్పారు. రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సీఎం వెంట ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్ ఉన్నారు. మిగతా.. 2లో

# నిన్న 'అథెంటికేషన్', ఈ రోజు 'ప్రివిలేజ్'...

- మీడియాపై రాహుల్ గాంధీ అసహనం
- మీడియా ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ
- ప్రివిలేజ్ మోషన్ గురించి ప్రశ్నించడంతో అసహనానికి గురి
- 'ప్రివిలేజ్' అన్నది ఈరోజు మీ కోడ్ వర్డా అంటూ ఘాటు వ్యాఖ్య
- నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, వృత్తి గౌరవాన్ని కాపాడాలని మీడియాకు సూచన
- ప్రభుత్వంపై చేసిన విమర్శల నేపథ్యంలో రాహుల్‌పై చర్యలకు బీజేపీ యోచన



హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ మీడియా ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అధికార పక్షం ప్రివిలేజ్ మోషన్ (సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం) ప్రవేశపెట్టే మిగతా.. 2లో

### హసీనా శకం ముగిశాక బంగ్లాదేశ్‌లో తొలిసారి నేడు ఎన్నికలు

ప్రధాన పోటీ బీఎన్‌పీ, జమాతే ఇస్లామీ కూటముల మధ్య



- భారత్‌తో క్షీణించిన సంబంధాల నేపథ్యంలో జరుగుతున్న పోలింగ్
- 299 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్, భారీ భద్రత ఏర్పాటు
- ప్రధాని రేసులో ముందున్న బీఎన్‌పీ నేత తారిఖ్ రెహమాన్

## పవన్ కల్యాణ్‌ను కలిసిన నందమూరి బాలకృష్ణ, నాగబాబు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు వేర్వేరుగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి ఛాంబర్‌లో బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ప్రస్తుత పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించినట్లుగా సమాచారం. ఆ తర్వాత నాగబాబు కూడా సోదరుడిని కలిశారు. అంతకుముందు, శాసనసభలో మంత్రి లోకేశ్, నందమూరి బాలకృష్ణ పక్కపక్కనే కూర్చుని మాట్లాడుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. బాలకృష్ణ ఏదో చెబుతుండగా లోకేశ్ ఆసక్తిగా వింటున్నట్లు కనిపించింది. ఇదిలా ఉండగా, గిద్దలూరు నియోజకవర్గం సమస్యలపై పవన్ కల్యాణ్‌కు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.

## చంద్రుడిపై గల్లంతైన నాటి స్పేస్ క్రాఫ్ట్ మిస్టరీని తేల్చేసిన కృత్రిమ మేధ!

ఢిల్లీ: చంద్రుడిపై విజయవంతంగా దిగిన తొలి మానవరహిత స్పేస్ క్రాఫ్ట్ 'లూనా 9' ఆచూకీని ఎట్టకేలకు గుర్తించామని అంతరిక్ష పరిశోధకులు తాజాగా వెల్లడించారు. 1966 ఫిబ్రవరి 3న అప్పటి సోవియట్ యూనియన్ ఈ స్పేస్ క్రాఫ్ట్ ను అంతరిక్షంలోకి పంపించింది. చంద్రుడిపై విజయవంతంగా దిగిన ఈ వ్యోమనౌక.. చంద్రుడి ఉపరితలానికి సంబంధించి కీలకమైన వివరాలను పంపించింది. అయితే, ఇది కేవలం మూడు రోజుల పాటే పనిచేసింది. ఆ తర్వాత ఆచూకీ లేకుండా పోయింది. ఈ స్పేస్ క్రాఫ్ట్ 'ఓసియానస్ ప్రొసెల్లారమ్' రీజియన్ లో ల్యాండైందని శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, వ్యోమనౌక దిగిన కచ్చితమైన లొకేషన్ ను గుర్తించేందుకు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. 1966 నుంచి ఈ విషయంపై శాస్త్రవేత్తలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఈ చిక్కుముడిని విప్పేసిందని యూకే, జపాన్ పరిశోధకులు తెలిపారు. నాసా తీసిన చిత్రాలను పరిశీలించి.. లూనా 9 చంద్రుడిపై దిగి గల్లంతైన చోటును ఏఐ గుర్తించిందని వివరించారు. ఓసియానస్ ప్రొసెల్లారమ్ రీజియన్ లో లూనా 9 దిగినట్లు భావిస్తున్న కొన్ని లొకేషన్లను ఎంపిక చేసిందని, ఈ ఫలితాలపై మరిన్ని పరిశోధనలు జరిపి కచ్చితమైన లొకేషన్ ను గుర్తిస్తామని ధీమా వ్యక్తం చేశారు. భారత్ కు చెందిన చంద్రయాన్ 2 ఆర్బిటర్ ద్వారా ఈ లొకేషన్లను పరీక్షించి చూస్తామని వివరించారు.

## బంగ్లాదేశ్ ఎన్నికలు... ఢాకాలో ఓటు హక్కును వినియోగించుకున్న ముహమ్మద్ యూనస్

బంగ్లాదేశ్ : ఏడాదికి పైగా తీవ్ర రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ లో ఈరోజు సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఏడాదిన్నర క్రితం షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశం రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. అప్పటి నుంచి ఆ దేశ పాలనను మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. మహమ్మద్ యూనస్ ఢాకాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల తర్వాత బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1,981 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సుమారు 12.7 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షెక్ హసీనా పార్టీ అవామీ లీగ్ ను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో, ఆ పార్టీ లేకుండానే తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, జమాతే ఇస్లామీ కూటమి మధ్య ఉంది. షేక్ హసీనా ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత ఆ దేశంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు పలువురు హిందువులను దారుణంగా హత్య చేశారు. ఈ ఎన్నికల్లో జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే హిందువులపై దాడులు మరింత పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## హసీనా శకం ముగిశాక బంగ్లాదేశ్‌లో తొలిసారి నేడు ఎన్నికలు

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్‌లో 13వ పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రారంభమైంది. గత 15 ఏళ్ళుగా అధికారంలో ఉన్న షేక్ హసీనా ప్రభుత్వం 2024లో భారీ విద్యార్థి ఉద్యమంతో కూలిపోయిన తర్వాత జరుగుతున్న తొలి జాతీయ ఎన్నికలు ఇవి. ప్రస్తుతం నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం ఈ ఎన్నికలను నిర్వహిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాలు బంగ్లాదేశ్ భవిష్యత్తుతో పాటు భారత్‌కు కూడా అత్యంత కీలకంగా మారాయి. ఈ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటముల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. 17 ఏళ్ల ప్రవాసం తర్వాత తిరిగి దేశానికి వచ్చిన తారిఖ్ రెహమాన్ బీఎన్‌పీకి నాయకత్వం వహిస్తూ ప్రధాని పదవికి ప్రధాన పోటీదారుగా ఉన్నారు. ఉగ్రవాద నిరోధక చట్టం కింద షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించడంతో ఆ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. హసీనా ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. హసీనా ప్రభుత్వ పతనం తర్వాత బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. 2024 నాటి ఆందోళనల్లో నిరసనకారుల మృతికి సంబంధించిన కేసులో హసీనాకు మరణశిక్ష విధించినా, ఆమెను తమకు అప్పగించేందుకు భారత్ నిరాకరించడం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. మరోవైపు, యూనస్ మధ్యంతర ప్రభుత్వం చైనా, పాకిస్థాన్‌లతో సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఈ ఎన్నికలను భారత్ నిశితంగా గమనిస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:30 గంటలకు పోలింగ్ మొదలైంది. మొత్తం 300 స్థానాలకు గాను, ఒక అభ్యర్థి మరణంతో 299 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు 12.7 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల భద్రత కోసం సుమారు 9 లక్షల మంది సిబ్బందిని మోహరించారు. ఈ ఎన్నికలతో పాటే 'జులై చార్టర్'గా పిలిచే రాజకీయ సంస్కరణలపై ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరుగుతోంది. సాయంత్రం 4:30 గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభించి, శుక్రవారం నాటికి ఫలితాలు ప్రకటించే అవకాశం ఉంది.

## అదే ఊపుతో ముందుకెళ్లాలి

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, మున్సిపల్ ఎన్నికలు, విజయావకాశాలపై సుమారు 30 నిమిషాల పాటు నేతలు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ వంటి అంశాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయని, మున్సిపల్ ఎన్నికల్లో ఈ అంశాలు పార్టీకి కలిసివస్తాయని రేవంత్ వివరించారు. 70 శాతానికిపైగా స్థానాల్లో విజయం సాధిస్తామని, మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటామని చెప్పారు. గెలిచిన మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ల పదవుల్లో బీసీ సామాజిక వర్గం, మహిళలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై కూడా ఖర్గే, రేవంత్ చర్చించినట్లు సమాచారం. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం చెప్పినట్లు సమాచారం. ఈ సందర్భంగా కొద్దిసేపు ఖర్గే, రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయినట్లు తెలిసింది.

### బీఆర్ఎస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండండి

ఇటీవల రాజకీయ, పాలనా పరమైన అంశాలు బయటకు రావడంపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. పార్టీ యంత్రాంగం, ప్రభుత్వం మధ్య సమన్వయం దెబ్బతినకుండా చూసుకోవాలని, నేతల మధ్య విభేదాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని రేవంత్‌కు ఖర్గే హితబోధ చేసినట్లు సమాచారం. అదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. ఒకవైపు బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూనే, మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ ఖర్గే దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి: కవిత

హైదరాబాద్: కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్ ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

## హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వైసీపీకి సవాల్ విసిరారు. పరిశ్రమలకు భూముల కేటాయింపుల్లో ఎలాంటి అవినీతికి తావులేదని, తమ ప్రభుత్వ ఏకైక లక్ష్యం యువతకు ఉద్యోగాలు కల్పించడమేనని ఆయన స్పష్టం చేశారు. శాసనమండలిలో వైసీపీ సభ్యుల ఆరోపణలకు ఆయన ఈ విధంగా ధీటుగా బదులిచ్చారు.

మండలిలో భూ కేటాయింపులపై వాడీవేడి చర్చ

శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలకు 99 పైసలకే భూముల కేటాయింపు అంశంపై వాడీవేడి చర్చ జరిగింది. గత 20 నెలల్లో ప్రభుత్వం కేటాయించిన భూములు, కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంవోయూలు), వాటి ధరల వివరాలపై వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు ప్రశ్నలు లేవనెత్తారు. విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.

ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నదే వైసీపీ లక్ష్యం

వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం

విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994-2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

ఆరోపణలు నిరూపించలేక వైసీపీ వాకౌట్

చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో వైసీపీ సభ్యులు, బొత్స సత్యనారాయణ నేతృత్వంలో నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు.

విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం

విపక్ష సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. 2029 నాటికి ఒక్క విశాఖలోనే ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒక ఐటీ ఉద్యోగం ద్వారా పరోక్షంగా మరో ఐదారుగురికి ఉపాధి లభిస్తుందని, దీనివల్ల విశాఖ ఆర్థిక వ్యవస్థకు ఏటా 10 బిలియన్ డాలర్ల మేర మేలు జరుగుతుందని వివరించారు. ప్రభుత్వానికి రెండు రూపాయల ఆదాయం తగ్గినా పర్వాలేదు కానీ, యువతకు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

ప్రతిపక్ష ఆరోపణలు సత్యదూరం

వైసీపీ సభ్యులు సత్యదూరమైన మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేక పారిపోవడం వారికి అలవాటేనని లోకేశ్ ఎద్దేవా చేశారు. భూముల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, కేబినెట్ ఆమోదం తర్వాతే కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ విధానంలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తామని, ప్రతి పరిశ్రమ గ్రౌండింగ్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## ఫేజ్1 బీలో ఉస్మాన్‌సాగర్ గాంధీ సరోవర్ వరకు అభివృద్ధి

మొదటి పేజి తరువాయి

అందించాలని నిర్ణయించారు. సుందరీకరణలో సీఎం రేవంత్ లక్ష్యానికి అనుగుణంగా.. బాపూఘాట్ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి దశలో జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ల నుంచి బాపూఘాట్ వరకు అభివృద్ధి చేయనున్నారు. ఫేజ్1ఏలో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కి.మీ, ఫేజ్1బీలో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల పరిధిలో భూసేకరణ చేపట్టి.. నదికి రెండు వైపులా మొత్తం 21 కి.మీ. మేర అభివృద్ధి చేయనున్నారు. పరీవాహక ప్రాంతంలో సరైన రెవెన్యూ పత్రాలు, పట్టా భూములున్న వారికి టీడీఆర్ సర్టిఫికెట్లను అందజేయనున్నారు. ఘన, జల వ్యర్థాలతో నిండిపోయిన నదిని మొదట శుభ్రం చేస్తారు. 2 మీటర్ల లోతు వ్యర్థాలు, పూడిక తీస్తారు. ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మిస్తారు. చుట్టూ మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను మళ్లించి.. 24/7 నదిలో పారేలా సుందరీకరిస్తారు. నడక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లు, భూగర్భ జలాల రీచార్జ్ కోసం పార్క్‌లు, వర్షపు తోటలు, గ్రీన్‌రూఫ్‌లు, బ్యాటరీ వాహనాలు, ఎలక్ట్రిక్ రిక్షాలు వంటివి ఉంటాయి. నైట్ ఎకానమీలో భాగంగా అమ్యూజ్‌మెంట్‌పార్క్, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్స్ వాటర్ స్పోర్ట్స్, వీధి వర్తకుల వ్యాపార సముదాయాలు, వంతెనలు, వినోద కేంద్రాలు, రెస్టారెంట్లు, క్రీడా సౌకర్యాలు, వాణిజ్య, రిటైల్ స్థలాలను అభివృద్ధి చేస్తారు.

## ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

అమరావతి: రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) క్యాంపస్‌లలో పూర్తిస్థాయి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. శాసనసభలో దీనిపై మాట్లాడిన ఆయన, ఈ క్యాంపస్‌ల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నిధుల కోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రితో చర్చలు జరిపామని లోకేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'సాస్కీ' పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్‌లు) సిద్ధం చేస్తున్నామని, తద్వారా కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న నాలుగు క్యాంపస్‌లకు అవసరమైన నిధుల వివరాలను మంత్రి సభకు తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌లో పనులు పూర్తి చేయడానికి రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో నిర్మాణాలకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. అదేవిధంగా, ఒంగోలు క్యాంపస్‌కు రెండు దశల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పనులు పూర్తి చేయడానికి రూ.300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం శాశ్వత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో తాత్కాలిక అకాడమీల కోసం వేర్వేరు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే విద్యార్థులు అక్కడే తమ కోర్సును పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని లోకేశ్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి, శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో, పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసే అవకాశంపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, తగిన పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ

హైదరాబాద్: దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. ఈరోజు ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల అభివద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ క్రమంలో తదుపరి పనులు చేపట్టాలని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పాల్వంచలో స్థలం గుర్తించామని తెలిపారు. ఓఎల్ఎస్ సర్వే, ఫీజబిలిటీ స్టడీ నిర్వహించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి, అదనంగా 249.82 ఎకరాలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కూడా కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి నిన్న రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితరులతో భేటీ అయ్యారు.

## మండలిలో మాటల యుద్ధం..

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు. ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.

## నిన్న 'అథెంటికేషన్', ఈ రోజు 'ప్రివిలేజ్'...

మొదటి పేజి తరువాయి

(సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం) ప్రవేశపెట్టే అవకాశం ఉందన్న వార్తలపై ప్రశ్నించడంతో ఆయన అసహనానికి గురయ్యారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలంటూ జర్నలిస్టులకు హితవు పలికారు. పార్లమెంట్ ప్రాంగణం వెలుపల తన కారు వద్దకు వస్తున్న రాహుల్‌ను మీడియా ప్రతినిధులు చుట్టుముట్టారు. ప్రివిలేజ్ మోషన్ గురించి స్పందన కోరగా, ఆయన ఒక్కసారిగా ఆగ్రహంతో స్పందించారు. "ప్రివిలేజ్ అనేది ఈరోజు మీ కోడ్ వర్డా? ఈ పదాన్ని మీకు ఈరోజే ఇచ్చారా? నిన్న 'అథెంటికేషన్' అన్నారు, 'ప్రివిలేజ్' అంటున్నారు. మీరేమీ పూర్తిగా బీజేపీ ఉద్యోగులు కాదు కదా. కాస్త నిష్పక్షపాతంగా పనిచేయడానికి ప్రయత్నించాలి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. "మీడియాగా మీకు ఒక బాధ్యత ఉంది, వృత్తి గౌరవాన్ని కాపాడాలి" అని ఆయన సూచించారు. లోక్‌సభలో మోదీ ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. భారతమాతను, దేశ ప్రయోజనాలను విదేశీ శక్తులకు తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలు పార్లమెంటరీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆధారం లేని ఆరోపణలతో సభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ ఆయనపై ప్రివిలేజ్ మోషన్ తెస్తామని బీజేపీ ఎంపీలు హెచ్చరించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ రాహుల్‌కు అండగా నిలిచింది. ఇండో-యూఎస్ వాణిజ్య ఒప్పందంలో ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించే హక్కు ప్రతిపక్ష నేతకు ఉందని స్పష్టం చేసింది. కాగా, రాహుల్‌పై ప్రివిలేజ్ మోషన్ విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, దీనికి బదులుగా ఆయనపై సబ్‌స్టాంటివ్ మోషన్ (వ్యక్తిగత ప్రాతిపదికన ఇచ్చే నోటీసు) ప్రవేశపెట్టే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచార

## విద్యాసంస్థల్లో వసతులకు ప్రతిపాదనలు.. త్వరలో పనులు పూర్తి: మంత్రి లోకేశ్

అమరావతి: రాష్ట్రంలోని పలు విద్యాసంస్థల్లో వసతుల కోసం ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపామని.. త్వరలోనే పనులు పూర్తిచేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిచ్చారు. పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పలు కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అక్కడి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. దీనికి మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ పుట్టపర్తిలో ట్రిపుల్ ఐటీ ప్రతిపాదన లేదని.. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. తిరుపతిలో భక్తుల రాక పెరిగినందున తాగునీరు మరింత అవసరమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. గాలేరు నగరి, హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా నీరు అందించే విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. దీనికి మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లు నీటిసరఫరాను పెంచుతామని చెప్పారు. బొబ్బిలి నియోజకవర్గంలో లోచర్ల శివదావలస ఎత్తిపోతల పథకంపై ఎమ్మెల్యే బేబినాయన ప్రశ్నించగా.. వైకాపా హయాంలో టెండర్లు రద్దు చేసి పనులు నిలిపివేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగుల బదిలీపై పోలవరం ఎమ్మెల్యే బాలరాజు ప్రశ్నించారు. దీనికి మంత్రి సంధ్యారాణి సమాధానం చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో కోర్టు కేసుల పరిష్కారానికి చొరవ తీసుకోనందువల్ల సమస్యలు వచ్చాయన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసు నమోదు

సంగారెడ్డి: ఎన్నికల సంఘం ఆదేశాలతో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిపై కేసు నమోదైంది. సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగ్గారెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించారని నిన్న(బుధవారం) రాత్రి 9గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం అధికారి వినయ్ కుమార్. జగ్గారెడ్డిపై బీఎన్ఎస్ 223,351,352,132,329,191(2) సెక్షన్లతో పాటు 215(1)(బి) ఫైర్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏ1గా జగ్గారెడ్డి, ఏ2గా అడ్డు అలియాస్ హమీద్‌లను చేర్చారు. దీనిపై సీఐ శివకుమార్ వివరణ ఇచ్చారు. అడ్డు అలియాస్ హమీద్ అనే వ్యక్తి పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ తీసుకుని తరచుగా వస్తుండటంతో రావొద్దని చెప్పామని సీఐ శివకుమార్ స్పష్టం చేశారు. అయినా మాట వినకుండా ఎన్నికల సిబ్బందిని బెదిరించి ప్రశాంత వాతావరణానికి ఇబ్బంది కలిగించారని, గేటు వద్ద కూడా పోలీసులు, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడన్నారు. విధి నిర్వహణలో ఉన్న సీఐ శివకుమార్ అతన్ని వారించడంతో తాను జగ్గారెడ్డి మనిషినని చెప్పాడని, తననే ఆపుతావా.. ఎన్నికలు ఎలా జరుగుతాయో చూస్తానని బెదిరించాడన్నారు. విషయం జగ్గారెడ్డికి తెలియడంతో ఆయన తన అనుచరులతో ఇంద్రానగర్ పోలింగ్ కేంద్రానికి వచ్చారని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అక్కడ విషయాన్ని పెద్దది చేశారన్నారు. అంతటితో ఆగకుండా తనపై దాడి చేసేందుకు యత్నించారని సీఐ శివకుమార్ తెలిపారు.

ఇంకా జగ్గారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదు

జగ్గారెడ్డిని పోలీసులు ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ ప్రశ్నించారు. నిన్న జగ్గారెడ్డితో ఉన్నది గోల్కొండ రౌడీ షీటర్లేనని, కౌంటింగ్ సందర్భంగా తమపై దాడులు జరిగే ప్రమాదముందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు రక్షణ కల్పించలని డీజీపీని కోరామన్నారు.

## రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు. శేరిలింగపల్లి నియోజకవర్గం నుంచి విజయ్‌కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడాన్ని కేటీఆర్ స్వాగతించారు. దీనిలో భాగంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీ మారినా, కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్‌లోనే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే లేనప్పటికీ హైదరాబాద్ మొత్తంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే బిఆర్ఎస్ బలంగా ఉందన్నారు కేటీఆర్. 'ఈ రాష్ట్రానికి కాంగ్రెస్, బిజెపి చేసింది ఏం లేదు. వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి అని పెద్దలు చెప్తారు. అందుకే ఈ రాష్ట్రానికి శ్రీ రామ రక్ష బిఆర్ఎస్ మాత్రమే. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఒకే ఒక విషయం చెప్పాను. ఓటు ఎవరికి వెయ్యాలి, ఎందుకు వెయ్యాలో ఆలోచన చెయ్యండని. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో ఎగిరేది మాత్రం గులాబీ జెండానే. గ్రేటర్ హైదరాబాద్ లో కొందరు నాయకులు పార్టీ మారిన, కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్ లోనే ఉన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ లేదు. కేసీఆర్ హయాంలో శాంతి భద్రతలు అద్భుతంగా ఉండేవి' అని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన బండ్ల గణేశ్

అమరావతి: సినీ నిర్మాత బండ్ల గణేశ్ గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తాను మొక్కుకున్న మొక్కును ఇటీవల తిరుమలకు పాదయాత్రగా వెళ్లి చెల్లించుకున్న నేపథ్యంలో, ఈ భేటీ జరిగింది. అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును కలిసిన బండ్ల గణేశ్, ఆయనకు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2023లో చంద్రబాబును అక్రమ కేసుల్లో అరెస్టు చేసి జైలుకు పంపినప్పుడు బండ్ల గణేశ్ ఒక సంకల్పం తీసుకున్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదలై, తిరిగి ముఖ్యమంత్రి అయితే తిరుమలకు నడిచి వస్తానని మొక్కుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించి, చంద్రబాబు నాలుగోసారి సీఎం కావడంతో తన మొక్కు తీర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో 'సంకల్ప యాత్ర' పేరుతో జనవరి 19న షాద్‌నగర్‌లోని తన ఇంటి నుంచి పాదయాత్ర ప్రారంభించారు. మొత్తం 23 రోజుల పాటు 535 కిలోమీటర్లు నడిచి, ఫిబ్రవరి 10న తిరుమల చేరుకున్నారు. రెండు రోజుల క్రితం శ్రీవారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నేడు సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా బండ్ల గణేశ్ ను ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు. పాదయాత్ర సాగిన తీరును, దారిపొడవునా పార్టీ కార్యకర్తలు తనకు అండగా నిలిచి ప్రోత్సహించారని బండ్ల గణేశ్ ముఖ్యమంత్రికి వివరించారు.

# విశాఖపట్నంలో ఎంఎస్ఎంఈ వృద్ధికి మద్దతుగా రోడ్లపైకి దిగిన సారథి ఫైనాన్స్




విశాఖపట్నం, ఫిబ్రవరి 11 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఎంఎస్ఎంఈలపై దృష్టి సారించిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ( ఎన్ బి ఎఫ్ సి) అయిన సారథి ఫైనాన్స్, బ్రాండ్ గుర్తింపును బలోపేతం చేయడం, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, స్థానిక వ్యాపార సముదాయాలతో అనుసంధానాన్ని మరింత లోతుగా చేయడం లక్ష్యంగా విశాఖపట్నంలో బైక్ ర్యాలీ నిర్వహించింది.ఈ ర్యాలీలో సీనియర్ నాయకత్వం మరియు శాఖ ప్రతినిధులు సహా దాదాపు 30 మంది బృంద సభ్యులు పాల్గొన్నారు. క్రెడిట్, లీగల్, టెక్నికల్ మరియు బిజినెస్ విభాగాల మధ్య బలమైన అంతర్-విభాగ సహకారం ప్రతిఫలించింది.విశాఖపట్నం మరియు విస్తృత ఆంధ్రప్రదేశ్ ప్రాంతం వేగంగా ఎదుగుతున్న ఎంఎస్ఎంఈ కేంద్రాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. మెరుగైన మౌలిక సదుపాయాలు, విస్తరిస్తున్న వాణిజ్య నెట్‌వర్క్‌లు మరియు పెరుగుతున్న పారిశ్రామిక ఉత్సాహం ఈ వృద్ధికి తోడ్పడుతున్నాయి. తయారీ, ఆహార ప్రాసెసింగ్, వస్త్రాలు, లాజిస్టిక్స్ మరియు సేవల రంగాలలో లక్షల సంఖ్యలో నమోదైన సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు రాష్ట్ర ఉపాధి మరియు పారిశ్రామిక ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. జాతీయ స్థాయిలో భారత ఎంఎస్ఎంఈ రంగం దేశ స్థూల దేశీయోత్పత్తిలో సుమారు 30 శాతం మరియు మొత్తం ఎగుమతుల్లో దాదాపు సగం వాటాను అందిస్తూ, ఆంధ్రప్రదేశ్ వంటి వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల ప్రాముఖ్యతను సూచిస్తోంది.ఎంఎస్ఎంఈలు ప్రాంతీయ ఆర్థిక వేగాన్ని ముందుకు నడిపిస్తుండగా, ఆర్థిక సంస్థలు స్థానిక సముదాయాలతో మరింత సమీప అనుసంధానం మరియు బలమైన భౌతిక ఉనికిపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయి.బైక్ ర్యాలీ బృంద నిర్మాణాన్ని మార్కెట్ అనుసంధానంతో కలిపిన స్పష్టమైన అవుట్‌రీచ్ కార్యక్రమంగా నిలిచింది. ఉద్యోగులను కార్యాలయ వాతావరణం వెలుపల ఒకచోట చేర్చడం ద్వారా భాగస్వామ్య లక్ష్యాన్ని బలపరచడం, విభాగాల మధ్య సహకారాన్ని మెరుగుపరచడం మరియు స్థానిక భాగస్వాముల్లో సారథి ఫైనాన్స్‌పై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన సారథి ఫైనాన్స్ చీఫ్ క్రెడిట్ ఆఫీసర్ రోనక్ జైన్ మాట్లాడుతూ, “స్థానిక వ్యాపార సముదాయాలతో బలమైన సంబంధాలు సార్థక ఆర్థిక సమావేశానికి అత్యవసరం. ఇటువంటి కార్యక్రమాలు మా బృందాలను మేము సేవలందిస్తున్న మార్కెట్లకు మరింత చేరువగా ఉంచడమే కాకుండా అంతర్గత సహకారం మరియు ఉత్సాహాన్ని బలోపేతం చేస్తాయి. ఆంధ్రప్రదేశ్ ఒక ముఖ్యమైన ఎంఎస్ఎంఈ వృద్ధి కేంద్రంగా ఎదుగుతోంది. బాధ్యతాయుతమైన మరియు సులభంగా అందుబాటులో ఉండే ఆర్థిక పరిష్కారాలతో ఇక్కడి వ్యాపారవేత్తలకు మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము,” అని తెలిపారు.ఉద్యోగుల భాగస్వామ్యాన్ని సముదాయ అవుట్‌రీచ్‌తో కలిపే కార్యక్రమాల ద్వారా సారథి ఫైనాన్స్ కీలక ఎంఎస్ఎంఈ మార్కెట్లలో తన అనుసంధానాన్ని విస్తరించుకుంటూ, సహకారం, కనిపించే ఉనికి మరియు లక్ష్యోద్దేశ్య వృద్ధి సంస్కృతిని మరింత బలోపేతం చేస్తోంది.

# బ్యాలెట్ బాక్స్ లను తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ సెంటర్ కు తరలింపు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన 2వ సాధారణ ఎన్నికల సందర్భంలో, పోలింగ్ ముగిసిన అనంతరం బుధవారం అర్ధరాత్రి మొత్తం 199 పోలింగ్ కేంద్రాల (పీఎస్ నెం. 1 నుండి 199 వరకు) బ్యాలెట్ బాక్సులు



, పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌ను డీఆర్‌సీ సెంటర్‌లోని తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ సెంటర్ (తెలంగాణ స్టేట్ వేర్‌హౌస్ గోదాములు, అర్జాలబావి) లోని ప్రధాన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్టు జిల్లా అదనపు ఎన్నికల అధికారి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్ర వెల్లడించారు.ఈ బ్యాలెట్ బాక్సులు పోటీ అభ్యర్థుల సమక్షంలో పోలీసు భద్రత మధ్య సీల్డ్ చేసిన డీజీటీ వాహనంలో భద్రంగా తరలించబడినవి. సంబంధిత అన్ని పత్రాలు సక్రమంగా సీలింగ్ చేయబడినవి. లాగ్ బుక్‌లో పోటీ అభ్యర్థుల సంతకాలు తీసుకోబడినవి.

# కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, పార్టీ నేతలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్ ).మిర్యాలగూడలో కాంగ్రెస్ గుండాల దాడిలో గాయపడిన బీఆరెస్ కార్యకర్తలు జమీల్, మస్తాన్ లను నల్లగొండ లోని ఐకాన్ హాస్పిటల్ లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, పార్టీ నేతలు, సిపిఎం నాయకులు పరామర్శించారు. బుధవారం రాత్రి ఐకన్ హాస్పిటల్ కు చేరుకున్న నేతలు వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, నేతలు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఫ్రస్టేషన్ పెరిగిపోతుందన్నారు. ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తుందన్నారు. మిర్యాలగూడ లో కాంగ్రెస్ తప్పిదాలను కప్పి పుచ్చు కునేందుకు భౌతిక దాడులకు పాల్పడ్డారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట ఇలా చాలా చోట్ల దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని అన్నారు. కాంగ్రెస్ దాడులను బిఆరెఎస్ కార్యకర్తలు ప్రతిఘటించే ప్రయత్నం చేసారు.ఎన్నికల్లో పోలీస్ లు కాంగ్రెస్ కార్యకర్తలుగా మారారని, జిల్లా పోలీస్ అధికారులు నిస్సహ్యాలుగా మారారని ఆరోపించారు. ఎన్నికల సంఘం కూడా తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ బ్రాంచ్ గా మారిందన్నారు. ఇతర పార్టీల పిర్యాదులపై స్పందించడం లేదని విమర్శించారు. ప్రతీ చోట కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బూత్ లు ఆక్రమించే ప్రయత్నం చేస్తే ఎన్నికల అధికారులు కనీసం పట్టింపు లేదన్నారు. డబ్బు, అధికారం విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ గెలవాలని కుట్రలు చేసారన్నారు. మిర్యాలగూడలో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలు కాబట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తూన్నారన్నారు. కాంగ్రెస్ పతనం మొదలైంది అనే దానికి భౌతిక దాడులే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, జూలకంటి రంగారెడ్డి, కంచర్ల గోపాల్ రెడ్డి ,తిప్పన విజయసింహారెడ్డి, యువనేత నల్లమోతు సిద్ధార్థ ,సిపిఎం నేతలు తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పరామర్శించారు

# మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సుగ్గులవారి తోట,

**ఖమ్మం అన్నపూర్ణాంబ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం,నివాసం నందు కలిసి మహాశివరాత్రి మహోత్సవాలకు పాల్గొనవలసిందిగా ఆహ్వాన**



ఖమ్మం:లోకల్ గైడ్:ఫిబ్రవరి 15, 2026న జరగనున్న మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, జాగరణ, భజనలు, లింగోద్భవ కాల పూజలు మరియు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తదుపరి రోజు స్వామివారి ఊరేగింపు కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ మహోత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవస్థాన కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ అధికారి వెంకట నరసింహారావు వంశపార ధర్మకర్త శుక్ల పూర్ణచంద్రరావు ఆలయ ప్రధాన అర్చకులు బాదంపూడి పార్వతీశ శర్మ ఆలయ కమిటీ సభ్యులు భాగం అజిత తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం



మిర్యాలగూడ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్, తెలంగాణ )మిర్యాలగూడ మండలంలో పశు సంవర్ధక శాఖ, పశుగగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో మిర్యాలగూడ మండలం రుద్రవరం గ్రామం లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచ్ షేక్ బాను ప్రారంభించారు. తుంగపాడు పశు వైద్యాధికారి డా. చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్




శిభిరానికి హాజరైన పశుపోషకులకు పాడి గేదెలు ఆవులలో సంభవించే గర్భకోశ సంబంధ వ్యాధులు వాటి నివారణ చర్యలను గురించి అవగాహన కల్పించడం జరిగింది. దామరచర్ల పశువైద్యాధికారి డా. సందీప్ కుమార్ లాభదాయక పశు యాజమాన్య పద్ధతులను వివరించారు. శిభిరం లో 63 పశువులకు చూడి పరీక్షలు , వైద్య పరీక్షలు నిర్వహించి పలు రకాల వ్యాధులను గుర్తించి వైద్యం అందించి ఉచితం గా మందులు పంపిణీ చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిమట జ్యోతి నాగయ్య, మాజీ సర్పంచ్ బొడ్డు మల్లయ్య , తుంగపాడు పశువైద్యాధికారి డాక్టర్ చింతా జ్ఞానేశ్వర్ ప్రసాద్ గారు దామరచర్ల మండలం డాక్టర్ సందీప్ కుమార్ తుంగపాడు పశువైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ లు నాగేందర్, శ్రీకాంత్, సహాయకుడు నరసయ్య, సూపర్వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రలు విజేందర్, ప్రభాకర్, సందీప్, సైదులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినోత్సవాలకు ఆహ్వానం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 12. (లోకల్ గైడ్)నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వదినోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం కి ఆలయ ఈవో మోహన్ బాబు గారు, స్థానిక సర్పంచ్ నేతగాని కృష్ణ గారు, అర్చకులు మర్యాదపూర్వకంగా అందజేశారు.ఈ సందర్భంగా మహాశివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మకు కేకేసి మద్దతు




(ఖమ్మం లోకల్ గైడ్) కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాల తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించడం జరిగింది ఈ సందర్భంగా కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ... దేశంలోనే మోడీ ప్రభుత్వం కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడాన్ని కేకేసి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఈ లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కనీస వేతనాలు పొందేటువంటి హక్కు లేకుండా పోతుందని వ్యక్తి చాకిరి అమలవుతుందని వారు అన్నారు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకుఅఖిల భారత అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్‌లి గారి సలహా సూచనలతో ఈరోజు జరిగే సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమం లో కెకెసి జిల్లా ఉపాధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, జిల్లా నాయకులు విజయవర్మ, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు బి సతీష్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకట్ నాయుడు, వెంకటేశ్వర్లు, కత్తుల సంగయ్య, శ్రీను, భద్రం, పుల్లారావు, విజయ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు

# దేశ సంపదపెట్టుబడిదారులకు అప్పజెప్పేయతనం చేస్తున్న మోడి..

**సిఐటియు సంఘం జాతీయ నాయకులు జూలకంటి.**



మిర్యాలగూడ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ తెలంగాణ ) కేంద్రంలోనున్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులైన ప్రధాని ఆధాని,అంబానీలకు అప్పజెప్పలు ఉన్నట్లు సిఐటియు జాతీయ నాయకులు రంగారెడ్డి అన్నారు. గురువారం నాడు సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక రైల్వే ఎల్ఐసి బ్యాంక్, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీని మూలంగా లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ సందర్భంగా రైల్వే ఎల్ఐసి సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల ఉద్దేశించి అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12:00 పని చేసే విధానాలకు మోడీ ప్రభుత్వం చట్టాల అమలు చేస్తుందని ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని దీన్ని వెనక్కి కొట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికులను తొలగించే హక్కును కూడా యజమాన్యాలకి కట్టబెట్టారని ఇది దుర్మార్గమైన చర్యని దీన్ని వెనక్కి కొట్టాలని అధి కేవలం పోరాటాల వల్లే సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నల్ల చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారని వారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని ఇది సహించారానిది అని అన్నారు. సంపదకు మూలమైన 80% గా ఉన్న కార్మికులు రైతుల పుట్టగొట్టే వి దానాలను ఆలంపిస్తున్నారని అన్నారు. పై కార్యక్రమాలు సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి రామ్మూర్తి లక్ష్మీనారాయణ రైతు సంగం నాయకులు వెంకటేశ్వర్లు మంగారెడ్డి రైల్వే హమాలి సంఘం నాయకులు రెడ్యానాయక్ బ ధ్య నాయక్ ఎల్ఐసి నాయకులు బాలస్వామి రవీందర్లు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, జాతీయ విత్తన, విద్యుత్ సవరణ బిల్లులను రద్దు చేయాలి.

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 12 .(లోకల్ గైడ్ ).గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తూ, కార్మికులకు వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున తీవ్రంగా విమర్శించారు.కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్స్, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో కంచనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించిందని విమర్శించారు.స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాలు దాటినా కూడా కార్మికులు కనీస వేతనానికి నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కనీస వేతన చట్టాన్ని కఠినంగా అమలు చేసి, నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికుల జీవనంలో మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చి విత్తన రంగాన్ని బహుళజాతి కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. విద్యుత్ సవరణ చట్టం ద్వారా స్మార్ట్ మీటర్లు అమలు చేసి ముందస్తుగా బిల్లులు వసూలు చేయడం, ఉచిత విద్యుత్‌ను భవిష్యత్తులో నిలిపివేసే పరిస్థితులు తీసుకురావడం జరుగుతోందని విమర్శించారు. విద్యుత్ బిల్లులను పెంచి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం, బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ రంగాలను బహుళజాతి కంపెనీలకు అప్పగించడం అన్యాయమని తెలిపారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సిపిఎం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, సీఐటీయూ మండల నాయకులు ఇరిగి దున్న అనిల్, సింగపంగా లింగమ్మ, ఏనుగు వాణి, బుల్లోజు భారతమ్మ, సింగపంగా కిరణ్, గాదె యాదయ్య, సోమనబోయిన శ్రీను, యాదయ్య, నర్సిరెడ్డి, ధనంజయ, సుధాకర్, మల్లేష్, శంకర్, సమీనా, సువర్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్లు మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగియడం సంతోషం

**సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మన బోయిన కేశవులు ముదిరాజ్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 12 .(లోకల్ గైడ్)రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రశాంతంగా ముగియడంపట్ల సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ సంతోషం వ్యక్తం చేశారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఏ ఎన్నికలలో నైనా ఓటింగ్ శాతం పెంచేందుకు, ఎన్నికలలో అక్రమాల నిరోధానికి కృషిచేస్తున్నదని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలలో రాష్ట్రంలో 73.01 ఓటింగ్ శాతం నమోదైందని వివరించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ నాయకులు, సభ్యులు ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా ప్రచారం చేశారని తెలిపారు. ర్యాలీలు, సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న అన్నివర్గాల ప్రజలకు, ఎన్నికలు నిర్వహణలో పాలుపంచుకున్న అధికారులకు, సిబ్బందికి, శాంతిభద్రతలు పర్యవేక్షించిన ఎస్పీ, డీఎస్పీ లు, ఇతర పోలీసు అధికారులకు, అంగన్వాడీ సిబ్బందికి, వైద్య ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పఠాన్ చేరులో గర్జించిన కార్మిక లోకం

**-నూతన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి**

**-బిఆర్టియు ఆధ్వర్యంలో 500 ద్విచక్ర వాహనాలతో**

**-భారీ నిరసన ర్యాలీ ఎమ్మెల్యే..గూడెం మహిపాల్ రెడ్డి**




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేంద్ర ప్రభుత్వం అమలు చేయ బోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం పఠాన్ చేరులో బిఆర్టియు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి నాలకంటి యాదగిరి యాదవ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం కార్మిక లోక ఐక్యతను చాటింది. పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని ఐలా కార్యాలయం నుంచి పాషా మైలారం పారిశ్రామిక వాడ వరకు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుగాంచిన పఠాన్ చేరు నియోజకవర్గంలో నూతన కార్మిక చట్టాలు అమలైతే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులను హరించే విధంగా ఈ చట్టాలు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈ చట్టాల అమలుపై పునరాలోచించకపోతే దేశవ్యాప్తంగా కార్మిక లోకం నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ మాట్లాడుతూ..కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివశంకరరావు, నర్రా బిక్షపతి, వివిధ పరిశ్రమల కార్మిక నాయకులు లక్ష్మారెడ్డి, మాధవరావు, భాస్కర్ రెడ్డి, సతీష్, శివ, సురేష్, రమేష్, తిరుపతి గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు సృజనాత్మకత, సమయస్ఫూర్తితో ఆలోచించి జీవితంలో రాణించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్**



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నేటి పోటీ ప్రపంచంలో బాలికలు కేవలం పుస్తక జ్ఞానంతో మాత్రమే కాకుండా సృజనాత్మకత, సమయస్ఫూర్తి, వివేకంతో కూడిన ఆలోచనలను అలవర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్ పేర్కొన్నారు.గురువారం నాగర్ కర్నూల్ మండలంలోని నాగనూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థినుల కోసం నిర్వహించిన ఫేర్వెల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాబోయే పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితానికి తొలి మెట్టు వంటివని తెలిపారు.పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, మంచి మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను కోరారు. ప్రతి బాలిక తనలోని ప్రతిభను గుర్తించి, సృజనాత్మకతను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల దృక్పథం అలవర్చుకుంటే లక్ష్య సాధన సులభమవుతుందని సూచించారు. కష్టకాలాల్లో నిరుత్సాహపడకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందడుగు వేయగలిగిన వారే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు.మహిళా విద్య సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల సెలక్షన్స్ ప్రారంభించిన అదనపు ఎస్పీ రియాజ్



నారాయణపేట ఫిబ్రవరి 12:లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల ఎంపిక పోటీలు ఉత్సాహభ రితంగా ప్రారంభమయ్యాయి. వాలీబాల్, కోకో క్రీడల సెలక్షన్స్‌ను అదనపు ఎస్పీ శ్రీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్ అధికారికంగా ప్రారంభించా రు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థు లు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, అలాగే యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. క్రీడలు కేవలం విజయం సాధించడా నికే కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొ న్నారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన క్రీడాకారు లకు తమ ప్రతిభను ప్రదర్శిం చుకునే మంచి వేదికగా నిలుస్తాయని తెలిపారు.జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చాటా లని ఆకాంక్షిస్తూ, నిర్వాహ కులు పోటీలను పారదర్శ కంగా, క్రమబద్ధంగా నిర్వహిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, డైరెక్టర్ శరణప్ప, డివైఎస్ఓ వెంకటేష్, సీఎం కప్ ఇంచార్జ్ సాయినాథ్, నారాయణపేట క్రీడల అధ్యక్షులు వెంకటప్ప, కార్యదర్శి బాలరాజు, ఉపా ధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం...



( ఖమ్మం,: లోకల్ గైడ్ )ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు.. మద్యం దుకాణాలు బంద్ : పోలీస్ కమిషనర్ఫిబ్రవరి 13 న (శుక్రవారం) మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా లెక్కింపు కేంద్రాల వద్ద ఆంక్షలు విధిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆంక్షలు 13వ తేదీ ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు అమలులో ఉంటాయని పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బీఎన్ఎస్ విధించినట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిషేధిత కర్రలు, లాఠీలు, పేలుడు పదార్థాలు, ఆయుధాలతో తిరగడాన్ని నిషేధించారు. మైక్‌లు, మ్యూజిక్ సిస్టమ్, ప్రసంగాలు చేయడం, నిషేధిత ఫోటోలు, సింబల్స్, ప్లకార్డులు ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఎలాంటి ర్యాలీలు, ధర్నాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిషేధమని, ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని పేర్కొన్నారు. రోడ్లు మరియు బహిరంగ ప్రదేశాలలో గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, డీజేలు పెట్టుకోవడం,టపాసులు కాల్చడంపై నిషేధం విధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలు పాటించకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.విధి నిర్వహణలో ఉన్న పోలీసు, మిలటరీ, ఎలక్షన్ అధికారులకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. అదేవిదంగా ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు ఖమ్మం జిల్లా పరిధిలోని ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ కౌంటింగ్ సెంటర్ పరిధిలో వైన్ షాపులు, బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి.

### సార్వత్రిక సమ్మె జయప్రదం.




నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 12 .(లోకల్ గైడ్). కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నశించాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గురువారం తిప్పర్తిలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె సందర్భంగా మార్కెట్ యార్డ్ నుండి సెంటర్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ఫ్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం గండమల్ల రాములు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పోకల శశిధర్ సిఐటియు జిల్లా నాయకురాలు మంత్రాల మంగమ్మ యూనియన్ నాయకులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, యం.డి.రూమణ, జక్కల అనిత, టి. పార్వతమ్మ,దాసరి నిర్మల,పోలగోని యాదమ్మ, కిన్నెర సైదమ్మ, జిల్లాల సుధాకర్ రెడ్డి, శ్రీను, గోనే శ్యాంసుందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల రక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.

### కార్మిక సంఘాల నేతల పిలుపు.

### సుభాష్ విగ్రహం నుండి పెదగడియారం వరకు నిరసన ర్యాలీ అనంతరం సభ




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 12. (లోకల్ గైడ్ ). పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకోవాలంటే ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ లు పిలుపునిచ్చారు.గురువారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా సి ఐ టీ యూ, ఎఐటియుసి, ఐ ఎన్ టి యు సి బి ఆర్ టి యు, ఐ ఎఫ్ టి యు దేశం లో అన్ని ట్రేడ్ యూనియన్స్, జాతీయ ఫెడరేషన్, ఈఒక్కరోజు రోజు సమ్మెచేయాలని పిలుపును ఇచ్చాయి అందులో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సుభాష్ విగ్రహం నుండి పెద్ద గడియారం వరకు ప్రదర్శన అనంతరం సభ జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలనీ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి తీసుకొచ్చిన 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చారని అవి కార్మికులకు, రైతులకు, ప్రజలను నష్టం కలిగించే విధంగా ఉన్నాయి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, సమ్మె చేసే హక్కు లేకుండా, పని గంటలు 8 గంటలు కాకుండా పనిగంటలు పెంచుతూ, వేతనాలు అడిగే హక్కు లేకుండా కార్మికులకు తీవ్రంగా నష్టం కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు ఉపాధి హామీ చట్టం రద్దు ద్వారా గ్రామీణ పేదల ఉక్కు పాదం మోపే విధంగా వి బి జీ రాం జీ, విద్యుత్ సవరణ , రైతులకు నష్టం కలిగించు విత్తన సవరణచట్టం తీసుకొచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం, తక్కువ వేతనాలతో ఎక్కువ పనులు చేయించుకునే విదంగా, పని ప్రదేశాలలో ఎటువంటి హక్కులు అడగకుండా చేసి, ప్రతి ఘటన లేకుండా చేయడం,కార్మికులకు, రైతులకు, ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు కార్మికులకు హక్కులు లేకుండా చేసే ఈ లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికులను, రైతులను, ప్రజలను అందరినీ ఐక్యం చేసిపోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస నేత మాట్లాడుతూ కార్మికులు హక్కుల రక్షణ కోసం జరుగుతున్న పోరాటాల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల విధానాలను అమలు చేస్తూ కార్మికులను బానిసలుగా చేస్తుందని ఆరోపించారు పోరాటాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలుపుతామని ప్రకటించారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నల్గొండ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు ఆర్ ఆచారి దొనకొండ వెంకటేశ్వర్లు అవుట రవీందర్ బొంగురాల నరసింహ పాణ్యం వెంకట్రావు చింతకాయల సంతోష్ పరిపూర్ణాచారి పందిరి శ్యాంసుందర్ ఎన్ ఆర్ సి రాజు కందుల నరసింహ నందం మారయ్య గంజి నాగరాజు, వెంకన్న కత్తుల యాదయ్య పెరిక కృష్ణ సాగర్ల మల్లయ్య భీమనపల్లి శంకర్ బోద ఇస్తారి గుండె రవి రేవెల్లి యాదయ్య. పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలి.

### దేశ వ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .ఫిబ్రవరి 12. (లోకల్ గైడ్)కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లితెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి ఎండి సలీం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు.గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఉదయం ఐదు గంటలకు పారిశుధ్య పనులు నిలిపివేసి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ థర్డ్ పార్టీ ఫిక్స్ టర్మ్ పార్ట్ టైం డైలీ వేజ్ తదితర పేర్లతో కార్మికుల కష్టాన్ని దోచుకుంటుందని ఈ విధానాలన్నీ రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు అప్పటిలోపు సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని విజ్ఞప్తి చేశారు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా అవలంబిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మిక వర్గం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు వ్యవసాయ కార్మికుల రైతుల హక్కులను హరించి వేసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై రైతాంగం వ్యవసాయ కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నల్లగొండ నల్లగొండ పట్టణంలో ఆర్టీసీలో ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ పవర్లూమ్స్ పద్మ నగర్ అర్జాల బావి ప్రాంతాలలో సమ్మె చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఎస్డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు కందుల నరసింహ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో కార్యదర్శి గులాం రసూల్ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గంజి నాగరాజు కార్యదర్శి సూరపల్లి భద్రయ్య ఆర్జాలబాయి ఏరియా అధ్యక్షులు పెండెం బుచ్చి రాములు కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు పవర్లూమ్ మహిళా అధ్యక్ష కార్యదర్శులు మూడో చంద్రకళ మిరియాల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారుసిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకాయల సంతోష్ పట్టణ కార్యదర్శి పెరిక కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ ఉపాధ్యక్షులు జీడిమెట్ల నరసింహ సహాయ కార్యదర్శి పందుల లింగయ్య పగిళ్ల రాములు ఐ ఎన్ టి యు సి పట్టణ నాయకులు లతీఫ్ ఎర్ర శ్రీనివాస్ అండాలు శ్రావణ్ కుమార్ రమేష్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచురణార్థం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



(ఖమ్మం :లోకల్ గైడ్ )కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ కౌంటింగ్ ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ఖమ్మంనిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయం

### బిజెపి సీనియర్ నేతలు నాగురావు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 12:లోకల్ గైడ్ )ఉమ్మడి పాలమూరు జిల్లాలో జరిగిన మున్సిపాలిటీ ఎన్ని కల్లో బిజెపి అనూహ్య విజ యం సాధిస్తుందని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ స్పష్టం చేశారు. గురువారం నారా యణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు కే.రతంగ్ పాండురెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ తో కలిసి మాట్లాడు తూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి వైపు నిలి చారని ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో అనూహ్య ఫలితాలు సాధించ బోతున్నామని అన్నారు. జిల్లాలోని నారాయణ పేట,మక్తల్ అమరిచింత మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తంచేశారు.మిగతా మున్సిపాలిటీల్లో బిజెపి గణనీయమైన సంఖ్యలో వార్డు కౌన్సిలర్ లను గెలుచు కుంటామని అన్నారు. సాక్షా త్తు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలో మున్సిపోల్ ఫలి తాల్లో బిజెపి సత్తా చాటు తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలకు విసిగిన ప్రజలు బీజేపీని ఆదరించారని దాంతో అనూ హ్య ఫలితాలు సాధించ బోతున్నామని అన్నారు. బీజేపీకి సహకరించిన ప్రజ లకు,ఎన్నికలు ప్రశాంతం గా జరిగేలా సహకరించిన అధి కారులు,పోలీస్ యంత్రాం గానికి కృత్షతలు తెలి పారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్,మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,మీడియా ఇంఛార్జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాక్ కౌంటింగ్ రిహార్సల్ నిర్వహించబడింది.



మిర్యాలగూడ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్,తెలంగాణ ) 2వ సాధారణ పట్టణ స్థానిక సంస్థల యు ఎల్ బి ఎస్ ఎన్నికలు 2026కు సంబంధించి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం పోలైన ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు 13-02-2026 శుక్రవారం నిర్వహించబడుతుంది. గురువారం మాక్ కౌంటింగ్ రిహార్సల్లినిర్వహించబడింది.



ఇందులో మాస్టర్లు కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లకు కౌంటింగ్ ప్రక్రియపై వివరంగా అవగాహన కల్పించారు.ఇందులో పోస్టల్ బ్యాలెట్ కవర్లను వార్డు వారీగా వర్గీకరించడం, పోస్టల్ బ్యాలెట్ల వివరమైన లెక్కింపు, చెక్ మెమోల పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ టేబుళ్లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు, ప్రారంభ కౌంటింగ్ కేటాయింపు మరియు అంగీకారాలు 1,2,3 వివరణాత్మక కౌంటింగ్ షీట్ల తయారీ, సర్టిఫికేట్ 1,2 జారీ వంటి సూచనలు ఇవ్వబడ్డాయి.డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు ఎస్పీ, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ టౌన్ సి.ఐలు పోలీస్ బృందం అగ్రికల్చరల్ మార్కెట్ యార్డ్, అవంతిపురం వద్ద ఉన్న కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

## ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మన్నే చౌదరి కి సత్కారం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12( లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మైనేని సత్యనారాయణ చౌదరి (భీ మ) ని, డాక్టర్ కొలనువాడ పెద్ద కృష్ణంరా జు ఘనంగా సత్కరించారు. పెంటపాడు మండలం, అలంపురం గ్రామం నందు వెంకట రమణ చా రిటబుల్ పె దేవాలయన ట్రస్టు వారు (డా.కొలనువాడ దకృష్ణం రాజు) తలపెట్టిన శ్రీ వెంక టేశ్వర స్వామి వారి కు సాదు, గోఅశ్వ,గజ, భూశాంతి మహాయజ్ఞము నిర్వ హించా రు. 50 మంది పీఠాధిపతులు, స్వామీజీలు, గణపతి, మహా సుదర్శన, ధన్వంతరి, శ్రీరుద్ర, చండీ, సర్వదేవతాఆవాహన, అర్చన కృతువును చేశా రు. చతుర్వేద పారాయణా, 60 మంది వేద పండితులతో నవకుండాత్మకా హోమములు, యజ్ఞములతో మరియు పలు సాంస్కృతిక కార్యక్రమా లు జరిగాయి. ఇందులో పలు వురు ప్రముఖులు, రాజకీయవేత్తలు, ముఖ్య అతిథిలుగా పాల్గొని సత్యనారాయణ చౌదరికి అభినందలు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చౌదరి మాట్లాడుతూ సమాజం మంచి కోసం ఎన్నో సేవకార్యక్రమలు చేయటానికి ఈ సత్కారం చాలా తోడ్పడుతుందని అన్నారు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## యాద్గార్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

### స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మిర్యాలగూడ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ తెలంగాణ)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాద్గార్ పల్లి నందు "స్వపరిపాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించనైనది. ఈ కార్యక్రమములో భాగంగా విద్యార్థులు అధికారులుగా, ప్రధానోపాధ్యాయులు గా ఉపాధ్యాయులుగా చక్కని వేషధారణతో పాటు, తరగతి గదిలో వివిధ రకాల టి ఎల్ ఎం ల సహాయంతో చక్కని బోధన పాఠశాల పర్యవేక్షణ ను చాలా బాగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు నాయక్ అందరికీ స్వపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిజ జీవితంలో కూడా విద్యార్థులు తాము పోషించిన పాత్రలను భవిష్యత్తులో సాకారము చేసుకోవాలని ఆకాంక్షించారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా నవీన్ కుమార్, ముఖ్యమంత్రి గా గణేష్, విద్యాశాఖమంత్రిగా సాయి కుమార్,జడ్పీ చైర్మన్ గా అక్షిత ,కలెక్టర్ గా అక్షిత, జాయింట్ కలెక్టర్ గా వైష్ణవి, జిల్లా విద్యాశాఖ అధికారిగా మనీషా, ఆర్డీవో గాఅపర్ణ, ఎమ్మార్వోగా ఐశ్వర్య, ఎంఈఓ గా రేణుక వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందం వెంకటయ్య, వెంకట మహేశ్వర్, విజయ, సైదా చారి, శ్రీశైలం, జాకీర్ హుస్సేన్, శేఖర్ రెడ్డి, ప్రశాంతి, రాము, వెంకట రత్నం లు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట ఫిబ్రవరి 12:(లోకల్ గైడ్).నారాయణపేట జిల్లాలో ఈ నెల 13న జరిగే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నాకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పా టు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపా రు .గురువారం నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సంద ర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వ హించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయం గా పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద, సిసి కెమెరాలు, ఆర్మ్ పోలీస్, సివిల్ పోలీసు లతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి, ప్రవేశ నిష్క్ర మణ మార్గాల వద్ద సీసీ కెమె రాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేర కుండా కఠిన చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశిం చారు.అభ్యర్థులు, వారి ఏజెం ట్లు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహ నాలను పార్క్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంట ర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకె ళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదుఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అను మతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమా వేశాలు నిర్వహించడం నిషే ధమని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్(144) సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలేవరు గుంపులు గుంపు లుగా ఉండరాదని గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీ లకు అనుమతి లేదు అని మోడల్ కండక్ట్ కోడ్ అయి పోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయో త్సవ ర్యాలీలు నిర్వహించు కోవాలని ఎస్పీ తెలిపారు.కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటా యించిన స్థానాలు, మీడియా పాయింట్ ,మౌలిక సదుపా యాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకా రం పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయా లని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసు లతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పా టు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు, అభ్య ర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు మాదిరి ఎన్నికలు




నారాయణపేట ఫిబ్రవరి 12:నారాయణపేట(లోకల్ గైడ్).పట్టణంలోని శ్రీ హంసవాహిని ఉన్నత పాఠశాలలో గురువా రం విద్యార్థులకు మాదిరి ఎన్నికలు నిర్వహించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎన్నికల ప్రక్రియపై విద్యార్థు లకు అవగాహన కల్పిస్తూ దేశంలో జరిగే ఎన్నికల విధానం క్లుప్తంగా తెలియచే శారు. టెన్త్ చదువుతున్న ఎల్లప్ప, మహేష్, అరవింద్, కీర్తి, నందిని పోటీపడ్డారు. వీరు నామినేషన్ దగ్గరి నుంచి గుర్తుల కేటాయింపు, ప్రచా రం, ఎన్నికలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై స్వయం గా వారే నిర్వహించు కున్నారు. పోటీలో అత్యధిక మెజార్టీతో ఎల్లప్ప గెలుపొం దారు. అనంతరం విద్యార్థు లు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయతీ, మున్సి పల్ ఎన్నికలను గమనించిన విద్యార్థులు స్వయంగా వాటి అనుభూతి పొందినట్లు పేర్కొన్నారు. భవిష్యత్ లో ఎన్నికలు జరిగితే ఎలా ఓటు వేయాలనే విషయంతో పాటు పోటీలో ఉంటే గెలుపుకు ఎలా ప్రయత్నించాలో స్వయంగా తెలుసుకున్నట్లు చెప్పారు. చీఫ్ ఎన్నికల అధికారిగా ఉదయ్, రిటర్నింగ్ అధికారిగా నవిత, పోలింగ్ అధికారిగా శిరీష వ్యవహరించారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్ రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు నమ్రత, అమల, విజయ, షమీనా, సౌజన్య, ఉషారాణి పాల్గొన్నారు.

## గూడు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం మార్కెట్ చైర్మన్ శివారెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 12(లోకల్ గైడ్). కాంగ్రెస్ ప్రభుత్వం గూడు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివా రెడ్డి అన్నారు. నారాయణపే ట నియోజకవర్గంలో 3 వేల 5వందల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని తెలిపారు. గురువారం మండలంలోని అప్పక్పల్లి గ్రామంలో మౌలా లి షమీ బేగం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి , మార్కెట్ డైరెక్టర్ శరణ ప్ప గారు, పేరపళ్ళ శంకర్,, ఆంజనేయులు గారు, అశోక్ రెడ్డి , మల్లరెడ్డి , కంకిరెడ్డి పంచాయతీ కార్యదర్శి లతో కలిసి ప్రారంభించారు. మొద టి విడతలో కేటాయించిన ఇళ్లను మార్చ్ నెలలోగా పూర్తి చెయ్యాలని, ఏప్రిల్ నుండి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ఉంటుందని తెలిపారు.

## కమ్యూనిటీ పోలీసింగ్' ద్వారా ప్రజలతో మమేకం

### సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఘనంగా 24వ ఆవిర్భావ దినోత్సవం

### సైబరాబాద్ పోలీసర్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీపీ డాక్టర్ ఎం.రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. 2003లో స్థాపితమైన కమిషనరేట్ వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతానికి ఆదర్శ అర్బన్ పోలీసింగ్ వ్యవస్థగా నిలిచిందన్నారు. ఆధునిక సాంకేతికత, కమాండ్ కంట్రోల్ సిస్టమ్స్, సైబర్ క్రైమ్ దర్యాప్తులు, ట్రాఫిక్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు ప్రధాన సవాళ్లని పేర్కొంటూ భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని, వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీ మొక్క నాటగా, ధీర, వీర, ధృవ, భీమ, రాఖీ, తేజ, మౌని, లైకా పోలీసు జాగిలాలు గౌరవ వందనం సమర్పించాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నార్సింగి సైకిల్ ట్రాక్‌పై ప్రజలతో కలిసి సైక్లింగ్ కార్యక్రమం జరిగింది. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులతో కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. జీడిమెట్ల, మేడ్చల్ ప్రాంతాలలో ఆసుపత్రులు, ఆశ్రమాలలో పండ్లు పంపిణీ చేశారు. మియాపూర్, రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహనదారులకు గులాబీలు, చాక్లెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి.హెచ్.శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి.అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్.సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ సుందర్ ఆకస్మిక మరణం పట్ల సంతాపం

### -తెలిపిన..ఎమ్మెల్సీ అంజిరెడ్డి, అధ్యక్షురాలు గోదావరి




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ సుందర్ ఆకస్మిక మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ సి. అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సుందర్ తమ రాజకీయ ప్రస్థానంలో ఆప్తుడిగా, శ్రేయోభిలాషిగా నిలిచారని పేర్కొన్నారు. రామచంద్రపురం మండలంలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మృదుస్వభావి, అందరినీ కలుపుకుని పోయే వ్యక్తిత్వం ఆయనదని, గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఆరోగ్యం సహకరించక పోయినా జర్నలిజం వృత్తిపట్ల అపార నిబద్ధతతో సేవలు కొనసాగించిన నిజమైన పాత్రికేయుడని అభివర్ణించారు. సుందర్ మరణం జర్నలిస్టు వర్గానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ అపార దుఃఖాన్ని భరించే మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.

## గీతంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు ఫిబ్రవరి 18, 20 తేదీలలో రెండు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనుంది. సాంకేతిక నైపుణ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, స్కాలర్ల పరిశోధనా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా వీటిని ఏర్పాటు చేస్తున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్ (ఏఐ అండ్ డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న అనిశ్చితిలో డేటా- ఆధారిత నిర్ణయం తీసుకోవడం' అనే అంశంపై డాక్టర్ బిస్మార్క్ సింగ్ ఆతిథ్య ఉపన్యాసం చేయనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల విశ్లేషణాత్మక, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించడా నికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా, మధ్యాహ్నం అధ్యాపకులు, పరిశోధనా స్కాలర్ల కోసం పరిశోధనపై చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నామ ని, వీటిని డాక్టర్ చంద్రశేఖర్ ఉద్దగిరి సమన్వయం చేస్తారని వెల్లడించారు. తన విద్యా కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ, గీతం ఫిబ్రవరి 20, 21 తేదీలలో క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ): ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ప్రయోగాల రూపకల్పన (డీవోఈ)ను సమగ్రపరచడం అనే అంశంపై రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. ఔషధ ఆవిష్కరణ, అభివృద్ధి, విశ్లేషణాత్మక శాస్త్రాలు, నాణ్యత హామీ, నియంత్రణ శాస్త్రం వంటి ఔషధ పరిశోధన యొక్క వివిధ దశలలో డీవోఈ, గణాంక సాధనాల వినియోగంపై ఈ కార్యక్రమం దృష్టి పెడుతుందన్నారు. విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్య, జ్ఞాన మార్పిడి కోసం ఒక క్రియాశీలక వేదికను అందించడం ఈ కార్యక్రమ లక్ష్యమని, దీనిని డాక్టర్ పవన్ కుమార్ చింతమనేని సమన్వయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా, పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను పెంపొందించడా నికి, అంతర్ విభాగ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి గీతం హైదరాబాద్ తన నిబద్ధతను కొనసాగిస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రాల వద్ద ఐదుగురికి పైగా గుమికూడరాదు

### -సైబరాబాద్ పోలీసులు నిషేధాజ్ఞలు




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ ప్రకారం నిషేధాజ్ఞలు జారీ చేశారు. మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఐదుగురికి పైగా వ్యక్తులు గుమికూడరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఆదేశాలు 2026 ఫిబ్రవరి 13 ఉదయం 5.00 గంటల నుండి 2026 ఫిబ్రవరి 14 ఉదయం 6.00 గంటల వరకు అమలులో ఉంటాయి. నిషేధాజ్ఞలు అమలులో ఉండే కౌంటింగ్ కేంద్రాలు: ఇంద్రేశం, పెద్దకంజర్ల గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ (పఠాన్ చేరు పీఎస్).ఇస్నాపూర్, జెడ్పిహెచ్ఎస్, ఇస్నాపూర్ గ్రామం (పఠాన్ చేరు పీఎస్). గడ్డపోతారం, జెడ్పిహెచ్ఎస్, గడ్డపోతారం గ్రామం (ఐడీఏ బొల్లారం పీఎస్). ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన వామ పక్షాలు ప్రజా సంఘాలు

జూలూరుపాడు, లోకల్ గైడ్ : ఫిబ్రవరి 13 : జూలూరుపాడులో బుధవారం జరిగిన రాస్తారోకో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా జూలూరుపాడు మండల కేంద్రంలో వామపక్ష ప్రజా సంఘాలు పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమ దృశ్య కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన ప్రజా పందా జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు జాటోతు కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ మాలోతు మంగీ లాల్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే ఉమర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు చట్టాన్ని. వి బి జి రాంజీ చట్టాన్ని నూతన విత్తన సవరణ చట్టాన్ని ఎల్ఐసి లొ 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల కార్మికుల పట్ల వారు అనుసరిస్తున్న తీరు సరైనది కాదని వారు అన్నారు కార్మికుల కనీస వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఈ దేశంలో నెలకొని ఉందని వారు అన్నారు 1957 ఇండియన్ లేబర్ కార్పొరేషన్ సిఫార్సులు 1992 నాటి రాష్ట్ర కోస్ బ్రెడ్ కేసు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను తిలోదకాలిచరనీ ఈ సందర్భంగా వారు ప్రభుత్వాలను దుయ్యబట్టారు ఈ కోడ్ కనీస వేతన నిర్వచనమే లేదు వేతనాలు ఎలా నిర్ణయిస్తారో చెప్పలేదు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేషనల్ ఫ్లోర్ లెవెల్ వేతనం



రోజుకు 178 రూపాయలు నెల వేతనం 4628 లకు తక్కువ కాకుండా ఏ రాష్ట్రంలో కార్మికుడు వేతనాలు పొందే అవకాశం లేదు అంటున్నారు ఇది ఎంతవరకు సరైనది. కేంద్ర ప్రభుత్వం ఈ వేతనలతోని సగటు కార్మికుడు జీవించగలడా కనీస వేతన చట్టం ప్రకారంగా సగటు కార్మికుడికి 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలకు ఉపసంహరించుకునే లా చర్యలు చేపట్టాలని లేనియెడల అన్ని వర్గాల ప్రజానీకం తో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా మండల కార్యదర్శి బానోతు ధర్మ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి రమేష్ సి ఐ టి యు ఆశ వర్కర్స్ జిల్లా నాయకురాలు పి ఝాన్సీ టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు యదులపురం గోపాలరావు జిల్లా నాయకులు రాయలసీదు ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ మండల అధ్యక్షులు నాగులు మండల కార్యదర్శి బి ధర్మంత్రావు తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కనకరత్నం సిఐటియు మండల కార్యదర్శి బోడ అభిమిత్ర అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు లింగాల వీరభద్రం తోటకూరి నరేష్ జిల్లా నాయకులు బైరు వెంకన్న ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ మధు వై నాగుల్ మీరా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చంద్రావు మైదాన గిరిజన సంఘం జిల్లా నాయకులు బానోతు మధు లక్ష్మయ్య గార్లపాటి ఎంకటి సామ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి మహా జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించబోయే మహా జాతర ఏర్పాట్లపై గురువారం ఆలయ ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పాల్గొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, తహసిల్దార్ వెంకటేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, సీఐ నరేష్, ఆలయ ఈవో శశిధర్, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామ సమస్యలు పరిష్కరించాలని బిజెపి వినతి



నారాయణపేట ఫిబ్రవరి 12:(లోకల్ గైడ్). మరికల్ గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి నాయకులు గ్రామ సర్పంచ్ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డికి గురువారం వినతి పత్రం సమర్పించారు.గ్రామంలో గ్రామ సర్పంచ్ గ్రామ పెద్దల అనుమతులు లేకుండా పెద్ద చెరువులో అక్రమంగా తూము తెరిచి, నెల రోజులు నీరు బయటికి పంపడమే కాకా మోటార్ల ద్వారా నీటిని బయటికి పంపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరా రు .ఇప్పటికైనా చర్యలు తీసుకొని ఇరిగేషన్ డిపార్ట్మెంట్, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని డిమాం డ్ చేశారు.ఎన్నో ఏళ్లుగా ఉద్యమాలు ద్వారా సాధించి న, గ్రామపంచాయతీ సెటర్లు అగ్రిమెంట్ ముగిసిన టెండర్లు వేయడం లేదనీ, వెంటనే అట్టి దుకాణాలకు టెండర్లు వేసి, గ్రామ పంచాయతీకి ఆదా యం పెంచగలరనీ కోరారు.గ్రామంలో జాతీయ రహదా రికి ఇరువైపులా ఉన్న ఫుట్ పతులపై గ్రామ ప్రజలు నడ వాల్సిన దారిలో అనేక మైనటువంటి తోపుడు బండ్లు, బైకుల పార్కింగ్ లు, ఇష్టానుసారంగా నేమ్ బోర్డులు, రేకుల షెడ్లు, టిఫిన్ సెంటర్లు అక్రమంగా ఏర్పాటు చేసుకొని గ్రామ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారనీ వారిపై వెంటనే చర్యలు తీసుకోని వెంటనే వాటిని తొలగించాలన్నారు. గ్రామ ప్రజలందరూ రోడ్ల పైన నడు స్తూ, అనేకమైన యాక్సిడెం ట్లు జరిగి ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.మరికల్ లో వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు ఎదురుకోకుండా ఉండాలి అంటే వెంటనే పెద్ద చెరువును కోయిల్ సాగర్ ద్వారా నీటిని నింప్పాలనీ డిమాండ్ చేశారు.సంత బజా ర్లో కూరగాయల వ్యాపారం చేసుకునే వారికీ అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ మరికల్ గ్రామంలో ఉన్నటువంటి సర్వే నెంబర్ - 1 లో మార్కెట్ యార్డ్ నిర్మించి, కూరగాయల వ్యాపారస్తుల ఇబ్బందులు తీర్చాలనీ కోరారు.గ్రామంలో ఉన్న ప్రతి వార్డులో ప్రతి ఇంటి ముందు, వీధిలైట్లు వేయాలి, జాతీయ రహదారిపై ఉన్న వీధిలైట్లు మరమ్మతులు చేపట్టి వెలుగులోకి తీసుకు రావాలనీగ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందనీ రోడ్లపైనే మురికి నీరు ప్రవహిస్తుందనీ మొదటగా గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలో డ్రైనేజీలను నిర్మిం చి, ప్రజలు రోగాల బరిన పడకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజేష్ యాదవ్, పి. రమేష్, మహేష్ శెట్టి, జి. చెన్నయ్య, కూసురి రవి, గుండె నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు,

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

శాంతి భద్రతలకు విఘతాం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు.

ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవు.

నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 11. (లోకల్ గైడ్).నల్లగొండ జిల్లాలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించబడిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, తెలిపారు. జిల్లాలోని అన్ని కౌంటింగ్ కేంద్రాలు మరియు స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు. టీజీఎస్పీ, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్), సివిల్ పోలీస్ సిబ్బందిని నియమించి 24 గంటల నిఘా కొనసాగుతోందన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణతో పాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్ల వద్ద కఠిన తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు.శుక్రవారం ఉదయం 8.00 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో నల్లగొండ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు ఆర్జాలబావి కౌంటింగ్ కేంద్రంలో, చిట్యాల, దేవరకొండ, చండూరు, నిడుమనూరు మున్సిపాలిటీల కౌంటింగ్ నల్లగొండ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో,మిర్యాలగూడ, హాలియా, నందికొండ మున్సిపాలిటీల కౌంటింగ్ మిర్యాలగూడ మండలం అవంతీపురం మార్కెట్ యార్డు ప్రాంగణంలో జరుగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల కౌంటింగ్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక డీఎస్పీ అధికారి ఆధ్వర్యంలో 15 మంది సీఐలు, 40 మంది ఎస్ఐలు మరియు ఇతర సిబ్బందితో కలిపి సుమారు 600 మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోదని ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రాల భద్రతా దృష్ట్యా లోపలికి తీసుకువెళ్లే వస్తువులపై కఠిన పరిమితులు విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. కౌంటింగ్ హాల్‌లోకి ఇంక్ బాటిల్స్, పెన్నులు, మార్కర్లు, సెల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాగులు, పర్సులు మరియు ఇతర అనుమతి లేని సామాన్లు తీసుకురావడం పూర్తిగా నిషేధించబడింది. ఎన్నికల అధికారుల ద్వారా అనుమతి పొందిన గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది , అభ్యర్థుల ఏజెంట్లు మాత్రమే నిర్దిష్ట నియమ నిబంధనల ప్రకారం లోపలికి అనుమతించబడతారు.కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారుల వాహనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయడంతో పాటు అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా చేరడం, అనవసర రద్దీ సృష్టించడం, నినాదాలు చేయడం వంటి చర్యలను అనుమతించబోమని హెచ్చరించారు. అనుమతి లేని వ్యక్తులను కౌంటింగ్ కేంద్రాల పరిధిలోకి అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, భారీ ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించడం వంటి కార్యక్రమాలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో సంబంధితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పూర్తిగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు , ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## ది పార్కు అరేబియన్ మండి"
## రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ ప్రతినిధి) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి రోడ్ నెంబర్ 6 మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ది పార్క్ అరేబియన్ మండి" రెస్టారెంట్ ను కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతూ మీరు ఏర్పాటు చేసుకున్న ఈ రెస్టారెంట్ ద్వారా కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందజేస్తూ వారి అభిమానాన్ని పొందాలన్నారు రెస్టారెంట్ యాజమాన్యం మాట్లాడుతూ మా రెస్టారెంట్ పేరులోనే "ది పార్క్" అనే పదం ఉందని దానికి తగ్గట్టుగా చిన్న పిల్లలను యువతను ఆకట్టు కొనే విధంగా రెస్టారెంట్ డిజైన్ చేయబడిందన్నారు అలాగే మా వద్ద అన్ని రకాల ఐటమ్స్ కూడా ఎంతో రుచికరంగా ఉంటాయని క్వాలిటీ క్వాంటిటీ విషయంలో ఎక్కడా రాజి పడకుండా నిష్ణాతులైన వంట మాస్టర్ లతో ప్రతి ఐటమ్ తయారు చేయబడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మా రెస్టారెంట్ ను సందర్శించి మా వంటకాలను రుచి చూడవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ యాజమాన్య కుటుంబ సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాభిమాని ,
## డైనమిక్ లీడర్ ప్రేమ కుమార్ పుట్టిన రోజు వేడుకలు..



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు కేపీహెచ్ బి లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున జన సైనికులు. వీర మహిళలు. ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అభిమానులు హాజరై ఆయనకు శాలువాలు కప్పి. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన తరఫున 336 మంది అభ్యర్థులు పోటీ చేశారని వారందరి గెలుపు కొరకు జనసైనికులు వీర మహిళలు. ప్రతి డివిజన్లో కష్టపడి పని చేశారన్నారు. అలాగే రానున్న రోజుల్లో సైబరాబాద్ కార్పొరేషన్. జిహెచ్ఎంసి. మల్కాజిగిరి కార్పొరేషన్ ఎన్నికలలో కూడా జనసేన పోటీ చేసి సత్తా చాటపోతుందన్నారు. ఈ వేడుకలలో జన సైనికులు , వీర మహిళలు , మిత్రులు ,శ్రేయోభిలాషులు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు , కాలనీవాసులు , వెల్ఫేర్ అసోసియేషన్ వారు , శాలువాలు , పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . పుట్టినరోజు సందర్భంగా నాకు ప్రత్యక్షంగానూ. పరోక్షంగానూ. మీడియా మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు, తెలియజేస్తున్నానని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తెలియజేశారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నూతన విద్యుత్ లైనుకు శ్రీకారం



లోకల్ గైడ్ కేశంపేట కేశంపేట మండల పరిధిలోని నిడదవెల్లి గ్రామంలోని 4వ వార్డులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్ చొరవతో నూతన విద్యుత్ లైనుకు శ్రీకారం చుట్టారు. దీంతో లోఓల్టేజీ సమస్య తీరిందన్నారు. నూతన విద్యుత్ లైను ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ సఫూరా ఆమేర్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు
## -కేటీఆర్ సమక్షంలో సానే విజయ్ రెడ్డి పార్టీలోకి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ వెస్ట్ జోన్ స్టాఫ్ రిపోర్టర్ కృష్ణ): తెలంగాణ భవన్‌లో కుకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు నాయకత్వంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం శ్రీరామ్ నగర్ డివిజన్‌కు చెందిన సానే విజయ్ రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విజయ్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల పలువురు కీలక నాయకులు కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరడం విశేషం. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఫల్యాలను తిరస్కరిస్తూ బీఆర్ఎస్ పార్టీపై విశ్వాసం ఉంచుతున్నారనే దానికి ఈ భారీ చేరికలు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఎగిరేది గులాబీ జెండానేడ ఎమ్మెల్యేలు పార్టీని వదిలి వెళ్లినా క్యాడర్ అంతా కేసీఆర్ వెంటే ఉంది అని స్పష్టం చేశారు. ఈ భారీ చేరికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడింది. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమటి సాయి బాబా, కార్పొరేటర్ వివేకానందనగర్ డివిజన్ మాధవరం రోజాదేవి రంగారావు, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, గోపిరాజు శ్రీనివాస్ రావు, ఎర్రబెల్లి సతీష్, కొండాపూర్ డివిజన్ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, కె.ఎన్.రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, అనిల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, కొండల్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ సబ్ కలెక్టర్
## కార్యాలయం ముందు కార్మిక సంఘాల నిరసన.







మిర్యాలగూడ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్,తెలంగాణ )దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్స్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అలాగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా మిర్యాలగూడ ఏఐటీయూసీ, సిపిఐ పార్టీ ఎం, సిపిఐయు దాని అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ఓట్ల లెక్కింపు పారదర్శకంగా చేపట్టాలి
# కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్.




నారాయణపేట ఫిబ్రవరి 12:(లోకల్ గైడ్).మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు అత్యంత జాగ్రత్తగా, పారిదర్శకంగా చేపట్టాలని లెక్కింపు సమయంలో ఎలాం టి పొరపాట్లకు తావు లేకుం డా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశిం చారు. గురువారం ఆమె జిల్లాలోని కోస్గి పట్టణంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. బుధవారం పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు ఏ సమయానికి వచ్చాయని, ఎప్పుడు స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చారని, బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లోనే భద్ర పరచారు కదా అని అడిగి తెలుసుకున్నారు. అందరి సమక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారమే బ్యాలె ట్ బాక్సులను స్ట్రాంగ్ రూం లో భద్రపరిచినట్లు మున్సిప ల్ కమిషనర్ నాగరాజు కలె క్టర్ కు తెలిపారు. ఆ తర్వాత కళాశాలలోనే మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ, విధి విధానాలపై ఆర్వోలు, ఏ ఆర్వోలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. కౌటింగ్ అధి కారులకు పలు కీలక సూచ నలు చేశారు. కలెక్టర్ మాట్లా డుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆద్యాం తం పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని సూచించారు. ఓట్లను లెక్కించే సమయంలో పార్టీ అభ్యర్థులు, ఏజెంట్లకు స్పష్టంగా చూపించి, చెల్లు బాటు అయ్యే ఓట్లను, చెల్లు బాటు కానీ ఓట్లను చాలా జాగ్రత్తగాపరిశీలించాలన్నారు. రిటర్నింగ్ అధికారి ఒకసారి ఏదైనా ఓటును ఇన్ వ్యాలు డ్ గా పరిగణించి నిర్ధారిస్తే .. మళ్ళీ ఆ ఓటును పరిగణ లోకి తీసుకోకూడదని చెప్పా రు. అభ్యర్థులు ఏదైనా కారణాలతో లిఖితపూర్వ కమైన నోటీసు ఇస్తేనే రీ కౌంటింగ్ పై నిర్ణయం తీసుకో వాలని దీనిపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారి దేనని ఆమె తేల్చి చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో వార్డుల వారీగా అభ్యర్థి తరపున ఒక ఏజెంటు కు మాత్రమే అను మతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను విజయ వంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఆమె కౌంటింగ్ హాల్ లో టేబుళ్ళ వారీగా రిటర్నింగ్ అధికారి సమక్షంలో శుక్రవారం నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ రిహార్సల్స్ చేయించారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు అధి కారులందరూ రిపోర్ట్ చేయా లని, 7 గంటలకు పార్టీల ఏజెంట్లకు గుర్తింపు కార్డులు జారీ చేసి సరిగ్గా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ల ఓట్ల లెక్కింపు ప్రారంభించా లన్నారు.

ఈ కార్యక్రమంలో కోస్గి మున్సిపల్ ఎన్నికల స్పెషల్ అధికారి, డిఆర్డిఓ మొగులప్ప, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మద్దూరు మున్సిపాలిటీ కౌంటింగ్ కేంద్రం సందర్శన

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం మద్దూరు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టే జూనియర్ కళాశాల (రేనివట్ల రోడ్) లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఇక్కడా మొత్తం 8 టేబుల్ లకు గాను ఒక గదిలో 6 మరో గదిలో రెండు టేబుళ్ళ ను ఏర్పాటు చేయగా అన్ని ఒకే గదిలో ఏర్పాటు చేయాల్సి ఉండేదని కలెక్టర్ అన్నారు. అయితే కళాశాలలో అంత పెద్ద గది లేదని, అందుకే రెండు గదుల్లో ఏర్పాటు చేసినట్లు స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. రెండు గదుల్లో ఏర్పాటు చేసిన 8 టేబుల్స్ ను, ఒక్కో టేబుల్ పై రెండేసి రౌండ్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. పక్కనే ఉన్న స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎవ్వరికి సెల్ ఫోన్ అనుమతి లేదని కేంద్రం బయటే సెల్ ఫోన్లను డిపాజిట్ చేసి కేంద్రాల్లోకి అనుమతించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు దూర ప్రాంతం నుంచి వచ్చేవారు ఎవరైనా ఉంటే వారికి స్థానికంగానే రాత్రి బస ఏర్పాట్లు చేయించాలని, కోస్గి లో దూర ప్రాంతాలకు చెందిన అధికారులకు అక్కడే రాత్రి బస ఏర్పాట్లు చేస్తున్నారని, మద్దూరు లోనూ అదే విధంగా ఏర్పాటు చేయాలనీ ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మున్సిపాల్టీ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపల్ మేనేజర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి.

- ఉపాధి చట్టం నిర్వియానికి కేంద్రం కుట్ర.
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారీ నిరసన.
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్.




లోకల్ గైడ్/ తాండూర్: నాలుగు కార్మికుల వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని దొడ్డి కొమరయ్య పార్క్ నుండి భద్రేశ్వర చౌకు గాంధీ చౌక్, వినాయక చౌక్... గుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు, కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అత్యంత ప్రమాదకరమైన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు తెచ్చి, కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుందని మండిపడ్డారు. అంతే కాక వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగాన్ని దివాలా తీసేలా చేశారని వ్యాఖ్యానించారు.కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి, ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి, బ్యాంకులను కుదించడం, ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ బహుళ జాతి కంపెనీలను ఆహ్వానించి దేశ సంపాదన మొత్తం విదేశాలకు కట్టబెట్టడానికి, ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆక్షేపించారు. పని గంటలను పెంచడం, కనీస వేతనాలు లేకుండా యాజమాన్యాలు మోసం చేస్తున్నాయి.నాడు బ్రిటిష్ ప్రభుత్వమిచ్చిన పోరాడే హక్కులు ,భేరసారాల హక్కులు, సమ్మె హక్కు, సంగం పెట్టుకునే హక్కును కాల రాస్తున్నారని ఆరోపించారు. తక్షణమే 14 గంటల పని దినాలను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాలను కల్పించి కార్మికులకు ఈఎస్ఐపిఎఫ్ ,కనీస వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలమణి, కోశాధికారి బేబీ, సహాయ కార్యదర్శి రామంజమ్మ, అంగన్వాడీ టీచర్స్ మణిమాల, జయంతి, భాగ్యలక్ష్మి, సుధారాణి, అంజమ్మ, పద్మ, మున్సిపల్ కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ బలరాం, అశోక్, నర్సింలు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నర్సింలు, వెంకటేష్ జిలాని, లక్ష్మీ బిచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నెర్రెలు బారిన విద్యుత్ స్తంభం.

- పొంచి ఉన్న ప్రమాదం.
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు.
- విద్యుత్ స్తంభం మార్చాలని స్థానికుల డిమాండ్.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో విద్యుత్ స్తంభం నెర్రెలు భారీ ప్రమాదకరంగా మారింది. ఏ క్షణనా విరిగి కింద పడుతుందోనని వార్డు ప్రజలు జంకుతున్నారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న విద్యుత్ అధికారులు ప్రతినెల కాలనీలో తిరిగి విద్యుత్ బిల్లులు వసూలు చేస్తారు తప్ప, సమస్యను పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తక్షణమే మార్చి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు విద్యుత్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## అతివేగంతో ఆటోను ఢీ కొట్టిన బైక్.

- ఆటోలో ఉన్న పలువురికి గాయాలు.
- చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలింపు.
- పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.




లోకల్ గైడ్/ తాండూర్: అతివేగంతో ఓ బైకు ఆటోను ఢీకొట్టిన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు, ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ గ్రామానికి చెందిన కురువ లక్ష్మప్ప తన అన్న కొడుకు వివాహం నిమిత్తం తాండూర్లోనీ ఓ షాపులో బట్టలు కొనుగోలు చేసి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో, అందాజ రాత్రి 10 గంటల సమయంలో కందనెల్లి తాండ గ్రామ సమీపంలోని సుద్దా కంపెనీ దగ్గర మోటార్ సైకిల్ (బజాజ్ పల్సర్ నం. టూ34టూ6128) డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతి వేగంతో నడిపి ఆటో (టీఎస్ 34 టిబి 5080)ను డీ కొట్టినాడు.ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ , ప్రయాణికులకు గాయాలయ్యాయి.ఈ నేపథ్యంలో స్థానికులు గమనించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శంకర్ వెల్లడించారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఘనంగా 24వ ఆవిర్భావ దినోత్సవం

-ప్రజలతో మమేకమై సామాజిక బాధ్యతను చాటిన పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 500 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు పండ్లు అందజేశారు. ట్రాఫిక్ పోలీసులు రహదారి భద్రతపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసింగ్‌తో పాటు సామాజిక బాధ్యతను చాటుతూ మియాపూర్, రామచంద్రాపురం ట్రాఫిక్ పోలీసులు వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వాహన దారులకు, యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లకు గులాబీ పువ్వులు, చాక్లెట్లు అందజేసి అభినందించారు. బాధ్యతా యుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. అలాగే కమిషనరేట్ వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, కమ్యూనిటీ సర్వీస్ కార్యక్రమాలు నిర్వహించడంతో 24వ ఆవిర్భావ దినోత్సవం ప్రజల మధ్య ఒక పండుగలా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి,

ఎన్నికల నిబంధనలకు లోబడే ఓట్ల లెక్కింపు,

3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల లెక్కింపు,

అత్యంత పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:జిల్లాలో నిర్వహించనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ నైస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, వార్డు వారీగా ఓట్ల లెక్కింపు క్రమబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు హాజరు కావాలని ఆదేశించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరవాలని తెలిపారు.ప్రతి 25 ఓట్లను ఒక కట్టగా తయారు చేసి, లెక్కించాలన్నారు.చెల్లిన ఓట్లను మాత్రమే సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని సూచించారు. చెల్లని ఓట్లను గుర్తించి ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. మొత్తం కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి, పారదర్శకంగా సాగాలని ఆదేశించారు.నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి, ప్రతి టేబుల్‌కు ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది కౌంటింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల చొప్పున లెక్కింపు జరిపి, మొత్తం 3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు.కల్వకుర్తిలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి 24 మంది అధికారులు, కొల్లాపూర్‌లో 7 టేబుళ్లు ఏర్పాటు చేసి 21 మంది అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మొత్తం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు.కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మూడంచెల భద్రత కల్పించడం, స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూములను కూడా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించినట్లు చెప్పారు.అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు లేదా సందేహాలు తలెత్తిన పక్షంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓట్ల లెక్కింపును ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితా రాణి తదితరులు పాల్గొన్నారు

# ఓటుకు శిక్ష - తాయిలాల వాపస్!

## ఇచ్చిన కుక్కర్లు, నగదును గుంజుకున్న నాయకులు?

### అశ్వారావుపేటలో రాజకీయ బరితెగింపు!విస్తుపోతున్న జనం!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు నడిచే పాలన అని చదువుకున్నాం. కానీ ప్రస్తుత రాజకీయాల్లో అది ప్రజల ఓట్ల కొనుగోలు, ఫలితం రాకపోతే వసూలు అన్న చందంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. ఓటును కొనడం ఎంత నేరమో, వేయలేదని ఇచ్చిన వస్తువులను లాక్కోవడం అంతకంటే పెద్ద నేరమనే విమర్శలు వెలివెత్తుతున్నా వ్యక్తమవుతున్నాయి. అశ్వారావుపేటలో చోటుచేసుకున్న ఈ వింత ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎన్నికల ప్రచార పర్వంలో అర్ధరాత్రి పూట గ్రామస్థుల ఇళ్ల తలుపులు తట్టి, నిద్రలేపి మరీ ఒక్కో ఓటుకు రు. 2,500.లు నగదు మరియు ఒక ప్రెజర్ కుక్కర్‌ను పంపిణీ చేశారని, సదరు రాజకీయ నాయకులు వద్దు మొర్రో అన్నా వినకుండా, తమకే ఓటు వేయాలని ప్రమాణాలు చేయించుకొని ఈ కానుకలను బలవంతంగా ముట్టజెప్పారని, అయితే పోలింగ్ ముగిసి ఫలితాల విశ్లేషణ మొదలవ్వగానే సీన్ మారిందని, ఆ వీధిలో తమకు రావాల్సినన్ని ఓట్లు పడలేదని గ్రహించిన నాయకులు, వెంటనే రివర్స్ రికవరీకి దిగారని ఓటర్లు ఆరోపిస్తున్నారు. తమ ఇంటికి వచ్చిన నాయకులు ఓట్లు పడలేదని నిందిస్తూ, గతంలో ఇచ్చిన కుక్కర్లను, డబ్బులను వెనక్కి అడగడంతో గ్రామస్థులు విస్తుపోయారు. బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తూ మేము అడగలేదు, మీరే తెచ్చిచ్చారు. ఇప్పుడు ఓటు వేయలేదని మా ఇళ్లలోకి వచ్చి బలవంతంగా పట్టుకుపోతారా? అని నిలదీశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. కొందరు వ్యక్తులు నెత్తిన కుక్కర్ల బాక్సులను పెట్టుకుని వెళ్తుండగా, మహిళలు వారిని నిలదీస్తున్న తీరు రాజకీయాల పతనావస్థకు అద్దం పడుతోంది. ఈ ఘటనపై మేధావులు, సామాన్య ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నట్లు తెలుస్తుంది. ఇచ్చిన వస్తువులను తిరిగి తీసుకోవడం అంటే ఓటర్లను బ్లాక్ మెయిల్ చేయడమేనని ప్రజలు వాపోతున్నారు. ఓటును వస్తువులతో కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని, బహిరంగంగా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఓటు అనేది ఒక పౌరుడి హక్కని, దాన్ని వస్తువులతో కొలవడం ఎంత తప్పో, ఇచ్చిన దానిపై కన్నేయడం అంతకంటే నీచమని, రాజకీయ నాయకులు తమ పద్ధతి మార్చుకోకపోతే, భవిష్యత్తులో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని ఈ ఘటన హెచ్చరిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వాసవి మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ





లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా : గత 13 సంవత్సరాల నుండి శివ స్వామి మాల ధరించి మరియు మొక్కుబడితో సుదూర ప్రాంతాల నుండి కాలినాడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు శ్రీ లలిత సహస్రనామ సేవా సమితి ఆధ్వర్యంలో ఉదయం ఫలాహారం మధ్యాహ్నము అన్న ప్రసాదము రాత్రి సమయంలో వివిధ రకాలైన అల్పాహారం అందిస్తూ సేవ చేస్తున్న మహిళా మణులను అభినందిస్తూ ఈరోజు వాసవి మరియు వనిత క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు సంబు అపర్ణ శ్రీనివాసులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత ఉన్నా సేవ చేసే భాగ్యం కొందరికే దక్కుతుందని అందుకే ఈ శ్రీ లలిత సహస్రనామ సేవా సమితి లో ఉన్న ప్రతి ఒక్కరికి శివయ్య ఆశీస్సులు ఉంటాయని అన్నారు ఇంతటి గొప్ప భాగ్యం అందరికీ దొరకదని ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని మన ధర్మాన్ని మన సంస్కృతిని మనం కాపాడుకుంటూ మన భావితరాల వారికి తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు డి వి నారాయణ గంధం ప్రసాద్ బాదం నరేందర్ కందూర్ లక్ష్మణ్ ప్రస్తుత కార్యదర్శులు సంబు అనిలా పాండు కోశాధికారులు వనిత క్లబ్ పూర్వ అధ్యక్షులు వాస లక్ష్మి లతో పాటు శ్రీ లలిత సహస్రనామ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి.

### ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దు.

### చదువుతో దేనినైనా సాధించవచ్చు. ఏటీడీవో . శ్రీనివాస్






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి 12. .(లోకల్ గైడ్ ).పెద్దవూర మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో పెద్దవూర తిరుమలగిరి అనుముల మండలాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు గురువారం కెరీర్ గార్డెన్స్ బై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏటీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మశైర్యంతో ముందుకెళ్లాలని ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని అన్నారు చదువుతో దేనినైనా సాధించవచ్చని పేర్కొన్నారు పదవ తరగతి పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవ్వాలి తర్వాత తీసుకోవాల్సిన కోర్సులపై అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో ఎసిఎంఒ డివి నాయక్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాలాజీ మోటివేటర్ రవికుమార్ వార్డెన్లు బాలకృష్ణ అహల్య సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాలకుర్తి దేవాలయం బ్రహ్మోత్సవాలకు వరంగల్ సీపీకి ఆహ్వానం

### ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి వెంకట రాజేశ్వర శర్మ....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(లోకల్ గైడ్ న్యూస్):శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పాలకుర్తి సోమేశ్వర శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహించబడే శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆలయ ప్రధాన అర్చకుడు దేవగిరి వెంకట రాజేశ్వర శర్మ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కు గురువారం సిపి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతతో పాటు, బ్రహ్మోత్సవాలు సమయంలో జరిగే కార్యక్రమాలను ప్రధాన పూజారి సిపికి వివరించారు.

# హిందూ ముస్లిం భాయ్ భాయ్

### శివస్వాములకి మధ్యాహ్న భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం యువకుడు ఎండి ఫకృద్దీన్





లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు ఇండియా అంటేనే సర్వమత సమ్మేళనం గ్రామాలలో ఇదీ కట్టినట్టు గా కనిపిస్తుంది. భైరంపల్లి గ్రామం లో ఒక ముస్లిం యువకుడు మధ్యాహ్నము భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా తన చేతులతో వడ్డించి వారితో కలిసి కూర్చొని భోజనం చేయడం విశేషం. శివ స్వాములు దీనికి ఎంతో సంతోషించారు. గ్రామస్తులు అలాగే ఈ విషయం తెలుసుకున్న ప్రజలు హిందూ ముస్లిం ఇలా సోదర భావంతో మెలగాలని హా యువకున్ని అందరూ ఆదర్శం గా తీసుకోవాలని అంటున్నారు

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలి

### గిరిజన యువ నాయకుడు

### ఆకాష్ నాయక్ డిమాండ్.





( లోకల్ గైడ్: శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ జయంతి అధికారికంగా కేంద్ర ప్రభుత్వాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ డిమాండ్...ఫిబ్రవరి 15 సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మీడియా ద్వారా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ,,,ఈ దేశంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారా సోదరులకు కాకుండా యావత్ భారతదేశానికి ఒక ఆదర్శప్రేమైనా గురువు అని తెలియకపోవడం బాధాకమన్నారు.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారా సమాజానికే పరిమితమైన దైవం కాదన్నారు.అణగారిన వర్గాలకు ఒక గొప్ప మార్గదర్శి,ఆదర్శప్రాయుడైన గురువన్నారు.18వ శతాబ్దంలో ఆయన బోధించిన జీవన సూత్రాలు, చేసిన పోరాటాలు నేటికీ సమాజానికి ఎంతో అవసరమన్నారు.ఆయన కేవలం ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు, ఒక సామాజిక సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు మరియు గొప్ప యోధుడు.సేవాలాల్ మహారాజ్ చేసిన ముఖ్యమైన పోరాటాలుసేవాలాల్ మహారాజ్ తన జీవిత కాలంలో అనేక రకాల సామాజిక మరియు రాజకీయ సవాళ్లను ఎదుర్కొన్నారు.బ్రిటిష్ నిరంకుశత్వంపై పోరాటం. 18వ శతాబ్దంలో ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయ అటవీ సంపదను, స్థానిక వ్యాపారాలను దెబ్బతీస్తున్న తరుణంలో ఆయన గళం విప్పారు. బంజారాల జీవనధారమైన లంబాడీ రవాణా వ్యవస్థను దెబ్బతీయాలని చూసిన బ్రిటిష్ వారితో ఆయన రాజీపడకుండా పోరాడారు.నిజాం పాలకులతో ఘర్షణ: అప్పటి హైదరాబాద్ నిజాం పాలనలో జరుగుతున్న అన్యాయాలను,మత మార్పిడులను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు.తన జాతి సంస్కృతిని, స్వధర్మాన్ని కాపాడుకోవడానికి ఆయన అలుపెరగని పోరాటం చేశారు.

**మూఢనమ్మకాలపై యుద్ధం.**

సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలు, జంతు బలులు మరియు మద్యపానానికి వ్యతిరేకంగా ఆయన పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. "మద్యాన్ని తాకవద్దు, మాంసాన్ని ముట్టవద్దు" అని బోధించి ప్రజలను సంస్కరించారు.

**ఆయన భారతదేశానికి ఎందుకు**

**ఆదర్శప్రాయుడు అంటే?**

సేవాలాల్ మహారాజ్ బోధనలు (సప్త సిద్ధాంతాలు) కులమతాలకు అతీతంగా అందరికీ వర్తిస్తాయన్నారు.ప్రకృతి ఆరాధన ముఖ్యమన్నారు.ఇందులో భాగంగా చెట్లను నరకవద్దు,నీటిని వృధా చేయవద్దు అని 250 ఏళ్ల క్రితమే ఆయన పర్యావరణ పరిరక్షణ గురించి చెప్పారు.వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలని, ప్రకృతి సిద్ధమైన ఆహారం తీసుకోవాలని బోధించారు.అందుకే ఆయనను "ఆరోగ్య దైవం" అని కూడా పిలుస్తారు.జీవహింస మహాపాపమని, అన్ని జీవుల పట్ల దయ కలిగి ఉండాలని ఆయన ఆశించారుని అన్నారు.ముఖ్యంగా మహిళలను గౌరవించాలని,ఆడపిల్లలను చదివించాలని ఆయన ఆనాడే పిలుపునిచ్చారన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక జాతికి మాత్రమే పరిమితం కాలేదు.ఆయన మానవత్వానికి, పర్యావరణానికి మరియు ధర్మానికి ప్రతినిధి.అందుకే ఆయనను భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంస్కర్తగా కొలుస్తారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించాలని గిరిజన యువ నాయకుడు ఆకాష్ నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

# మూడు రౌండ్లలో నారాయణ పేట మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు

### రెండు కౌంటింగ్ హాళ్లలో

### ఏర్పాటు కమిషనర్ జి.నర్సయ్య

నారాయణపేట ఫిబ్రవరి 12:( లోకల్ గైడ్:తెలంగాణ మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా నారాయణపేట మున్సిపాలి టీ పరిధిలో 24 వార్డులలో 11వ తేదీ రోజున పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ఫలితాలు 13వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ కోసం ఏర్పా ట్లు పూర్తి చేయడం జరిగింద నీ మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులను మూడు రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందు కుగాను రెండు కౌంటిం గ్ హాల్ లను ఏర్పాటు చేసి ఒక్కొక్క కౌంటింగ్ హాల్లో నాలుగు టేబుల్ ల చొప్పున రెండు హాళ్లు కలిపి ఎనిమిది టేబుల్ లను ఏర్పాటు చేయడం జరిగింది . ఒక్కొక్క రౌండ్ లో రెండు కౌంటింగ్ హాల్లో ఎని మిది వార్డుల లెక్కింపు పూర్తి చేయడం జరుగు తుందన్నా రు.ఆ విధంగా రెండవ రౌండ్లో 8 వార్డులు మూడవ రౌండ్ లో 8 వాళ్లు మొత్తం మూడు రౌండ్ల లో 24 వార్డులకు సంబంధిం చిన ఓట్ల లెక్కింపు పూర్తవు తుందన్నారు. రౌండ్ల వారిగా ఈ క్రింద తెలిపిన విధంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేయడం జరిగింది .

**మొదటి రౌండులో వార్డ్ నెంబర్**

1, 4, 7, 10, 13, 16, 19, 22

రెండవ రౌండులో వార్డు నెంబరు

2, 5, 8, 11, 14, 17, 20, 23

**మూడవ రౌండు లో వార్డు నెంబరు**

3, 6, 9, 12, 15, 18, 21, 24.

పైన తెలిపిన విధంగా మూడు రౌండ్లలో 24 వార్డుల ను లెక్కింపు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.అదేవిధంగా పోలిం గ్ కేంద్రాలకి కౌంటింగ్ ఏజెం ట్లు, అభ్యర్థులు ఏజెంట్లు రావడానికి అర్హత ఉంద న్నారు. కౌంటింగ్ కేంద్రాలకి రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా పొందిన ఐడి కార్డులు తప్ప నిసరిగా తీసుకొని రావాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం లోకి వాటర్ బాటిల్ గాని, కూల్ డ్రింక్ బాటిల్స్ గాని, తినుబండారాలు, ఇంకు పెన్నులు ఏవి అనుమతించ బడవని స్పష్టం చేశారు.అదే విధంగా సెల్ ఫోన్లు కూడా లోపలికి ఎంట్రీ ఉండద న్నారు. ఈ విషయాన్ని గమ నించి కౌంటింగ్ కేంద్రానికి వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాల్సిం దిగా సూచించారు.

# రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు

### శ్రీ పార్వతి రామలింగేశ్వర

### స్వామి కళ్యాణోత్సవం

### శివయ్యకు అభిషేకం చేసిన ఎమ్మెల్యే

### శంకర్, అనురాధ దంపతులు





( లోకల్ గైడ్ షాద్ నగర్)తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత మహిమానిత్వమైన, స్వయంభూ లింగం శ్రీ ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఆయన సతీమణి అనురాధ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం రామేశ్వరంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ నిర్వహణ అధికారి శివ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్ దంపతులతో స్వామి వారికి అభిషేకం చేయించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట లింగారెడ్డిగూడెం ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ దంపతులు, కృష్ణ దంపతులు, నవీన్ దంపతులు, బుడ్డ నరసింహా దంపతులు, మంకాలి శ్రీశైలం దంపతులు, అలాగే కాంగ్రెస్ నేతలు అగ్గనూరు బస్వం, చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, భార్గవ కుమార్ రెడ్డి, సంపత్ కుమార్, పినమోని శ్రీనివాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ లోకాన్ని చల్లగా చూసే స్వామి ముక్కంటి శివయ్య అని ఆయన ఆశీసులు భక్తులపై ఎల్లవేళలా ప్రసరిస్తాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆయన కరుణా కటాక్షాలతో ప్రభుత్వం ప్రజలను చల్లగా పాలిస్తుందని అన్నారు. శివరాత్రి మహాదిన పర్వాన బ్రహ్మోత్సవాలు ప్రభుత్వ అత్యంత వైభవంగా నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ అనురాధ దంపతులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ఆయనను సన్మానించారు.

**ఉత్సవాలు ఇలా..**

ఫరూక్ నగర్ మండలం రామేశ్వరంలో ఈనెల 11వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయనీ ఆలయ కార్య నిర్వహణ అధికారి శివకుమార్ తెలిపారు. ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగే ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించి మొదటి రోజు గణపతి పూజ, రుద్ర హోమం, ధ్వజారోహణం ప్రతిష్ట తదితర కార్యక్రమాలు ఉంటాయి. 12వ తేదీన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. 13న నంది సేవ, అగ్ని గుండాలు తదితర కార్యక్రమాలు ఉంటాయి. 14న రుద్రాభిషేకం, విశేష అలంకరణ నిర్వహిస్తారు. 15వ తేదీన మహాశివరాత్రి ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు ఉంటాయి. 16న రుద్రహోమం పూర్ణాహుతి కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. 17వ తేదీన ఉదయం 9 గంటలకు శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం జరుగుతుంది. 18న శివతీర్థంతో కార్యక్రమాలు ముగుస్తాయని నిర్వాహకులు వెల్లడించారు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..



## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకున్న

## తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం

## రాష్ట్ర అధ్యక్షురాలు మౌనిక ధారా

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ ప్రతినిధి)మున్సిపల్ ఎన్నికల సందర్భంగా. వినియోగించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ మానవ హక్కుల కార్యకర్తల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మౌనిక ధారా ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ అమూల్యవై ఓటు హక్కును బాధ్యతాయుతంగావినియోగించుకున్నాఅనిఅన్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం. ఇది పౌరులకు తమ ప్రభుత్వాన్ని ఎన్నుకునే, విధాన నిర్ణయాలను ప్రభావితం చేసే అధికారాన్ని ఇస్తుంది. ఓటు ద్వారానే సమాజంలోమార్పుతీసుకురావడం, బాధ్యతాయుతమైన నాయకులను ఎంచుకోవడం మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం సాధ్యమవుతుంది. ఇది ప్రభుత్వ జవాబుదారీతనాన్నినిర్ధారిస్తుంది.అనిఅన్నారు.తమకుసంబంధించిన సమస్యలు (విద్య, ఆరోగ్యం, రోడ్లు) మరియు విధానాలపై పౌరులు తమ అభిప్రాయాన్ని తెలిపే అవకాశాన్ని కల్పిస్తుంది. తమ ప్రతినిధులను నేరుగా ఎన్నుకునే హక్కు, తద్వారా తమకు ఇష్టమైన వారిని అధికారంలోకి తీసుకురావచ్చు ఓటు ద్వారా ప్రజలు ప్రభుత్వానికి జవాబుదారీతనం పెంచుతారు. సరిగ్గా పనిచేయని ప్రభుత్వాలను మార్చే శక్తి ప్రజల చేతుల్లో ఉంటుంది ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికిపునాది.ఇదిపౌరస్వేచ్ఛను,హక్కులనుకాపాడుతుంది.తెలిపారు

## జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 (2వ ఎడిషన్) ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి :కామారెడ్డి జిల్లా స్థాయి చీఫ్ మినిస్టర్స్ కప్2025 టోర్నమెంట్ల 2వ ఎడిషన్ గురువారం ఇందిరాగాంధీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చీఫ్ మినిస్టర్స్ కప్ వంటి పోటీలు గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను చాటుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించి, జిల్లాకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ క్రీడా విభాగాల్లో ఈ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు..ఈ సందర్భంగా ఈ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మొదటగా కబడ్డీ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్డీవో వీణ, తహసిల్దార్ జనార్ధన్, పిడి మెప్మ , కోచ్,లు, క్రీడాకారులు , తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

### -నియమాలు పాటించిన వాహనదారులకు గులాబీ పువ్వులతో అభినందనలు




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక రహదారి భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీ ఎం.ఆదిమూర్తి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్. విద్యాసాగర్ రెడ్డి, ఎస్ఐ గాల్వ రాములు, ఏఎస్ఐ మల్లయ్య తదితర సిబ్బంది ఆర్సీ



పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్న వాహనదారులను గుర్తించి ప్రోత్సహించారు. హెల్మెట్‌లు ధరించిన ద్విచక్ర వాహనదారులు, సరైన నంబర్ ప్లేట్లు, రియర్ వ్యూ మిర్రర్లు కలిగిన వాహనాలు, సీటుబెల్టులు వినియోగిస్తున్న కార్ డ్రైవర్లు, అలాగే యూనిఫాంలో ఉన్న ఆటో డ్రైవర్లను పోలీసులు ఆపి అభినందించారు. ట్రాఫిక్ నియమాలను బాధ్యతా యుతంగా పాటిస్తున్న వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి ఏసీపీ అభినందనలు తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలలో అవగాహన పెంపొందించడం, నియమాలను స్వచ్ఛందంగా పాటించే పౌరులను ప్రోత్సహించడం ద్వారా సురక్షిత రవాణా సంస్కృతిని ఏర్పరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## జనగామకు బస్ సౌకర్యం కోసం డిపో మేనేజర్‌ను కలిసిన సర్పంచ్



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్‌ను జనగామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాత స్వామి, వార్డు సభ్యులు వడ్ల నర్సింహాచారి, బెల్లె వంశీ, పాలకవర్గ సభ్యులు కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ ప్రజలకు అవసరమైన చోట్ల బస్సులు ఆగే విధంగా కొత్త రిక్వెస్ట్ స్టాప్‌లను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. 2013 2020 మధ్యకాలంలో జనగామ నుండి కామారెడ్డి కాలేజీలకు వెళ్లే విద్యార్థుల కోసం ఉదయం షటిల్ బస్ సౌకర్యం ఉండేదని గుర్తుచేస్తూ, ప్రస్తుతం అది లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రయాణ సౌలభ్యం కోసం తిరిగి ఉదయం షటిల్ బస్‌ను ప్రారంభించాలని డిపో మేనేజర్‌ను కోరారు. ఈ అంశాలపై డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే జనగామ ప్రజలు ఎదుర్కొంటున్న బస్ అసౌకర్యాలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు....సిపి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్....వెల్లడి




ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ న్యూస్):బుధవారం రోజున జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రోజున జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రాంతాల్లో కౌంటింగ్ నిర్వహిస్తుండడంతో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ నిషేధం నేడు శుక్రవారం ఉదయం 6గంటల నుండి మరుసటి రోజు అనగా శనివారం 14తారీఖు ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## షాద్‌నగర్‌లో సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన

### కేంద్ర తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ల విధానాలపై నిరసన జ్వాలలు

### కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలంటూ డిమాండ్

### దండులా కదిలిన అంగన్వాడి ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, కార్మికులు, కర్షకులు

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రాజు



( లోకల్ గైడ్ షాద్ నగర్)కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా షాద్‌నగర్‌లో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు బైక్ ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అధ్యక్షతన ఎంపీడీవో కళాకారుల భవనంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు అక్కడి నుంచి సుమారు 500 మంది అంగన్వాడీలు ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, రైతులు, కార్మికులు పెద్దఎత్తున ఎంపీడీవో కార్యాలయం నుంచి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు నినాదాలతో పట్టణం మార్మోగించారు ఈ సందర్భంగా ఎన్. రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలతో హక్కులను హరించేస్తోందని మండిపడ్డారు. స్వాతంత్ర్యానంతరం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు పెట్టుబడిదారులకు మేలు చేసేలా రూపొందించారని విమర్శించారు.

హైర్ అండ్ ఫైర్ విధానంతో ఉద్యోగ భద్రత లేకుండా చేసి శాశ్వత ఉద్యోగాలకు మంగళం పాడుతున్నారని తెలిపారు.కార్మికుల యూనియన్ ఏర్పాటు, సమ్మె, నిరసన హక్కులను కట్టడి చేస్తూ కోర్ యాక్టివిటీల్లో కూడా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకునే స్వేచ్ఛ యాజమాన్యాలకు కల్పించారని చెప్పారు. 100 మంది స్థానంలో 300 మంది కార్మికుల వరకు అనుమతి లేకుండా తొలగింపులు చేసే అవకాశం ఇవ్వడం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఫ్లోర్ లెవల్ వేతనం' పేరుతో రోజుకు రూ.178 మాత్రమే నిర్ణయించడం జీవనోపాధిని దెబ్బతీస్తుందని, 8 గంటల పని దినం స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు.అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్ వంటి పథకాలలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించకపోవడం అన్యాయమని, విద్యుత్ సవరణ చట్టం2025, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులు వంటి నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక సమ్మెలో తెలంగాణ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ మరియు ప్రజా సంఘాల వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బిసా సాయి బాబు. నర్సింలు తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు శీను నాయక్, వెంకటేష్ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగ రెడ్డి, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు జయమ్మ జయ గౌడ్ ఇందిరా ఊర్మిళ ఇంద్ర స్వప్న లలిత అలివేలు నాట్కో సిఐటియు యూనియన్ నాయకులు మల్లేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, టి. అంజయ్య, గణేష్, కిషోర్,



సుబ్బారావు, రవీందర్ రెడ్డి, ఆశా వర్కర్లు సుజాత, రమాదేవి, , గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు రవీందర్ రెడ్డి ముస్తఫా జన వేదిక రాష్ట్ర నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక ,ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసహరించుకోవాలి-

### సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య.




రాజేంద్రనగర్ ఫిబ్రవరి 12, (లోకల్ గైడ్): కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహోరించుకోవాలని సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన అయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పారిశ్రామిక ప్రాంతాలలో కార్మిక చట్టాలు అమలు నోచుకోవడం లేదని, ప్రధానంగా కాటేదాన్ క్లస్టర్ 12 గంటల పని దినాలు చేస్తూ ఈఎస్ఐ, పీఎఫ్, ఐడెంటి కార్డు రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయకుండా కేవైసీ లేకుండా కుటీర షెడ్లు ఏర్పాటు చేసి అందులో కార్మికులందరిని నిర్బంధించి పరిశ్రమలలో పనిచేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులు 2019 మోటార్ వెహికిల్ యాక్ట్ వాహన చట్టం వల్ల ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బందిని పెట్టి ఫోటోలు కొట్టడం, సీసీ కెమెరాల ద్వారా కూడా విపరీతమైన చాలాన్లను వేస్తున్నారన్నారు. బి.ఎన్.ఎస్ న్యాయ చట్టం 2023 ని సవరించడం ద్వారా బి ఎన్ ఎస్ 106 (1) &(2 ) ఉపసంహరించుకోవాలన్నారు. ఈ చట్టం ద్వారా రవాణా కార్మికులే కాకుండా ప్రజలు రోడ్డుపై రవాణా చేస్తున్న సందర్భంలో ఎదుటి వ్యక్తి వచ్చి వెహికిల్ కి యాక్సిడెంట్ అయిన సందర్భంలో ఇరువైపుల తప్పుని చూడకుండా నేరుగా డ్రైవర్స్ దే బాధ్యత అంటూ ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. భావన నిర్మాణ కార్మికులకు అడ్డాల దగ్గర ఎంతో ఇబ్బంది కరంగా ఉందన్నారు. బాత్ రూములు లేక మహిళ లు కార్మికులకు



ఇబ్బందికరంగా ఉందన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాడంతో పాటు జీ హెచ్ ఎం సి కార్మికులకు పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేశారు. . అంగన్వాడి కార్మికుల వ్యవస్థను రద్దు అయ్యే విధంగా నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయడం తో పాటు. పనిభారాన్ని తగ్గించాలన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను 4 లేబర్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భారత కార్మిక వర్గం ఏన్నో ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత కార్మికవర్గం గత 6 సంవరాలుగా చేసిన ఆందోళన పోరాటాల ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగామన్నారు. బిజెపి ప్రభుత్వం భారత దేశాన్ని కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, పెట్టుబడిదారుల, పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల్ని నిరాయుధులను చేసి కట్టు బానిసలుగా మార్చేందుకు చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కాలే రాజు .చుక్క మోహన్. బచ్చలకూర స్వామి. పిసికే భాస్కర్. బి వెంకటయ్య. కవిత. పార్వతి. సిఐటియు నాయకులు అ జంగయ్య. శ్రీను. మన్యం. కప్పెట రాజు. మొగులయ్య. ఎన్ రాము. బాలకృష్ణ. శంకర్. మోహన్ . శ్రీరాములు. అనిత. సుమలత. సౌర్య బేగం. షమీం బేగం. కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా వర్కర్స్ యూనియన్ నాయకులు జాంగిర్. యాదగిరి. శ్రీలత. యాదమ్మ. సువర్త.యూ టి ఎఫ్ టీచర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్. యుటిఎఫ్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు యాదగిరి గారు. ప్రధాన కార్యదర్శి మహేష్ గారు. మరియు రాజేంద్రనగర్ మండలం యుటిఎఫ్ యూనియన్ టీచర్స్ అందరూ పాల్గొని సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగింది. 500 పైచిలుకు కార్మికులు ఈ సభలో పాల్గొన్నారు. సభానంతరం కాటేదాన్ క్లస్టర్ ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు.

## ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడతున్న నలుగురు మైనర్లతో సహా ఏడుగురు అరెస్టు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి తో పాటు హైదరాబాద్ నగరంలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యుల ముఠాను సంగెం, సిసి ఎస్ పోలీసులు సంయుక్తం గా కలసి గురువారం అరెస్టు చేసారు. పట్టుబడిన వారిలో నలుగురు మైనర్లును వున్నారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 15లక్షల విలువ గల 15 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో నలుగురు మైనర్ నిందితులు కాగా, మరో ముగ్గురు నిందితులు దరాంగుల అంజీ, తండ్రి పేరు రవి, వయస్సు 21,హనుమకొండ, ఉర్సు సంతోష్, తండ్రిపేరు లింగయ్య, వయస్సు 27, జైదా రామకృష్ణ, తండ్రి పేరు రాజయ్య, వయస్సు 32,జమ్మికుంట, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, పట్టుబడిన ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం తో పాటు ఒకే ప్రాంతంలో నివాసం వుండటంతో, తరుచుగా కలుసుకునేవారు. దీనితో వీరి మధ్య స్నేహం కుదరటంతో నిందితులందరు వారికి వచ్చే అదాయంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవారు. దీనితో వారి అదాయం వారి జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందుకోసం ఈ ముఠా పార్కుచేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయించడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని అనుకున్నారు. దీనితో నిందితులందరు ఓ ముఠాగా ఏర్పడి వరంగల్ కమిషనరేట్ పరిధి తో పాటు, హైదారబాద్ నగరంలో తాళం వేసి వున్న ద్విచక్ర వాహనాలను చోరీ చేసి హన్మకొండ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్ర పర్చేవారు. ఈ తరహాలో నిందితులు మొత్తం 15 చోరీలకు పాల్పడగా ఇందులో సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు చోరీలకు పాల్పడగా,సంగెం,హసన్‌పర్తి, మీల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చోప్పున ఆరు చోరీలకు పాల్పడగా ,హన్మకొండ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున, హైదరాబాద్ మడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను నిందితులు చోరీ చేసారు.ఈ నెల ఒకటవ తారీకున సంగెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆశాలపల్లి గ్రామంలో ఒక ద్విచక్ర వాహనాన్ని నిందితులు చోరీ చేయడంతో, ఈ చోరీపై వాహన యజమాని సంగెం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అధికారుల అదేశాలతో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తు చేపట్టగా పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను గుర్తించిన పోలీసులు, ఈ రోజు ఉదయం గవిచర్ల గ్రామ గుండు సమ్మయ్య ఆలయం వద్ద ఎస్.ఐ వంశీ కృష్ణ అధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుందగా చోరీ చేసిన రెండు వాహనాలపై ఆరుగురు నిందితులు ప్రయాణిస్తూండగా అనుమానంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు పాల్పడిన చోరీలను పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులు ఇచ్చిన సమచారంతో పద్మాక్షి గుట్ట ప్రాంతంలో రహస్యంగా భద్రపర్చిన మిగితా ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకొని చోరికి గురైన ద్విచక్ర వాహనాలను



స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కబరిచిన మామునూరు ఏసిపి వెంకట్, పర్వతగిరి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ రాజగోపాల్, సిసిఎస్ ఇన్స్‌స్పెక్టర్ రాఘవేందర్,సంగెం ఎస్.ఐ వంశీ కృష్ణ, ఏఏఓ సల్మాన్ పాషా, సంగెం హెడ్ కానిస్టేబుల్ సంతోష్, బాబు, కానిస్టేబుళ్ళు శ్రవణ్, యాకూబ్ పాషా, నవీన్, కార్తీక్ లను డిసిపి అభినందించారు.

# మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు విడనాడాలి

-సిపిఐ రంగారెడ్డి జిల్లా

మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు




రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 12, (లోకల్ గైడ్ ): నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు అన్నారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా గురువారం రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి కే. నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో బుద్వేల్ లో చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ 39 కార్మిక చట్టాలను 4 కోడ్లు విభజించి కార్మికులకు హక్కులను కలరాసే విధంగా చట్టాలను తీసుకురావడం సరైంది కాదన్నారు. ఈ కోడ్ ల వల్ల యావత్ కార్మిక వర్గానికి తీవ్రనష్టం కలగడంతో పాటు ఇది యజమాన్యాలకు అనుకూలంగా ఉందని ఆరోపించారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వి బి జి రాంజీగా నామకరణం చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఉపాధి పథకానికి 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే భరిస్తే రాష్ట్ర ప్రభుత్వం 10% కలయితే కొత్త చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వమని కొత్త నిబంధనలు తీసుకురావడం ఏమిటన్నారు. పేదలు పనిచేసుకుంటున్న పథకానికి ఇన్ని రూల్స్ పెట్టడమేమిటి అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు అదే విధంగా మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో విదేశీ విత్తన ఒప్పందం చేసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విదేశీ విత్తనాలు మక్కా సోయాబీన్ గోధుమలు తదితర అనేక విత్తనాలు మన దేశంలో సాగు చేయాలని ఈ ఒప్పందం చేసుకున్నారు దేశీయ విత్తన కమిటీలు ఎటు పోవాలి మనదేశంలో ఉన్న రైతులు ఎటు పోవాలి కాలంలో ఈ విత్తన ఒప్పంద మూలంగా రైతుల మెడకు ఉరితాడు తప్పదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు కనీస వేతనం లేదు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్స్యూరెన్స్ ఎనిమిది గంటల పని దినం కనీస వేతనం 26,000 ఇలాంటి సౌకర్యాలు ఏమి లేవని కానీ ఆదా నీ అంబానీలకు వేల లక్షల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కూచికతగా ఉండి వారికి రుణాలు ఇప్పిస్తుందని మండిపడ్డారు వెంటనే ప్రజా వ్యతిరేక చట్టాలను కార్మిక కర్షక రైతువ్యతిరేక విధానాలను విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమ్మెతోనే కాదు భవిష్యత్తులో అనేక రకమైన పోరాటాలు కేంద్ర ప్రభుత్వంపై ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్ కన్నెగారి లక్ష్మి, మండల సహాయ కార్యదర్శి విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి సత్యం, మండల కౌన్సిల్ సభ్యులు సదానంద గౌడ్, సయ్యద్ ఖాజా, పాండు, సలీం, సాబీర్, హుస్సేన్, జ్యోతి, వాణి, పుష్ప, ఊర్మిళ, బుజ్జి శారద తదితరులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు వడ్ల కాలప్ప చారి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు వడ్ల కాలప్ప చారి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం అమీన్పూర్‌లో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో



కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి కాలప్ప చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాలప్ప చారి ప్రజాసేవా భావం, నిబద్ధత, సాధాసీదా జీవనశైలి గురించి స్మరించుకున్నారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలలో కాలప్ప చూపిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ముఖ్యంగా అమీన్పూర్ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..కాలప్ప చారితో తనకున్న అనుబంధాన్ని భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. ప్రజల కష్టసుఖాలలో తోడుగా నిలిచే నాయకత్వ లక్షణాలు ఆయనలో ప్రత్యేకంగా ఉండేవని తెలిపారు. యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, ప్రజా సేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కాలప్ప చారి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం అనంతరం రెండు నిమిషాల మౌనంతో ఆయనకు నివాళులు అర్పించారు.

## ఫోటోలోని చిన్నారులను గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి....వెల్లడి








జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ న్యూస్):గత నెల జనవరి మాసంలో కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ పరిసరాల్లో చిన్నారులను అపహరించి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీసులు సంయుక్తం అరెస్టు చేసి నిందితుల నుండి అపహరణకు గురైన చిన్నారులను రక్షించడం జరిగిందని తెలిపారు. రక్షించబడిన కొందరు చిన్నారులను వారి తల్లిదండ్రులను గుర్తించి అప్పగించడమైనది అన్నారు. అపరహణకు గురై రక్షించబడిన పై ఫోటోలోని మరో ముగ్గురు చిన్నారులు ప్రస్తుతం శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో వున్నారని తెలియజేశారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో ఫోటోలోని చిన్నారులలో ఒకరైన 6 సంవత్సరాల వయస్సు బాబు 2023, అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నుండి నిందితులు అపహరించినట్లుగా వెల్లడించారు. మరో ఏడు మాసాల పాపను 2025, ఆక్టోబర్ లో మంచిర్యాల రైల్వే స్టేషన్ పరిసరాల నుండి, అలాగే మరో 5మాసాల పాపను నిందితులు రామగుండం రైల్వే స్టేషన్ పరిసరాల నుండి అపరిహరించినట్లుగా పోలీసుల విచారణలో తెలియజేసారు. ఈ ముగ్గురు చిన్నారులను ఎవరైన గుర్తించిట్లుయితే కాజీపేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, సెల్ నంబర్ 8712685122 సంప్రదించి, తగిన రుజువులు చూపించిన రక్త సంబంధీకులకు చిన్నారులను అప్పగించబడుతుందని కాజీపేట ఇన్స్పెక్టర్ తెలియజేసారు.

## పవిత్ర రంజాన్ పండుగ జి.ఓ.10 కి మద్దతు సమగ్ర అమలుకు ఆర్‌పీవీ విజ్ఞప్తి



ఖమ్మం: లోకల్ గైడ్:మైనారిటీల సంక్షేమ శాఖ జారీ చేసిన జి.ఓ. నెం.10 ప్రకారం పవిత్ర రంజాన్2026 సందర్భంగా ఇఫ్తార్/డిన్నర్ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్‌పీవీ) ఫౌండర్ & జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ స్వాగతించారు. ఈ నిర్ణయం మైనారిటీల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ప్రతిబింబిస్తోందని ఆయన పేర్కొన్నారు.అయితే, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో జిల్లా హెడ్‌క్వార్టర్ల తో సమానంగా ఇఫ్తార్ విందులు నిర్వహించేందుకు నిధులు ఇచ్చేలా మరింత స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని నియోజకవర్గాల్లో మండలాల సంఖ్యకు తగ్గట్టు కేటాయింపులు జరగకపోవడం వల్ల అసమానత భావన కలగవచ్చని, రాస్త్రములోని 33 జిల్లాలు, 612 మండలాల్లో ఎక్కడా వ్యత్యాసం లేకుండా సమగ్ర అమలు జరగాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి మసీదుకు కనీసం రూ.50 వేల ఇఫ్తార్ నిర్వహణ నిధులు, అలాగే రూ.1 లక్ష రూపాయలు మస్జీద్ మరమ్మతుల కొరకు నిధులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి మస్జీద్ కు నిధులు అందించి సమ ద్రుష్టి తో చూడాలని ఆయన డిమాండ్ చేశారు. మసీదులు, ఈద్గా స్థలాల వద్ద పారిశుధ్యం, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.అదనంగా, మౌజన్లు మరియు ఇమామ్‌ల గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేసి, పవిత్ర రంజాన్ పర్వదినాలు శాంతి, సౌహార్ద వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సయ్యద్ సాదిక్ అలీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సూచనలను సానుకూలంగా పరిగణించి తగు నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విమానాశ్రయాల అభివృద్ధిపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కావ్య



న్యూఢిల్లీ/హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణలో విమానాశ్రయాల మౌలిక వసతుల అభివృద్ధిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రయాణికుల సౌకర్యాలు, భద్రతా మౌలిక వసతుల పెంపుపై ఎంపీ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర పౌర విమానయాన శాఖ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది.హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రయాణికుల సామర్థ్యాన్ని 12 మిలియన్ నుంచి 34 మిలియన్‌కు పెంచినట్లు కేంద్రం వెల్లడించింది. కార్గో టెర్మినల్2, ట్రాన్సిట్ లౌంజ్ ప్రారంభించడం తో పాటు సుమారు రూ.1,325 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపింది. ప్రధాన రహదారి విస్తరణ, బ్రావో టాక్సీవే పొడిగింపు పనులు కొనసాగుతున్నాయని పేర్కొంది. అలాగే బేగంపేట విమానాశ్రయంలో రన్‌వే రీసర్ఫేసింగ్, పేవ్‌మెంట్ అప్‌గ్రేడేషన్, పెరిమిటర్ రోడ్ విస్తరణ వంటి పనులు పూర్తయ్యాయని, వీటికి రూ.42 కోట్ల వ్యయం చేసినట్లు కేంద్రం అంగీకరించింది.తెలంగాణలో విమాన రాకపోకలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, కేంద్రం ఇప్పటివరకు దశలవారీ అభివృద్ధి పేరుతో ఆలస్యం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నతో రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి అంశం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని తెలిపారు. ప్రాంతీయ అనుసంధానం పెంపు కోసం మరిన్ని నిధులు, వేగవంతమైన పనులు అవసరమని అన్నారు. తెలంగాణకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు.

## గుడి అభివృద్ధికి విరాళం అందజేత 25 వేలు అందజేసిన బీజేపీ నాయకుడు బోయ శంకర్



కొందుర్గ్ మండలం (లోకల్ గైడ్ న్యూస్): లక్ష్మీదేవుని పల్లి దేవాలయ అభివృద్ధి మరియు ప్రతిష్టాపన కార్యక్రమాలకు మద్దతుగా బీజేపీ నాయకుడు బోయ శంకర్ 25,000 విరాళంగా అందజేశారు.ఆయన అందించిన ఈ ఉదార విరాళం ఆలయ నిర్మాణం, అభివృద్ధి పనులకు ఎంతో తోడ్పడనుంది ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,“సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి దేవాలయ సేవలో భాగస్వాములు కావడం అభినందనీయం” అని తెలిపారు.ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజల తరఫున బోయ శంకర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలి

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ని

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి కోరిన వరంగల్ ఎంపీ కావ్య



న్యూఢిల్లీ/ హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 (లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ కు సమీపంలో నిర్మించనున్న మామునూరు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో సమావేశమయ్యారు. మామునూరు ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సేవలతో పాటు మెయింటెనెన్స్, ఓవర్ హాల్ రిపేర్ (ఎంఓఆర్) సదుపాయాలు ఉండేలా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.జౌళి, ఇతర పరిశ్రమలతో వరంగల్ నగరం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, వరంగల్‌కు దగ్గరలో రెండేళ్లకోకసారి ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క – సారలమ్మ జాతర మేడారంలో నిర్వహించడం వంటి ప్రాధాన్యతలను వివరించారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ పనుల ప్రారంభానికి తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులను అక్కడకు పంపిస్తానని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి , సురేశ్ షెట్కార్ , రామసహాయం రఘురాంరెడ్డి , గడ్డం వంశీకృష్ణ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఈనెల13న యధావిధిగా రవాణా శాఖ సేవలు .. వాహనదారులు గమనించాలని విజ్ఞప్తి.. జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్



ఖమ్మం:లోకల్ గైడ్: ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని జిల్లా రవాణాశాఖ అధికారి ధర్మపురి జగదీష్ గురువారం స్పష్టం చేశారు. ఈ నెల13 తారీకు నుండి యధావిధిగా... ఖమ్మం, సత్తుపల్లి, వైరా ఆర్టీఏ కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయి, ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్, దరఖాస్తుదారులు కార్యాలయంలో స్లాట్ బుక్‌బుక్ చేసుకోవచ్చని, వినియోగదారులు, ఈ విషయాలను గమనించి సహకరించవలసిందిగా , ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి ధర్మపురి జగదీష్ కోరారు.

## కాంగ్రెస్ నేత దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ), శీలం కోటారెడ్డి..



ఖమ్మం:లోకల్ గైడ్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కి తల్లాడ మండల సీనియర్ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నారుగూడెం ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కెవి), రామానుజవరం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం కోటారెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి.



గద్వాల, లోకల్ గైడ్:బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో అక్కడ గురువారం కౌంటింగ్ సూపర్వైజర్స్, అసిస్టెంట్లకు లెక్కింపు ప్రక్రియపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఈనెల 13న లెక్కింపు సందర్భంగా సిబ్బంది ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకొని రిపోర్టు చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూము తెరిచాక బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ హాల్స్ లోకి తీసుకెళ్లి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాల న్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కౌంటింగ్ చేసిన అనుభవం ఉన్న సిబ్బందినే ప్రస్తుతం తీసుకున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించి అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ లెక్కింపు చేపట్టాలన్నారు. వార్డుల వారీగా ఆయా పోలింగ్ స్టేషన్ల బ్యాలెట్ బాక్స్ లను నిర్దేశించిన టేబుల్ వద్ద ఓపెన్ చేసి ఆయా అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 25 బ్యాలెట్ పేపర్ల చొప్పున కట్టలు కట్టి ఉంచాలన్నారు. తిరస్కరించబడిన బ్యాలెట్ పేపర్ల విషయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా అభ్యర్థులు రీకౌంటింగ్ కోరితే నిబంధనలను అనుసరించి రిటర్నింగ్ అధికారులు తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సీసీ కెమెరాల నిఘాలో జరుగుతుందని ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా జాగ్రత్తగా లెక్కింపు చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా వార్డు స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లను నిబంధనలను అనుసరించి కౌంటింగ్ హాల్స్ లోకి అనుమతించాలని, వారికి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన పోలీసు బందోబస్తు నియమిస్తామని, అధికారులు కౌంటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ కౌంటింగ్ హాల్స్ లో ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, శిక్షకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 44 వేలకు పైగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు



ఖమ్మం: లోకల్ గైడ్:అక్రిడిటేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా అర్హులందరికీ న్యాయం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారురాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకూ అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ విధానం, అక్రిడిటేషన్ కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ శ్రీమతి సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సిపిఆర్‌వో శ్రీ జి. మల్సూర్‌లతో మంత్రి గారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి ప్రభుత్వం ముందుగా జి.ఓ. 252 జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జర్నలిస్టు సంఘాలతో సమావేశమై వారి సూచనలు, అభిప్రాయాలను సవివరంగా పరిగణనలోకి తీసుకొని అవసరమైన సవరణలు చేసి జి.ఓ. 103ను జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ సవరణల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు డిజిటల్ మీడియా విభాగాల్లో మొత్తం 44,706 అక్రిడిటేషన్ కార్డులు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గతంలో సుమారు 23 వేల మందికి మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు ఉండగా, తాజా నిర్ణయంతో దాదాపు 21 వేలకు పైగా కార్డుల సంఖ్య పెరుగుతుందని మంత్రి గారు వివరించారు. 2.50 లక్షల పైగా సర్క్యులేషన్ ఉన్న 8 పత్రికలకు 6,256 కార్డులు, 75 వేల నుండి 2.50 లక్షల వరకు సర్క్యులేషన్ ఉన్న24 పత్రికలకు 17,784 కార్డులు , 25001 నుంచి 75 వేల వరకు సర్క్యులేషన్ ఉన్న 30 పత్రికలకు 3,390, అదేవిధంగా 15001 నుంచి 25000 వరకు సర్క్యులేషన్ ఉన్న 169 చిన్న పత్రికలకు 11,661, 15వేలలోపు సర్క్యులేషన్ ఉన్న 113 చిన్న పత్రికలకు 226, పీరియాడికల్స్‌కు 624, 20 న్యూస్ ఏజన్సీలకు 68 అక్రిడిటేషన్‌లు పొందుతాయని తెలిపారు. అలాగే 21 శాటిలైట్ ఛానళ్లకు 4,431 కార్డులు, 8 జాతీయ ఛానల్స్‌కు 32, వంద లోకల్ కేబుల్ ఛానళ్లకు 200, డిజిటల్ మీడియా విభాగానికి 10 కార్డులు మొత్తంగా 44,706 కార్డులు కేటాయించినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో 16,056, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో 28,650 మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అవసరాన్ని బట్టి మరోసారి సమావేశమై తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు మంత్రి గారు తెలిపారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల గౌరవం, భద్రత, సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు స్పష్టం చేశారు.

# సమ్మక్క సారలమ్మలా దర్శనం

## -కారేపల్లి కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 12 : ఆసియా ఖండంలో అతి పెద్ద, జాతర సమ్మక్క సారలమ్మ లను కారేపల్లి కాంగ్రెస్ నాయకులు దర్శించుకోవటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం దాటిన గిరిజ న ప్రాంతంలో ఉన్న మేదారం జాతరను కె సీ ఆర్ ప్రభుత్వం నిర్లక్షం చేసింది అనీ అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనన్న ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణాన్ని తిరుపతి పుణ్యక్షేత్రాన్ని మరిపించే విధంగా మేడారాన్ని అభివృద్ధి చేసి చూపించిన ఘనత పొంగులేటి కే దక్కింది అనీ అన్నాడు . పొంగులేటి శ్రీనన్న కు అమ్మవార్ల మీద ఉన్న భక్తి అభివృద్ధిలో చూపించారని అన్నారు. పొంగులేటి శ్రీనన్న ఎంతో కష్ట పడి అమ్మవార్ల భక్తులకు ఇబ్బంది కలగకుండా అహర్నిశలు పని చేశారని అన్నారు . రాష్టం లో అభివృద్ధి అంటే పొంగులేటి , పొంగులేటి అంటే అభివృద్ధి అని మేడారం ప్రాంగణాన్ని చూస్తే తెలుస్తుందని పలికినాడు . యాత్రలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు, గూగులోత్ సంతోష్ నాయక్, పుట్ట నాగేశ్వరావు, ఆవుల క్రిష్ణ సాగర్, డి. సతీష్, పచ్చి పాల యుగంధర్, పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

# ఆలయ అభివృద్ధి కై

## -దాతృత్వాన్ని చాటుకున్న ధాతలు-సర్పంచ్ దండు ప్రవీణ్ ఆర్థికంగా సహాయం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 12 : సింగరేణి (కారేపల్లి ) మండలం అప్పాయిగూడెం పంచాయతీ తులిస్య తండా గ్రామం నందు కొలువైన శ్రీ అభయ అంజనేయ స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ధాతలు పెద్ద మొత్తంలో నగదు ను సమర్పించుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ తనవంతు సహాయంగా 20,000 / రూపాయలను ఆర్థికంగా సహాయంగా మరియు ఒక్క ట్రిప్పు ఇసుకను కూడా ఇప్పిస్తాను అనీ ఆలయ ధాతకు గ్రామ ప్రజల సమక్షంలో నగదు అందజేసినాడు. దండు ప్రవీణ్ మాట్లాడుతూ ఆ ఆంజనేయుని కృపా కటాక్షం ప్రజలందరిపైన మెండుగా ఉండాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో , సిరి సంపాదలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయ అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించ్చినాడు. అదేవిధంగా తులిస్య తండా గ్రామస్థుడైన బానోత్ మంగీలాల్ రాంబాయి దంపతులు 10,000 / రూపాయలను , బానోత్ రాములు కుమారుడు బానోత్ శ్రీను 5,000 / రూపాయలను సర్పంచ్ దండు ప్రవీణ్, గ్రామస్తుల సమక్షంలో శ్రీ అభయ ఆంజనేయ గుడి నిర్మాణా ధాత ఎస్ ఎన్. నాయక్ కు విరాళం గా అందజేయటం జరిగింది. గుడి నిర్మాణా ధాత అందరికి ఆ ఆంజనేయుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రత్యేక కృతజ్ఞతలు ధాతలకు తెలిపినాడు.

# లాలయ్య కుటుంబాన్ని ఓదార్చిన లకావత్ గిరిబాబు



ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, ఫిబ్రవరి 12 : కారేపల్లి మండల కేంద్రంలోనీ రజక కాలనిలోని ఇటీవల ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా లో కేబుల్ ఆపరేటర్ పనులను నిర్వర్తిస్తున్న కారేపల్లి జూపల్లి లాలయ్య ఆకసమ్మత్తుగా విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరిగింది. ఈ విషయం ఎతెలుసుకున్న వైరా నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు కారేపల్లి లోనీ లాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. లాలయ్య మృతి వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్నీ వేడుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతినీ వ్యక్త పరచడం జరిగింది. ఈ కార్యక్రమం లో కారేపల్లి మండల బీ ఆర్ ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, నేషనల్ స్థాయిలో ప్రతిభ కనపర్చాలి

## -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, విన్నర్స్, రన్నర్స్ కు బహుమతులు ప్రధానోత్సవం



ఖమ్మం జిల్లా, కారేపల్లి: లోకల్ గైడ్, ఫిబ్రవరి 12 : కారేపల్లి మండలం తోడిదల గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ లా ఆధ్వర్యంలో లో 4 మండలాల స్థాయి తోడితల గుండె ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఎనిర్వహించడం జరిగింది. ఈఎ టోర్నమెంట్ లో నాలుగు మండలాల యూవ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ ఓరహోరి క్రికెట్ టోర్ని లో క్రీడాకారులు తమ అత్యుసాహాన్ని కనపరస్తూ గెలుపే లక్ష్యంగా, ట్రోపిణీ కైవసం చేసుకొనుటకుగాను బ్యాటింగ్, బౌలింగ్ లను ఎంతో నేర్పుతో ఆడసాగినారు.ఈ క్రికెట్ ఆటలో కారేపల్లి మండలం మొదటి ( విన్నర్) బహుమతి నీ కైవసం చేసుకోగ, రెండవ (రన్నర్) బహుమతి నీ తోడితల గుండె




జట్లు విజేతలుగా కైవసం చేసుకున్నారు. గెలుపొందిన విజేతలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదిగా ట్రోపిలను ప్రధానం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ యూవత అన్నీ రంగాలలో ముందుకు నడవాలని, ఇదే స్ఫూర్తి తో రాష్ట్ర, నేషనల్ స్థాయిలో తమ ప్రతిభను కనపరుస్తూ ఎన్నో విజయాలను చ్ఛవీ చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎక్స్ ఎం పీ టీ సీ కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన ఉమా శంకర్ , ఇల్లందు నాయకులు రామ చంద్రు , తోడితల గుండె గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, ముఖ్యం గా యూవత చురుగ్గా పాల్గొనటం జరిగింది.

# కౌంటింగ్ సిబ్బంది కేటాయింపును పూర్తి



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం రెండవ ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి టీమ్‌లో ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉండే విధంగా మొత్తం 76 టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు వెల్లడించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఎన్నికల సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

## -జీ పీ కార్మికులు, ఆశవారక్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయలు

## -అండగానిలిచినా కమ్యూనిస్ట్ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 12 : కారేపల్లి మండలా కేంద్రంలో గర్జించిన కార్మికులు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే 4 వ లేబర్ కోడ్ ను, ఎన్.ఇ. పి. 2020 చట్టాన్ని రద్దుచెయ్యాలని, ప్రీ ప్రైమరీ, పి ఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలి. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా



గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేసినారు. ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు, నిబంధనలను రద్దు చెయ్యాలి. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు కార్మిక సంఘం హక్కులను గుర్తించాలి. అలాగే విజయవంతంగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐ సీ డీ ఎస్ ను సరైన మౌలిక సదుపాయాలు, మంచి నాణ్యమైన ఆహారం, సరైన ప్రీ -స్కూల్ విద్యతో సాంస్థగతికరించాలి. ఇ సీ సీ ఇ హక్కుల కోసం కొత్త చట్టం చెయ్యాలి. అంగన్వాడీ టీచర్స్ ను 3 వ తరగతి, హెల్పర్స్ ను 4 వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమభద్దికరించాలి. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫిరెన్స్ సిపారసులను అమలు చెయ్యాలని, స్కీమ్ కార్మికులకు కోసం పే కమిషన్ ను నియమించాలి. క్రమభద్దికరణ జరిగే వరకు నేలకు రూ. 26,000 / ల కనీస వేతనం, రూ. 10,000 / లు పెన్షన్ చెల్లించాలి. అలాగే దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు గ్రాట్యుటి కోసం సుప్రీంకోర్ట్ ఉత్తర్వులను తక్షణమే అమలుచెయ్యాలి. ఏ రూపంలో ఐ సీ డీ ఎస్ ను ప్రేవేటికరించకూడదు ఎఫ్.ఆర్. ఎస్ యొక్క ఇ - కె వై సీ పేరుతో లబ్దిదారులను తొలగించకూడదు. డిజిటలైజేషన్, ఎఫ్. ఆర్. ఎస్ పేరుతో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ను వేదించవద్దని, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఐ సీ డీ ఎస్ కు సంబంధం లేని అదనపు పనులను మొపావదాన్ని, అలాగే బి. ఎల్. ఓ లేదా ఎస్. ఐ. ఆర్ విధులను అప్పగించకూడదని, రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ, పి ఎం శ్రీ విద్యను రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలతోనే నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలను డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమాన్ని కారేపల్లి ఎం పీ డీ వో ఆఫీస్ నుండి భారీ ప్రదర్శన గా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారాన్ని నిర్వహించడం జరిగింది.అదేవిధంగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 / రూపాయలు చెల్లించాలని, ఆశవర్కర్స్ కు కనీస వేతనం 18,000 / రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీ ఐ టీ యు మండల కార్యదర్శి కె. నరేంద్ర అధ్యక్షాన వహించగా, అఖిల భారత రైతు కూలీ సంఘం వై. ప్రకాష్, కొండపల్లి నాగేశ్వ్రరావు, సీ పీ ఎం పార్టీ జిల్లా నాయకులు భూక్యా శివ నాయక్, పీ వై ఎల్ తెలంగాణ రాష్ట్ర నాయకులు తేజ నాయక్, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి, నాయకులు తదితరులు పాల్గోని కార్మికులు, అగన్వాడి, ఆశ కార్యకర్తల గురించి ప్రభుత్వాని డిమాండ్ చెయ్యడం జరిగింది.

# హెచ్టి మరియు ఎల్ టి

# విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు..



ఖమ్మం:లోకల్ గైడ్:నేడు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యుత్ వినియోగదారులకు నూతనంగా అమల్లోకి వచ్చిన అన్ బ్లాకింగ్ కేవీఆర్ హెచ్ బిల్లింగ్ విధానంపై అవగాహన సదస్సు సాయంత్రం విద్యుత్ గెస్ట్ హౌస్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్లింగ్ విధానంపై వివరంగా శ్రీ బాలాజీ ఏడిఈ గారు ప్రజెంటేషన్ చేయడం జరిగింది. వినియోగదారులు కెపాసిటర్ల ఉపయోగించుటంలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారాలను సూచించడం జరిగింది. వినియోగదారులు లేవనెత్తిన అనేక సందేహాలను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ కు సంబంధించిన పాటిబండ్ల యుగంధర్ గారు, గోపాల్ రావు గారు మరియు టైల్స్ అసోసియేషన్ కి సంబంధించిన రమేష్ గారు పాల్గొని నూతన బిల్లింగ్ విధానములో ఇబ్బందులను దృష్టికి తీసుకొచ్చారు. అనేకమంది హాట్ వినియోగదారులు లేవనెత్తిన, సందేహాలను జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు స్వయంగా పరిష్కారము , ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో శ్రీ శ్రీధర్ ఎస్ ఏ ఓ గారు, డివిజనల్ ఇంజనీర్లు బాబురావు గారు రామారావు గారు నాగేశ్వరరావు గారు రమేష్ గారు, వెంకటేశ్వర్లు గారు, ఏడీలు ఏ ఏఓ పాల్గొన్నారుపై విషయాన్ని మీ పత్రికలో ప్రచురించ కోరుతున్నాము...ఇ నుగుర్తి శ్రీనివాసాచారి సూపరింటెండింగ్ ఇంజనీర్ ఖమ్మం

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన

# ల్యాబ్ టెక్నీషియన్ హరి లాల్ మృతి.

## అతిరథ మహా రధుల నడుమ అంతిమయాత్ర.

## ఒక్కరోజు తేడాతో ఓకే కుటుంబంలో రెండు మరణాలు.

## ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు వైద్య సహకారాలు అందించిన హరి లాల్.

## తండ్రి కోల్పోయిన పసి పాపను చూసి ప్రతి ఒక్కరికీ హృదయం చెలించిపోయింది.



జూలూరుపాడు లోకల్ గైడ్ ఫిబ్రవరి 13 జూలూరుపాడు మండలం మాచినేనిపేట గ్రామంలో భద్రాచలం ఖమ్మం హైవేపై రోడ్డు ప్రమాద బారిన పడి ద్విచక్ర ప్రమాదంలో గాయపడిన బేతాళ పాడు గ్రామానికి చెందిన ధరావత్ హరి లాల్ నాయక్ ఫిబ్రవరి 11 వ తేదీన మధ్యాహ్నం మృతి చెందినట్లు నిమ్స్ ఆస్పత్రి, హైదరాబాద్ వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన బేతాళ పాడు గ్రామం ప్రజలు భద్రాద్రి జిల్లా ప్రధాన ఆస్పత్రి ద్వారా బేతాళ పాడు గ్రామ ప్రజలకు వైద్య సేవలు కు తన వంతు సహాయ సహకారాలు అందించిన ల్యాబ్ టెక్నీషియన్ హరిలాల్ నాయక్ రెపో మాపో ఇంటికి తిరిగి వస్తాడు అనుకున్న ప్రజలకు ఒక్క సారి గా మరణ వార్త విని అటు గ్రామ ప్రజలు ఇటు కుటుంబ సభ్యులు కన్నీరుగా మున్నీరు అయ్యారు. ఓకే కుటుంబం పక్కపక్క ఇంట్లో ఒక్క రోజు తేడాతో రెండు మరణాల ను ఆ తండా వసూలు జీర్ణించుకోలేక పోయారు. జనవరి 16 సాయంత్రం ఐదు గంటల సమయంలో మాచినేనిపేట గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది ఘటనలో ధరావతు హరిలాల్ తీవ్ర గాయాలు పాలయ్యారు .వెంటనే స్పందించి అటుగా వచ్చిన ప్రజలు హుటా హుటిన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. కొద్ది రోజులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని అందుకు సంబంధించిన హైద్రాబాద్ లో ప్రభుత్వ పెద్ద ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ధరావతు హరిలాల్ ఫిబ్రవరి 11 మధ్యాహ్నం చనిపోయినట్టు నిమ్స్ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. దరావతు హరిలాల్ భార్య పాప వయసు మూడు సంవత్సరాలు పాపను చూసిన ప్రతి ఒక్క హృదయం చెల్లించి పోవాల్సిందే శవాన్ని ప్రభుత్వ వాహనంలో స్వగ్రామైన బేతాళ పాడు గ్రామం టాక్య తండా కు తరలించి ఫిబ్రవరి 12 గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో భద్రాద్రి జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి సూపర్డెంట్ గుగులోతు రవికుమార్ ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఏ వెంకన్న వారి సతీమణి దంత వైద్యులు ఉష ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ మాజీ సర్పంచ్లు ప్రజలు అధిక సంఖ్యలో కన్నీటి వీడ్కోలు తెలుపుతూ పాల్గొన్నారు.

# సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యువతతో కలిసి సైక్లింగ్




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నార్సింగి సైకిల్ ట్రాక్‌పై సైబరాబాద్ పోలీసులు యువతతో కలిసి సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యత, భద్రతా అవగాహన ఆరోగ్య చైతన్యం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు యువతతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పోలీస్ శాఖ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు, భద్రతా చర్యలు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా మెలగడం, ఇతరుల హక్కులను గౌరవించడం వంటి అంశాలపై మార్గదర్శకత్వం ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం యువతతో కలిసి సైక్లింగ్ నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ స్వయంగా పోలీస్ సిబ్బందితో కలిసి సైక్లింగ్‌లో పాల్గొని కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఆయన పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్, కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్, సిఆర్ హెడ్‌క్వార్టర్స్ డిసిపి సంజీవ్, ఎస్బీ డీసీపీ సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డిసిపి సాయి మనోహర్, ఏసీపీలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ)

# ఉత్పత్తి లక్ష్య సాధనకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

## – 3జీ ఎథనాల్ ప్రోత్సాహంపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

## ఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి



న్యూఢిల్లీ :లోకల్ గైడ్:న్యూ ఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్‌సభలో ఎథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం అమలు, లక్ష్య సాధనపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పెట్రోల్‌లో 20 శాతం ఎథనాల్ మిశ్రమం (ఇ 20) లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? 3వ తరం (3జి) ఎథనాల్ ఉత్పత్తికి ప్రత్యేక బ్లూప్రింట్ ఉందా? లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత ఉత్పత్తి సామర్థ్య పెంపుపై చేపట్టిన చర్యలేమిటి? అని వివరాలు కోరారు.దీనికి కేంద్ర పెట్రోలియం, సహజ వాయు శాఖల సహాయ మంత్రి సురేష్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.20 శాతం లక్ష్య సాధన దిశగా చర్యలుదేశంలో ఎథనాల్ మిశ్రమాన్ని దశలవారీగా పెంచుతూ 20 శాతం లక్ష్యాన్ని సాధించేందుకు సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెరకు మోలాసిస్‌తో పాటు ధాన్యాలు, ఎఫ్‌సీఐ బియ్యం, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ ఫీడ్‌స్టాక్‌లను అనుమతించడం ద్వారా ఉత్పత్తి విస్తరణకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.ఎథనాల్ కొనుగోలుకు కేంద్రం నిర్ణయించిన ధరల విధానాన్ని అమలు చేస్తున్నట్లు, డిస్టిలరీల స్థాపనవిస్తరణకు వడ్డీ సబ్సిడీ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు.జీఎస్టీ తగ్గింపు.. దీర్ఘకాల ఒప్పందాలుఈబీపీ కింద సరఫరా చేసే ఎథనాల్‌పై జీఎస్టీని 5 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలు కుదుర్చడం ద్వారా సరఫరా స్థిరత్వం కల్పిస్తున్నట్లు వివరించారు.అడ్వాన్స్ బయోఫ్యూయెల్స్, 3జీ ఎథనాల్ ప్రాజెక్టులకు 'ప్రధాన మంత్రి జీ-వాన్' యోజన కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు.2జీ3జీ ఎథనాల్ పరిశోధనలకు ఊతంలిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి పరిశోధనలకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు.రోజుకు 10 టన్నుల బయోమాస్ ప్రాసెసింగ్ సామర్థ్యంతో యూనిట్ ఏర్పాటు చేసి సుమారు 3,000 లీటర్ల ఎథనాల్ ఉత్పత్తి సాధ్యమవుతోందని చెప్పారు.అదేవిధంగా ఐఓసీఎల్ ఆర్&డి విభాగం 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధి చేసి పనిపట్‌లో డెమన్‌స్ట్రేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ సంస్థలు కూడా లిగ్నోసెల్యులోసిక్ బయోమాస్ ఆధారిత 2జీ ఎథనాల్ సాంకేతికత అభివృద్ధిపై చర్యలు చేపట్టినట్లు సమాధానంలో వెల్లడించారు.

# నాటు సారా విక్రేత అరెస్టు.

## - నిందితుడి నుంచి 5.లీటర్ల నాటు సారా స్వాధీనం.

## - తాండూర్ ఎక్షైజ్ ఇంచార్జ్ సిఐ ఎన్. రాణి



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వ నిషేధిత నాటు సారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని తాండూర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన గురువారం సాయంత్రం వెలుగు చూసింది. ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ రాణి తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నమ్మదగ సమాచారం మేరకు నెల్లిగడ్డతాండా నుంచి రుక్మాపూర్ వెళ్లే దారిలో రూట్ వాచ్ నిర్వహిస్తుండగా,అటు వైపు ఒక వ్యక్తి బైక్ పై వెళుతుండడం గమనించాము. ఈ క్రమంలో మా సిబ్బంది అతని విచారించగా నెల్లిగడ్డ తాండకు చెందిన మూడవత్ రాజేష్(25) నాటు సారా ప్యాకెట్లు (05) విక్రయిస్తున్నాడు. ఒక్కొక్కటి ఒక లీటరు కలిపి సుమారు 5 లీటర్లు నాటు సారాయి ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ నేపథ్యంలో నిందితుడు నుంచి ఐదు లీటర్ల నాటు సారాయిని సిజ్ చేసి,అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ప్రభుత్వ నిషేధిత నాటుసారా, గంజాయి, డ్రగ్స్, గుట్కా, వంటి మత్తు పదార్థాలను ఎవరైనా విక్రయిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా మీ చుట్టుపక్కల ఎవరైనా నాటు సారాయి విక్రయించినట్లు తెలిసిన వెంటనే 8712658754 నంబర్ సమాచారం ఇవ్వండని అన్నారు. అట్టి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నిజాముద్దీన్ ,రవికుమార్, సిబ్బంది భీమయ్య, రాజేందర్, ఆసిఫా బేగం, రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్టేడియంలో

# ఘనంగా సీఎం కప్ 20 25 -26 క్రీడా పోటీలు.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): గచ్చిబౌలిలో స్టేడియంలో సీఎం కప్ 20 25 -26 క్రీడా పోటీలు గురువారం ఎంతో ఘనంగా జరిగాయి. రంగారెడ్డి జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీలలో ఫుట్‌బాల్, జూడో, స్విమ్మింగ్, రెజ్లింగ్, టేక్వాండో, అట్యాపాట్యా, పవర్‌లిఫ్టింగ్ అండ్ హాకీ విభాగాలలో పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 1500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్లు, పతకాలు ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లారెడ్డి ప్రదానం చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ ఈ. వెంకటేశ్వర్ రావు, స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు, ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మనోహర్, జిల్లా కోచ్‌లు మరియు ఫిజికల్ డైరెక్టర్లుహాజరయ్యారు.పోటీల్లో గెలుపొందిన విజేతలు ఫలితాలుఫుట్‌బాల్




(బాలురు):విజేతలు శేరిలింగంపల్లి నియోజకవర్గ జట్టురన్నర్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జట్టుఫుట్‌బాల్ (బాలికలు):విజేతలు రాజేంద్రనగర్ నియోజకవర్గ జట్టురన్నర్స్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ జట్టుఈ జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలు యువతలో క్రీడా ప్రతిభను పెంపొందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా స్థాయి ముఖ్యమంత్రి కప్202526 పోటీలు గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ముగిసినట్లు తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను 20-02-2026 నుండి జరిగే రాష్ట్ర స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో మొత్తం 44 గేమ్స్ నిర్వహించబడనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రధాని మోడీ విదేశీ పర్యటనల ఖర్చు 462.58కోట్లు..

# అత్యధికం అమెరికాకే

న్యూఢిల్లీ : గత నాలుగేళ్లుగా (2021-2025)ప్రధాని మోడీ విదేశీ ప్రయాణాల కోసం అక్షరాలా రూ. 462.58కోట్లు ఖర్చు చేసింది. 2021-2025 మధ్య ప్రధాని మొత్తం 43 దేశాలను పలుమార్లు సందర్శించారు. వీటిలో అత్యధికంగా ఖర్చు చేసింది అమెరికా పర్యటనలకే. మొత్తం వ్యయంలో 16శాతం (74.4కోట్లు) నాలుగుసార్లు అమెరికా సందర్శనలకు ఖర్చు చేశారు. వ్యయం పరంగా జపాన్, ఫ్రాన్స్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జపాన్, ఫ్రాన్స్‌ల కోసం మొత్తం వ్యయంలో సుమారు 9శాతం ఖర్చు చేశారు. 2025లో ఫ్రాన్స్ సందర్శన అత్యంత ఖరీదైన పర్యటనగా నిలవనుంది. ప్రధాని మోడీ ఒక్కరే వెళ్లిన ఈ పర్యటన కోసం సుమారు 25.5కోట్లు ఖర్చు చేసినట్లు సమాచారం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేధావులు, నిపుణులు పేర్కొంటున్నారు.విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

## రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల సంక్షేమ కోసం కృషి చేస్తుంది.

మనుషుల జీవనశైలిలో మార్పులు రాగంతో ప్రముఖ కలలు కనుమరుగవుతున్న పరిస్థితి.

ప్రాచీన కలను కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉంది.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12. (లోకల్ గైడ్).బుర్రకథ కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని రవీంద్ర భారతిలో మాజీ ఐఏఎస్ రమణ చారి 74 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ “ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల



సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. కానీ మనుషుల జీవన శైలిలో మార్పులు రావడంతో ప్రముఖ కళలు కనుమరుగవుతున్న పరిస్థితి నెలకొంది అని చెప్పారు. నేటితరం యువత హరికథ, బుర్రకథ , నాటకాలను చూసేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపైన ఉందన్నారు. కళలను , కళాకారులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడలో తన సొంత నిధులతో మినీ రవీంద్రభారతి కట్టించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ రమణ చారి , తెలంగాణ కల్చరల్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి , బుర్ర కథ సంక్షేమ సంఘం నేతలు , తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌ను ముక్కలు చేయొద్దు ప్రజల మనోభావాలను గౌరవించాలి-బి ఆర్ ఎస్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి పి. కార్తిక్ రెడ్డి.




రాజేంద్ర నగర్ ఫిబ్రవరి 12, (లోకల్ గైడ్ ): రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని హైదరాబాదు కార్పొరేషన్‌లో విలీనం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బి ఆర్ ఎస్ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి అన్నారు. సైబరాబాద్, హైదరాబాదు విభజనలో కీలకమైన మా ప్రాంతాన్ని అన్యాయంగా చేర్చడం వల్ల రాజేంద్రనగర్ ప్రత్యేకత, అస్తిత్వం పూర్తిగా దెబ్బతింటుందన్నారు. అవసరమైతే రాజేంద్రనగర్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయం లేకుండా, స్థానిక ప్రజాప్రతినిధుల మాట వినకుండా తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. మా ప్రాంతానికి న్యాయం చేయాలని, విలీనాన్ని బహిరంగంగా వ్యతిరేకించి స్పష్టమైన హామీ తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కోరుతున్నామన్నారు. అవసరమైతే కోర్టు ద్వారానైనా మా హక్కులు, గౌరవం కాపాడుకునే వరకు పోరాటం కొనసాగిస్తా మనిపట్లోళ్ల కార్తీక్ రెడ్డి తెలిపారు.

## మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

## హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ: పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తెలిపారు. నేడు శుక్రవారం ఉదయం 8 గంటలకు పరకాల లోని గణపతి డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు నకు 7 టేబుల్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. మొత్తం పరకాల మున్సిపాలిటీ పరిధిలో 34 మంది పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకున్నారని పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్స్ లను కౌంటింగ్ కేంద్రంలో రౌండ్ల వారిగా ఓట్ల లెక్కింపును చేపడతారని తెలిపారు. మొదటి రౌండ్లో 7 వార్డుల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని అన్నారు, ఇందులో 1, 15, 12, 6, 9, 17, 4 వార్డుల ఓట్లను లెక్కిస్తారని తెలిపారు. రెండో రౌండ్లో 2, 16, 13,7,10, 19,5 వార్డుల ఓట్లను, మూడవ రౌండ్ లో 3, 22,14,8,11, 20,18 వార్డుల ఓట్లను, నాలుగవ రౌండ్ లో 21 వార్డుకు సంబంధించిన ఓట్లను కౌంటింగ్ చేస్తారని తెలియజేశారు. ప్రతి రెండు గంటలకు ఒక రౌండ్ కౌంటింగ్ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మొత్తం 22 వార్డుల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసి ఫలితాలు వచ్చే విధంగా ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ఇందుకు ఎనిమిది మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొంటారని తెలిపారు. రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్లు పరిశీలనలో ప్రతి రౌండ్ వారీగా ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తారని పేర్కొన్నారు. పరకాల ఏసిపి ఆధ్వర్యంలో సుమారుగా 127 మంది పోలీసులు ఓట్ల లెక్కింపు సందర్భంగా బందోబస్తులో పాల్గొంటారని తెలిపారు. పరకాల మున్సిపాలిటీకి సంబంధించిన ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు.




# ‘స్టార్ట్’కి చెదలు!



అడిగేవారు లేకపోతే, జవాబుదారీతనం కొరవడితే... ఎక్కడైనా ఇష్టారాజ్యం తప్పదు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు అలాగే వ్యవహరిస్తున్నాయి. ఎవరేమనుకుంటే ఏమిటన్నట్టు రెచ్చిపోతున్నాయి. అణ్వాయుధాల వల్ల భూగోళానికి పెను ముప్పు ఏర్పడుతుందని ప్రపంచ ప్రజానీకం దశాబ్దాల పాటు ఒత్తిళ్లు తెచ్చిన పర్యవసానంగా ఆ రెండింటి మధ్యా 1991లో మొదటిసారి వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు(స్టార్ట్)--1 ఒప్పందం కుదిరింది. దాని స్థానంలో 2010లో ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం సాకారం కాగా, దానికి ఈనెల 5తో నూకలు చెల్లాయి. ఆ విషయంలో మళ్లీ చర్చలు మొదలెట్టాలని, సాధ్యమైనంత త్వరగా ఒప్పందానికి రావాలని రెండేళ్లుగా పలువురు నిపుణులు, ప్రపంచ శాంతిని కాంక్షించేవారు విజ్ఞప్తి చేస్తూ వచ్చారు. కానీ అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉలుకూ పలుకూ లేకుండా ఉండిపోయారు. ఆయన స్థానంలో నిరుడు జనవరిలో వచ్చిన డోనాల్డ్ ట్రంప్‌కు సైతం ఈ సంగతి తెలుసు. దాన్ని గురించి మీడియా ప్రశ్నిస్తే ‘ముగిసిపోతుందా...పోనీయండి. దాని స్థానంలో మరొకటి కుదుర్చుకుంటాం’ అన్నారే తప్ప ఇంతవరకూ ఆ దిశగా చర్చల కోసం చేసిందేమీ లేదు. కొత్త ఒప్పందానికి సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ అడపా దడపా చెప్పకపోలేదు. కానీ ఉక్రెయిన్‌లో ఆయన సాగిస్తున్న దురాక్రమణ యుద్ధం ఆ మాటల్లోని చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేసింది. అమెరికా పోకడలూ దానికి భిన్నంగా ఏమీలేవు. ‘న్యూ స్టార్ట్’ ముగియటంతో ఇరుపక్షాలనూ కట్టిపడేసే అంతర్జాతీయ ఒప్పందమేదీ ఉనికిలో లేకుండా పోయింది. ఇకపై రెండు అగ్రరాజ్యాలూ ఆయుధాలు పోగేసుకున్నా, పరస్పరం కయ్యానికి కాలు దువ్వుకున్నా, అణ్వాయుధాల్ని ప్రయోగించే సాహసం చేసినా... ప్రపంచమంతా నిస్సహాయంగా చూస్తూ ఉండక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. రెండు దేశాలకూ, వాటిని సమర్థిస్తున్నవాటికీ జవాబుదారీతనం, భయభక్తులు, వెరపు వంటివి మాయ మయ్యాయి. ఒకప్పుడు ప్రపంచం ఇంతకన్నా కాస్తయినా మెరుగ్గా ఉండేదనటానికి వ్యూహాత్మక ఆయుధాల పరిమితి ఒప్పందం(సాల్ట్) గురించిన చర్చలే ఉదాహరణ. ఆ ఒప్పందం సాకారం కాలేదు. ఒకవేళ అలా అయినా దానివల్ల పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు. ఎందుకంటే అప్పటికే ఇరు దేశాలూ పోగేసుకున్న ఆయుధాలు ఇక పెరగకుండా చూడటం తప్ప ఆ చర్చలు సాధించేది పెద్దగా ఏమీ ఉండేదికాదు. కానీ అంతకన్నా మెరుగైన ‘స్టార్ట్--1’ కుదిరింది. అణ్వాయుధం, లేదా వేరే బాంబును మోసుకెళ్లే సామర్థ్యమున్న క్షిపణులను (వార్‌హెడ్‌లను) 6,000కు తగ్గించటం, వాటి లాంచర్ల (వాహనాల) సంఖ్యను 1,600కు కుదించటం అది సాధించిన ఘనవిజయం. 2010లో కుదిరిన ‘న్యూ స్టార్ట్’ కూడా చెప్పుకోదగ్గ ముందడుగు. దానివల్ల వార్‌హెడ్‌ల సంఖ్య 1,550కి, లాంచర్ల సంఖ్య 700కు తగ్గాయి. పరస్పరం డేటా మార్పిడి, నోటిఫికేషన్ల విడుదల, క్షిపణుల్ని మోహరించిన ప్రాంతాల తనిఖీలకు అనుమతించటం అందులో ఉన్నాయి. నిజానికి ఈ రెండింటికీ మధ్య 1993లో ‘స్టార్ట్--2’ గురించి చర్చలు సాగాయి. బహుళ సంఖ్యలో వార్‌హెడ్‌లను ప్రయోగించగల క్షిపణులను నిషేధించాలన్నది ఈ చర్చల ఆంతర్యం. కానీ ఎలాంటి ఫలితమూ లేకుండా ముగిసిపోయాయి. ఇప్పటికే అమెరికా, రష్యాల మధ్య చడీచప్పుడూ లేకుండా ఆయుధ పోటీ సాగుతోంది. తమదగ్గరున్న అణ్వాయుధాలకు కృత్రిమ మేధ(ఏఐ)ను జతచేసి, వాటి శక్తిని అనేక రెట్లు పెంచుకుంటున్నాయి. గంటకు 6,437 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగల రకరకాల క్షిపణులు వచ్చేశాయి. వాటిని విడివిడిగా గురిచూసి కొట్టడం అసాధ్యమని తేలాకే ట్రంప్ ‘గోల్డెన్ డోమ్’ పేరుతో కొత్త పాట అందుకున్నారు. ఆ ‘బంగారు గుమ్మటం’ అమెరికాను ఎంతవరకూ రక్షిస్తుందో నిజంగా ఏమైనా జరిగితే తప్ప ఎవరికీ తెలియదు. మొత్తానికి ఇద్దరి వద్దా అటూ ఇటూగా చెరో 5,000 అణ్వాయుధాలున్నాయి. మిగతా దేశాలన్నిటివద్దాఅందులో సగం కూడా ఉండవు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే కొత్త ఒప్పందం కుదుర్చుకోవాలని ప్రపంచ ప్రజానీకం, ముఖ్యంగా ఆ రెండుదేశాల్లోనిప్రజలూతీవ్రంగా ఒత్తిళ్లు తీసుకురావాలి. లేనట్టయితే ప్రపంచం క్షణక్షణ గండంగా బతుకీడ్చక తప్పదు.

# అసమానతలు పెరుగుతున్న ప్రపంచం.. ఇది అభివృద్ధేనా?



‘సమాజం ఎంత అభివృద్ధి చెందితే, అసమానత అంత తగ్గాలి’ అనేది సాధారణ అంచనా. కానీ 21వ శతాబ్దపు ప్రపంచ వాస్తవం దీనికి విరుద్ధంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అపూర్వంగా విస్తరించినప్పటికీ ఆదాయం, సంపద, అవకాశాలు, సాంకేతికత, రాజకీయ ప్రభావం ఇలా అన్ని రంగాల్లోనూ ధనికులు, పేదల మధ్య అంతరం విస్తరిస్తోంది. ఈ అసమానత కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఇది సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య స్థిరత్వం, మానవ గౌరవంతో ముడిపడిన మౌలిక సమస్య.. ఈ సమస్యలు తీరాలంటే ప్రపంచానికి మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం.. ప్రపంచ అసమానత తీవ్రతను గణాంకాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వరల్డ్ ఇన్‌ఈక్వాలిటీ రిపోర్ట్ ప్రకారం, ప్రపంచ జనాభాలోని 10 శాతం మంది, మొత్తం సంపదలో దాదాపు మూడు వంతులు కలిగి ఉన్నారు.. దిగువ 50 శాతం ప్రజల వద్ద స్వల్ప సంపద మాత్రమే ఉంది. ఇది మార్కెట్ శక్తుల సహజ ఫలితంగా కాకుండా, మూలధన ఆధారిత వ్యవస్థలు శ్రమ ఆధారిత ఆదాయాన్ని మించి వేగంగా పెరు గుతున్నదానికి సంకేతం.

### ప్రపంచ స్థాయి అసమానత..

థామస్ పికెట్టి పేర్కొన్నట్లుగా, మూలధన లాభాల వృద్ధి రేటు, ఆర్థిక వృద్ధి కంటే ఎక్కువగా ఉన్నంత కాలం అసమానత పెరుగుతూనే ఉంటుంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో మూలధనం ప్రధాన శక్తిగా మారింది. భూమి, ఆస్తులు, పెట్టుబడులు కలిగినవారు తమ సంపదను తరతరాలుగా పెంచుకుంటున్నారు. ఇక ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం వంటివి అధిక నైపుణ్యం ఉన్నవారికి లాభం చేకూర్చగా, తక్కువ నైపుణ్యం ఉన్న కార్మికులను వ్యవస్థ నుంచి బయటకు నెట్టేస్తోంది. అనేక దేశాల్లో పన్ను విధానాలు అసమానతను తగ్గించడంలో విఫలమవుతున్నాయి. వినియోగ పన్నులు పేదల ఆదాయాన్ని కుదించగా, మూలధన లాభాలకు ఇచ్చే రాయితీలు ధనికులను మరింత బలపరుస్తున్నాయి. విద్య, ఆరోగ్యం వంటి మానవ మూలధన రంగాల్లో పెట్టుబడి లోపం సామాజిక అభివృద్ధిని పరిమితం చేస్తోంది.

### పేదరికం చారిత్రక మూలాలు..

పేదరికం చరిత్ర మానవ నాగరికత చరిత్రతో సమానంగా ఉండేంత పురాతనమైంది. వ్యవసాయం ప్రారంభమైన తర్వాత భూమి యాజమాన్యం కొద్దిమందిలోనే కేంద్రీకృతమైంది. సామంత విధానం, బానిస వ్యవస్థలు శ్రమ దోపిడీని వ్యవస్థీకృతం చేశాయి. పరిశ్రమల విప్లవం తరువాత ఉత్పత్తి పెరిగినా, లాభాలు మూలధన యజమానులకే చేరాయి. ఇక వలస పాలన దేశాల్లో స్థానిక ఆర్థిక వ్యవస్థలను నాశనం చేసి దీర్ఘకాలిక పేదరికానికి బీజం వేసింది. ఈ చారిత్రక కారణాలన్నీ కలిసి పేదరికాన్ని ఒక తాత్కాలిక సమస్యగా కాకుండా, వ్యవస్థాత్మక సమస్యగా మార్చాయి. పేదలు పేదరికం నుంచి బయటపడలేకపోవడానికి ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడం. పేద కుటుంబాల్లో పుట్టినవారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక భద్రత లభించదు.. ఫలితంగా వారు తక్కువ ఆదాయ ఉపాధుల్లోనే పరిమితమవుతారు.. ఇది తరతరాలుగా కొనసాగుతూ ‘పేదరిక చక్రం’గా మారుతుంది. కులం, లింగం, ప్రాంతీయ వివక్షలు ఈ పరిస్థితిని మరింత బలపరుస్తున్నాయి. అనధికార రంగాల్లో పనిచేసే కోట్లాది మంది భీమా, పెన్షన్ వంటి రక్షణ లేకుండా జీవిస్తున్నారు. అప్పుల ఉచ్చు కూడా పేదరికం నుంచి బయటపడే మార్గాన్ని మూసేస్తోంది.

### పరిష్కార మార్గాలు..

భారతదేశం ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తింపు పొందింది. తీవ్రమైన పేదరికం తగ్గిన ప్పటికీ, గ్రామీణ, పట్టణ విభజన, వ్యవసాయంపై అధిక ఆధారపడటం, విద్యా నాణ్యతలో వ్యత్యాసాలు ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధి హామీ పథకాలు, సంక్షేమ పథకాలు, ఆహార భద్రత పథకాల ద్వారా పేద రికాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తోంది. ప్రపంచంలోని కొన్ని దేశాలు అసమానతను సమర్థవంతంగా ఎదుర్కొన్నాయి. నార్డిక్ దేశాలు అధిక పన్నులు వసూలు చేసి, ఉచిత విద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ సమాన అవకాశాలను కల్పిస్తున్నాయి. బ్రెజిల్ వంటి దేశాలు పేద కుటుంబాలకు షరతు లతో నగదు సహాయం అందిస్తూ మానవ మూలధనాన్ని బలపరిచాయి. ఈ అనుభవాలు నేర్పేది ఏమిటంటే, మార్కెట్ వృద్ధితో పాటు బలమైన ప్రభుత్వ జోక్యం అవసరం. ప్రగతిశీల పన్నులు, సామాజిక భద్రత, మానవ మూలధనంలో పెట్టుబడి ఇవన్నీ కలిసి పనిచేయాలి.

### ఇది నిజమైన అభివృద్ధి కాదు..

ప్రపంచంలో పేదరికం తగ్గాలంటే మానవ గౌరవాన్ని నిలబెట్టే అభివృద్ధి నమూనా అవసరం. పెరుగుతున్న అసమానత ఆధునిక ప్రపంచానికి అతిపెద్ద ముప్పుల్లో ఒకటి.. ఇది కేవలం ఆర్థిక గణాంకాల సమస్య కాదు.. ఇది సామాజిక స్థిరత్వం, ప్రజాస్వామ్య విశ్వసనీయత, మానవ గౌరవానికి సంబంధించిన సమస్య. సరైన పన్ను విధానం, నాణ్యమైన విద్య, ఆరోగ్యం, విస్తృత ఉపాధి అవకాశాలు, సమర్థవంతమైన సంక్షేమ వ్యవస్థలు అమలైతే అసమానతను తగ్గించవచ్చు. అభివృద్ధి కొద్దిమందికి మాత్రమే పరిమితమైతే అది నిజమైన అభివృద్ధి కాదు. సమానత్వం, న్యాయం, అవకాశాల సమాన పంపిణీతో కూడిన వృద్ధే సుస్థిరమైన అభివృద్ధి. అదే 21వ శతాబ్దపు నిజమైన విజయం.

# యూజీసీ కొత్త నిబంధనలు.. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమేనా?




యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీసుకొచ్చిన కొత్త ‘వివక్ష వ్యతిరేక’ (యాంటీ డిస్క్రిమినేషన్) నిబంధనల చుట్టూ దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ చర్చ ఒక చట్టం మంచిదా చెడ్డదా? అనే పరిమితిలో లేదు.. ఇది సామాజిక న్యాయం, సమానత్వం, రాజకీయ ఉద్దేశాలు, భయాలు, అనుమానాలు అన్నీ కలగలిసిన ఒక పెద్ద వాదనగా మారింది. ఈక్వల్ ఆపర్చునిటీ సెంటర్లు, 24 గంటల్లో విచారణ వంటి నిబంధనలు ఇందులో ఉన్నాయి.. ఈక్వల్ ఆపర్చునిటీ కమిటీల ఏర్పాటు ద్వారా జనరల్ కేటగిరీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, ఇది ‘యాంటీ-మెరిట్’ చట్టమని వాదనలు ఉన్నాయి. ఒకవైపు, అణగారిన వర్గాల విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఎదుర్కొంటున్న కుల వివక్షను ఎవరూ ఖండించలేరు.. దళిత, ఆదివాసీ, ఓబీసీ విద్యార్థులు ప్రవేశాల నుంచి పరీక్షల జరిగి మూల్యాంకనం వరకు, హాస్టల్ జీవితం నుంచి పరిశోధన మార్గదర్శకత్వం వరకు వివక్షను ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు ఎన్నో ఏళ్లుగా వినిపిస్తున్నాయి. ‘రోహిత్ వేముల, పాయల్ తాడ్వీ’ వంటి విషాద ఘటనలు ఈ సమస్యను దేశం ముందు ఉంచాయి.

### వివక్షపై పోరులో ఇంత నిబద్ధతా?

ఈ నేపథ్యంలోనే యూజీసీ యాంటీ డిస్క్రిమినేషన్ వ్యవస్థను బలపరచాలనే ఉద్దేశంతో కొత్త నిబంధనలు తీసుకువచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కులను అమలు చేయడానికే ఇవి అవసరమని మద్దతుదారుల వాదన.. రాజకీయ కోణం కూడా ఈ వివాదంలో కీలకం అయింది. రోహిత్ వేముల చట్టం గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వెంటనే, దానికి కౌంటర్‌గా ఈ నిబంధనలు వచ్చాయా? అనే అనుమానాలు ఉన్నాయి. ఇది నిజంగా అణగారిన వర్గాల రక్షణ కోసమా, లేక రాజకీయ ‘డైవర్షన్’ లో భాగమా ! అనే సందేహం కూడా వ్యక్తమవుతోంది. అయితే, రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కులను వాస్తవంగా అమలు చేయడానికే ఇవి అవసరమని మద్దతుదారులు వాదిస్తున్నారు.

### జనరల్ కేటగిరీ వర్గాల భీతి..

మరోవైపు, ఈ నిబంధనలపై కొంతమంది విద్యార్థులు, అధ్యాపకులు, ముఖ్యంగా జనరల్ కేటగిరీకి చెందిన వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. “వివక్ష” అనే నిర్వచనం చాలా విస్తృతంగా ఉంటే, చిన్న విషయాలకే కేసులు పెట్టే పరిస్థితి వస్తుందా! అనే భయం వారిలో ఉంది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం విషయంలో తప్పుడు కేసుల దుర్వినియోగంపై చర్చ జరిగిన నేపథ్యం గుర్తుకు తెస్తున్నారు. అదే విధంగా యూజీసీ నిబంధనలు కూడా అమల్లోకి వస్తే, నిరూపణ లేకుండానే చర్యలు, అరెస్టులు జరిగితే విద్యార్థుల భవిష్యత్ ఏమవుతుందనే ప్రశ్నలు వేస్తున్నారు.. ఇది విద్యా వాతావరణాన్ని భయభ్రాంతులకు గురిచేస్తుందా? అనే అనుమానం కూడా ఉంది.

### నిరసన హక్కుపై రివర్స్ గళం..

ఇక్కడ ఇంకొక విరుద్ధత స్పష్టంగా కనిపిస్తుంది. యూజీసీ బిల్లు తీసుకొచ్చినప్పుడు నిరసన తెలిపిన వారిని దేశద్రోహులుగా విమర్శించిన రాజకీయ శక్తులే, ఇప్పుడు ఈ నిబంధనల విషయంలో తమకు నిరసన హక్కు లేదా? అని ప్రశ్నించడంపై విమర్శలు వస్తున్నాయి.. అదే సమయంలో, ప్రభుత్వం స్వయంగా నిబంధనలు రూపొందించి, వాటిపైనే తన మద్దతుదారుల నుంచి నిర సనలు రావడం కూడా గందరగోళాన్ని పెంచుతోంది. ‘వాళ్లే చట్టం పెట్టి, వాళ్లే వ్యతిరేకిస్తున్నారా?’ అనే ప్రశ్న సహజంగా ఉత్పన్నమవుతోంది.

### కాగితాలకే నిబంధనలు పరిమితమైతే...!

రాజకీయ కోణం కూడా ఈ వివాదంలో కీలకం అయింది. రాహుల్ గాంధీ రోహిత్ వేముల చట్టం గురించి మాట్లాడిన వెంటనే, దానికి కౌంటర్‌గా ఈ నిబంధనలు వచ్చాయా? అనే అనుమానాలు ఉన్నాయి. ఇది నిజంగా అణగారిన వర్గాల రక్షణ కోసమా, లేక రాజకీయ ‘డైవర్షన్’ లో భాగమా! అనే సందేహం కూడా వ్యక్తమవుతోంది. ఎన్నికల కాలంలో ఇలాంటి అంశాలు తరచూ భావజాల పోరాటాలకు వేదిక అవుతాయన్నది కొత్త విషయం కాదు.. నిజానికి, ఈ సమస్యకు చట్టం ఉందా? లేదా అన్నదానికంటే, అది ఎలా అమలవుతుంది? అన్నదే పెద్ద ప్రశ్న. పాత యూజీసీ నిబంధనలు కూడా కాగితాలకే పరిమితమయ్యాయన్న విమర్శ కూడా ఉంది. ఈ కొత్త నిబంధనలకు కూడా అదే గతి పడితే, వివాదం వృథానే. అదే సమ యంలో, అమలులో అతిగా కఠినత్వం చూపితే, అది మరో రకమైన అన్యాయానికి దారి తీసే ప్రమాదం కూడా ఉంది.

### విద్యావ్యవస్థపై నమ్మకం ప్రధానం..

ఈ నిబంధనలు సమాజాన్ని చీల్చేలా ఉన్నాయని, ర్యాగింగ్ వంటి కీలక అంశాలను చేర్చలేదని, స్పష్టత కొరవడిందని సుప్రీంకోర్టు స్టే విధించింది. ‘వివక్ష’కు సంబంధించి నిబంధనలలోని స్పష్టత, కుల ఆధారిత వివక్షను విడిగా నిర్వచించడంపై కోర్టు ప్రశ్నలు లేవనెత్తింది. దీంతో వివాదాస్పద నిబంధనలను సమీక్షించడానికి మోడీ ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రగడకు పరిష్కారం చట్టాన్ని పూర్తిగా తిరస్కరించడంలోనో, సమర్థించడంలోనో లేదు. అణగారిన వర్గాలకు నిజమైన రక్షణ కల్పిస్తూ, నిర్దోషులపై అన్యాయం జరగకుండా సమతుల్యమైన అమలు విధానం అవసరం. స్పష్టమైన నిర్వచనాలు, స్వతంత్ర విచారణ కమిటీలు, అప్పీల్‌కు అవకాశం ఉంటేనే న్యాయం సాధ్యమ వుతుంది. భావోద్వేగాలు, రాజకీయ లాభనష్టాల కన్నా విద్యా వ్యవస్థలో న్యాయం, విశ్వాసం నిలబెట్టడమే అసలైన లక్ష్యం కావాలి. అప్పుడే ఈ నిబంధనలు వివాదానికి కాదు, పరిష్కారానికి దారి తీస్తాయి..

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. ఎప్పటికప్పుడు వీటిని తీసుకోవాల్సిందే..!




మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపించడం, శరీర జీవక్రియలను నిర్వహించడం, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడం, శరీరానికి అవసరమైన పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాల విధులను ప్రతిరోజూ నిర్విరామంగా నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని సులభంగా తయారు చేసుకునే పానీయాలను తీసుకోవడం ద్వారా కాలేయాన్ని శుభ్రపరుచుకోవడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

## నీరు, గ్రీన్ టీ..

కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు శరీరం నుండి విషాలు ఎక్కువగా బయటకు తొలగిపోతాయి. అలాగే క్రీమ్, చక్కెర వంటివి లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చేయడంలో సహాయపడతాయి. దీంతో ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో మనకు దోహదపడతాయి.

## బీట్ రూట్, నిమ్మకాయ..

బీట్‌రూట్ రసం కూడా కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయానికి ఒక సహజ టానిక్ లాగా పని చేస్తుంది. బీట్‌రూట్ రసంలో ఉండే బీటాలైన్లు, నైట్రేట్లు కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను పెంచుతాయి. బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయ వాపు తగ్గుతుంది. అలాగే ఆకుకూరలు, క్యారెట్లు, సెలెరీ వంటి వాటితో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల కాలేయంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియతో పాటు కాలేయం ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. రోజూ ఒక గ్లాస్ నిమ్మకాయ నీరు తాగడం వల్ల కాలేయం సహజంగా శుభ్రపడుతుంది. నిమ్మకాయ నీరే అని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ కాలేయాన్ని శుభ్రపరచడంలో ఇది ప్రభావవంతంగా పని చేస్తుంది. అదే విధంగా ఉసిరికాయ జ్యూస్ కూడా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిలో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మనకు సహాయపడతాయి.

## కొబ్బరి నీళ్లు..

కొబ్బరి నీరు కూడా కాలేయ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. శరీరానికి కావల్సిన ఎలక్ట్రోలైట్స్, పోషకాలు అందుతాయి. అల్లం శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లం కషాయాన్ని తీసుకోవడం వల్ల వాపు తగ్గి కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీలకర్ర నీరు కూడా కాలేయానికి మేలు చేస్తుంది. జీలకర్ర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. కాలేయంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కూడా సమర్థవంతగా జరుగుతుంది. ఇలాంటి సహజసిద్ధమైన పానీయాలను తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా సరిగ్గా ఉంటుంది. ఈ పానీయాలను తాగడం వల్ల మొత్తం శరీరానికి కూడా మేలు కలుగుతుంది.

# బనానా షేక్ లేదా అరటి పండ్లు.. రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?



మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. అయితే అరటిపండ్లను నేరుగా తినడం మంచిదా.. స్నాక్స్ రూపంలో తీసుకోవడం మంచిదా.. అన్న సందేహాలు కూడా మనలో చాలా మందికి వస్తూ ఉంటాయి.

## మిల్క్ షేక్ వద్దు..

అరటిపండును ఏ విధంగా తీసుకోవడం మన ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు మంచిదో.. నిపుణులు దీని గురించి ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అరటిపండును ఏ రూపంలో తీసుకోవాలో వ్యక్తి శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు అరటిపండును నేరుగా తీసుకోవడం మంచిది. జిమ్ కి వెళ్లే వారు, భారీ వ్యాయామాలు చేసే వారికి క్యాలరీలు ఎక్కువగా అవసరమవుతాయి. కనుక వ్యాయామాలు చేసేవారు అరటిపండును మిల్క్ షేక్ రూపంలో తీసుకోవడం మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఆయుర్వేదం ప్రకారం అరటిపండును నమలి తినడం మంచిదని వారు చెబుతున్నారు. అరటిపండును నమలడం వల్ల లాలాజలంలో ఉండే సమ్మేళనాలు సక్రియం చేయబడతాయి. దీంతో జీర్ణక్రియ సులభతరం అవుతుంది.

## జీర్ణ క్రియకు ఆటంకం..

అరటిపండును నమలడం వల్ల దానిలో ఉండే మొత్తం పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. అరటిపండుతో స్మూతీ, షేక్ వంటివి చేసి తీసుకోవడం వల్ల దానిని నమలాల్సిన అవసరం లేదు. ఇది జీర్ణవ్యవస్థపై అదనపు భారాన్ని కలిగిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఆయుర్వేదం ప్రకారం రెండు రెండు వేరువేరు పదార్థాలను కలిపి తీసుకోవడం వల్ల శరీర సహజ సమతుల్యం దెబ్బతింటుంది. అరటిపండును పాలతో కలిపి మిక్స్ చేసి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీంతో కఫం పెరుగుతుంది. ఇది సైనస్, జలుబు, అలర్జీ వంటి వాటికి దారి తీస్తుంది. బనానా షేక్ పొట్టలోకి చేరిన తరువాత అరటిపండులో ఉండే మాలిక్, సిట్రిక్ ఆమ్లాలు పాలతో కలిసి పెరుగుగా మారుతుంది. దీంతో జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. బనానా షేక్ జీర్ణం అవ్వడానికి సమయం పట్టడంతో పాటు పోషకాలను కూడా శరీరం సరిగ్గా గ్రహించదు. కనుక అరటిపండును నేరుగా తీసుకోవడమే మంచిదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. క్యాలరీలు ఎక్కువగా కావాల్సిన వారు అరటిపండును తిన్న రెండు గంటల తరువాత పాలు తాగడం మంచిదని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణ సమస్యలు రాకుండా ఉండడంతో పాటు శరీరానికి పోషకాలు కూడా చక్కగా అందుతాయి. పొట్ట సంబంధిత సమస్యలతో బాధపడే వారు బనానా షేక్ ను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# ఐటీ కంపెనీలను వణికిస్తున్న ఆ 'పేరు' మాదే..

అమెరికా ఆధారిత ఏఐ సంస్థ 'ఆంథ్రోపిక్' భారత విస్తరణ ప్రణాళికలు చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అదే పేరుతో పనిచేస్తున్న భారతీయ సంస్థ 'ఆంత్రోపిక్ సాఫ్ట్‌వేర్'.. తమ బ్రాండ్‌కు గందరగోళం కలుగుతోందని ఆరోపిస్తూ కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం ఈ కేసు భారత కోర్టులో పెండింగ్‌లో ఉండటం వల్ల, దేశంలో ఆంత్రోపిక్ వ్యూహాత్మక ప్రణాళికలు క్లిష్టతరం అయ్యే అవకాశముంది.

## అమెరికా ఆంథ్రోపిక్ ఎం ఇండియా ఆంథ్రోపిక్

టెక్ క్రంచ్ నివేదిక ప్రకారం.. ఆంత్రోపిక్ సాఫ్ట్‌వేర్ గత నెలలో కర్ణాటక వాణిజ్య కోర్టులో ఫిర్యాదు దాఖలు చేసింది. 2017 నుంచే తమ సంస్థ "ఆంత్రోపిక్" పేరును ఉపయోగిస్తోందని, అమెరికా సంస్థ భారత మార్కెట్లో ప్రవేశించడం వల్ల వినియోగదారుల్లో గందరగోళం ఏర్పడుతోందని కంపెనీ పేర్కొంది. స్థానిక సంస్థ తన ముందస్తు వినియోగాన్ని అధికారికంగా గుర్తించాలని, అలాగే మరింత గందరగోళం నివారించేందుకు తగిన ఉపశమనం ఇవ్వాలని కోరుతోంది. అదనంగా, రూ.1 కోటి నష్టపరిహారం కూడా డిమాండ్ చేసినట్లు సమాచారం.

## భారతీయ సంస్థ వాదన ఏమిటంటే..

ఆంత్రోపిక్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ మొహమ్మద్ అయ్యాజ్ ముల్లా టెక్ క్రంచ్‌తో మాట్లాడుతూ, ఈ ఫిర్యాదు వెనుక ఉద్దేశం ఘర్షణ కాదని, తమ ముందస్తు వినియోగానికి అధికారిక గుర్తింపు పొందడమేనని తెలిపారు. గుర్తింపు లభించకపోతే, చట్టపరమైన పోరాటాన్ని కొనసాగించవచ్చని ఆయన స్పష్టం చేశారు. భారతీయ సంస్థ తమ వెబ్‌సైట్‌లో "ఆంత్రోపిక్ సాఫ్ట్‌వేర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (అప్లికేషన్ పెండింగ్) ట్రేడ్‌మార్క్" అని పేర్కొంది. ట్రేడ్‌మార్క్ నమోదు ఇంకా పెండింగ్‌లో ఉన్నందున, ఇది నేరుగా ట్రేడ్‌మార్క్ ఉల్లంఘన కేసుగా పరిగణించబడకపోవచ్చు. అయితే కోర్టు భారతీయ సంస్థకు అనుకూలంగా తీర్పు ఇస్తే, అమెరికా సంస్థ భారతదేశంలో తన పేరును మార్చాల్సిన పరిస్థితి ఏర్పడే అవకాశముంది.




## కేసు ప్రస్తుత స్థితి

జనవరి 20న కోర్టు ఆంత్రోపిక్ ఇండియాకు సమన్లు జారీ చేసింది. అయితే ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. అంటే, సంస్థ తన కార్యకలాపాలను తక్షణం నిలిపివేయాల్సిన అవసరం లేదు. తదుపరి విచారణ ఫిబ్రవరి 16న జరగనుంది. ఇదిలా ఉండగా, ఆంత్రోపిక్ ఏఐ భద్రతా విభాగాధిపతి మృణక్ శర్మ రాజీనామా చేశారు. ఇటీవల 'ఎక్స్' (ట్విట్టర్)లో తన రాజీనామాను ప్రకటించారు. తాను వెంటనే కొత్త వెంచర్ ప్రారంభించడం లేదని, తదుపరి నిర్ణయం తీసుకునే ముందు స్వల్ప విరామం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు.

# గుడ్డులోని పచ్చ సొనను తినాలా.. వద్దా.. వైద్యులు ఏమని చెబుతున్నారు..?



మన శరీరానికి కావల్సిన పోషకాలను అందించే ఆహారాల్లో గుడ్డు ఒకటి. దీనిలో ప్రోటీన్స్, ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. గుడ్డును తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. గుడ్డును తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని చాలా మంది గుడ్డు తెల్లసొనను మాత్రమే ఆహారంగా తీసుకుంటారు. పచ్చసొనను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడం వాస్తవమే అయినప్పటికీ గుడ్డు పచ్చసొనను తీసుకోవడం వల్లే మన శరీరానికి ఎక్కువ పోషకాలు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు పచ్చసొనలోనే విటమిన్ ఎ, ఇ, ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. ఆరోగ్యవంతులు గుడ్డు పచ్చసొనను ఆహారంగా తీసుకోవచ్చని ఇది శరీరానికి శక్తిని అందించే పోషక కేంద్రం లాంటిదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

## అనుకున్నంత హానికరం కాదు..

అంతేకాకుండా తాజా పరిశోధనలు గుడ్డు పచ్చసొనలో ఉండే కొలెస్ట్రాల్ మన రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపిస్తుందని తెలియజేస్తున్నాయి. పచ్చసొనను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే అవి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలే అయి ఉంటాయని చెడు కొలెస్ట్రాల్ పై ఇవి ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు పచ్చసొనను మితంగా తీసుకోవడం వల్ల రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలపై పెద్దగా ప్రభావం ఉండదని గుడ్డు పచ్చసొనలో ఉండే కొలెస్ట్రాల్ అనుకున్నంత హానికరం కాదని వారు తెలియజేస్తున్నారు. పచ్చసొన పోషకాలతో నిండి ఉంటుందని ఇది ఆరోగ్యకరమైనదని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు తెల్లసొన ఒక శోథ నిరోధక ప్రోటీన్ అని కేవలం తెల్లసొనను తీసుకోవడం అంత మంచిది కాదని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

## ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్..

కొలెస్ట్రాల్ గురించి తప్పుడు అభిప్రాయాన్ని కలిగి ఉండడం వల్ల చాలా మంది గుడ్డు పచ్చసొనను ఆహారంగా తీసుకోవడం లేదని వైద్యులు అంటున్నారు. మన శరీరంలో కణ నిర్మాణానికి, హార్మోన్ల ఉత్పత్తికి, మెదడు పనితీరుకు, రోగనిరోధక వ్యవస్థకు కొలెస్ట్రాల్ చాలా అవసరం. దాదాపు 85 శాతం కొలెస్ట్రాల్ ను మన శరీరంలో ఉండే కాలేయమే తయారు చేస్తుంది. కొలెస్ట్రాల్ లో కూడా తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రోటీన్ (ఎల్‌డిఎల్), అధిక సాంద్రత కలిగిన లిపో ప్రోటీన్( హెచ్‌డిఎల్) అని రెండు రకాలు ఉంటాయి. ఎల్‌డిఎల్ అధిక స్థాయిల ఉండడం వల్ల ధమనులలో అడ్డంకులు ఏర్పడి, గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. కనుక దీనిని చెడు కొలెస్ట్రాల్ అంటారు. హెచ్‌డిఎల్ ని మంచి కొలెస్ట్రాల్ అని అంటారు. ఇది ధమనుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను కాలేయానికి తీసుకెళ్లి శరీరం బయటకు వెళ్లేలా చేస్తుంది.

## ఇవి కూడా అవసరమే..

ఇక శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి గుడ్డు పచ్చసొన కారణం కాదని అధిక సంతృప్త కొవ్వులు ఉండే ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, సరైన ఆహారాన్ని తీసుకోకపోవడం, ధూమపానం వంటి కారణాల వల్లే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని వైద్యులు చెబుతున్నారు. గుడ్డు పచ్చసొనను పూర్తిగా మానేయకుండా దీనిని మితంగా తీసుకుంటూనే సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, శారీరక శ్రమ ఉండేలా చూసుకోవడం, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండడం, ధూమపానం మానేయడం వంటివి చేయడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయని వైద్యులు సలహా ఇస్తున్నారు. గుడ్డు పచ్చసొన ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ దీనిని మితంగా తీసుకోవాలి. అలాగే గుండె జబ్బులు ఉన్న వారు, దయాబెటిస్ రోగులు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు, గౌట్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో దయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. దయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక దయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం.

## మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 దయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

## పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల దయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

## జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. దయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near AppleHospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499